అనుదినం... జనస్వరం

www.navatelangana.com

# నవతెలంగాణ

బుధవారం 13-9-2023


సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 254

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

14 పేజీలు వెల : 6.50

## రాజద్రోహం పిటిషన్లు రాజ్యాంగ ధర్మాసనానికి..




**న్యూఢిల్లీ :** వలసపాలన నాటి రాజద్రోహం (ఐపీసీ 124ఏ సెక్షన్) రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను రాజ్యాంగ ధర్మాసనానికి సుప్రీంకోర్టు మంగళ వారం సిఫారసు చేసింది. కనీసం ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసులను విచారిస్తుం దని తెలిపింది. ప్రస్తుతం ...13లో

## యూసీసీకి వ్యతిరేకంగా తీర్మానించనున్న నాగాలాండ్




**కోహిమా :** ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని నాగాలాండ్‌లోని అన్ని పార్టీలూ వ్యతిరేకించాయి. దీనిపై శాసనసభలో తీర్మానాన్ని ఆమోదించాలని నిర్ణయించాయి. నాగా పీపుల్స్ ఫ్రంట్‌కు చెందిన కుజోలిజో నైనూ శాసనసభలో సోమవారం దీనిపై చర్చను ప్రారంభించారు. భిన్న ...13లో


## భారత్‌లో మానవ హక్కుల పరిస్థితి ఆందోళనకరం!

- మైనారిటీ హక్కుల పరిరక్షణకు రెట్టింపు కృషి చేయాలి :ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల చీఫ్ పిలుపు




2లో..

## పార్లమెంట్ సిబ్బందికి కొత్త డ్రెస్ కోడ్



**న్యూఢిల్లీ :** కొత్త పార్లమెంట్ భవనంలో తొలి సమావేశాలు వచ్చే వారంలో ప్రారంభం కానున్నాయి. ఈ అమృతకాల్‌లో కొత్త అంశం చోటుచేసుకోనున్నది. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకూ పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను ఏర్పాటుచేస్తున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ...2లో

# రిమాండ్ అన్యాయం



### హైకోర్టులో చంద్రబాబు

- నేడు విచారణ
- బాబు భద్రతపై భయంగా ఉంది : ములాఖత్ అనంతరం భువనేశ్వరి

**అమరావతి :** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ(ఏపీఎస్-ఎస్డీసీ) నిధుల దుర్వినియోగం కేసులో ఏసీబీ కోర్టు విధించిన రిమాండ్‌ను రద్దు చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హైకోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. అత్యవసర పిటిషన్‌గా విచారణ చేపట్టాలని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. దీంతో బుధవారం విచారణ నిర్వహిస్తామని న్యాయమూర్తి ప్రకటించారు. ఆమేరకు సీఐడీ సహా ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేశారు. పిటిషన్‌లో రాజకీయ కక్షతో తనపై తప్పుడు కేసు బనాయించారని పేర్కొన్నారు. 'అవినీతి నిరోధక చట్టం (సవరణ)లోని సెక్షన్ 17ఏ ప్రకారం పిటిషనర్ చంద్రబాబు పబ్లిక్ సర్వెంట్ కాబట్టి కేసు నమోదు చేయాలంటే గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి. కేసు నమోదు, విచారణకు గవర్నర్ అనుమతి తప్పనిసరి. ఆ విధంగా సిఐడి చేయలేదు. నిజానికి ఈ కేసు ఎంపి, ఎమ్మెల్యేలపై కేసులను విచారించే ప్రత్యేక కోర్టు పరిధిలోకి వస్తుంది.' అని పేర్కొన్నారు. '2021 డిసెంబర్ 09న నమోదు చేసిన ఈకేసులో 22నెలలు గడిచాక తీరుబడిగా కావాలనే అరెస్టు చేసింది. కేసులో కావాలని ఇరికించింది. రాజకీయ ప్రతీకారంతో కేసులోకి ఇరికించారు. సిఎం ప్రోద్భలంతోనే కేసు పెట్టారు. గతంలో తీవ్రవాదుల దాడి నుంచి బయటపడ్డాను. ప్రాణాలకు హాని ఉందనే కేంద్రం జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చింది. రాజకీయ ...2లో

## శాంతి భద్రతల సమస్య రాకూడదు : ఏపీ సీఎం



రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. లండన్ పర్యటన అనంతరం మంగళవారం ఉదయం ఆయన తాడేపల్లి చేరుకున్నారు. ఆయనకు విమానాశ్రయంలో మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ తదితరులు స్వాగతం పలికారు. క్యాంపు కార్యాలయానికి చేరుకున్న అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై సిఎస్ జవహర్‌రెడ్డి, డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి, ఇంటిలిజెన్స్ చీఫ్ రామాంజనేయులు, ఏఏజీ పొన్నవోలు సుధాకరరెడ్డి, ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కరరెడ్డి తదితరులతో జగన్మోహన్‌రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రాకూడదని తెలిపారు.

# మంత్రులకూ తెలవదట!



### ఇక ప్రతిపక్షాల మొర ఆలకించేదెవరు?

- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై గందరగోళం
- మితిమీరిన గోప్యత పాటిస్తున్న మోడీ, షా సర్కార్

**'పాత పార్లమెంట్ భవనానికి వీడ్కోలు పలకడానికేనా?'... పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల గురించి రెండు రోజుల క్రితం ఓ పత్రిక ప్రచురించిన వార్త శీర్షిక ఇది. ఇది చూడడానికి హాస్యాస్పదంగానే ఉన్నప్పటికీ అసలు ఐదు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలను ఎందుకు నిర్వహిస్తున్నారో తెలిసింది చాలా కొద్ది మందికి మాత్రమే. చివరికి క్యాబినెట్ మంత్రులకు కూడా విషయమేమిటో తెలియదట. మోడీ ప్రభుత్వం అంత గోప్యంగా వ్యవహారాన్ని నడుపుతోంది.**



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల గురించి తొలుత ఆగస్ట్ 31న ప్రకటన వెలువడింది. వర్షాకాల సమావేశాలు ముగిసింది ఆగస్ట్ 11వ తేదీనే. అలాంటప్పుడు మరోసారి ఇంత త్వరగా ఉభయసభలను సమావేశపరచాల్సిన అవసరం ఏమొచ్చిందన్న విషయంపై ఊహాగానాలు మొదలయ్యాయి. పైగా శీతాకాల సమావేశాలు నవంబర్‌లో ప్రారంభం కావాల్సి ఉంది. కొందరేమో దేశం పేరును ఇండియా నుంచి భారత్‌కు మార్చేందుకే ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని చెబుతున్నారు. పేరు మార్పులో ఎలాంటి తప్పిదం లేదని మంత్రులు కూడా ఢంకా బజాయించి మరీ చెప్పారు. మరికొందరేమో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించడానికేనని అంటున్నారు. వాస్తవానికి ఈ బిల్లును 2008లోనే రాజ్యసభ ఆమోదించింది. అయితే ఈ బిల్లుకు తగిన మద్దతు లభించకపోవడం, మహిళల కేటగిరీలో వెనుకబడిన వర్గాలకు ఉప-రిజర్వేషన్లకు సంబంధించి డిమాండ్లు రావడంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఒకవేళ మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదానికే ...13లో

### సమిష్టి బాధ్యతకు తూట్లు

ప్రభుత్వ ఉద్దేశమేమిటో ఎవరికీ తెలియదు. పార్లమెంటరీ తరహా ప్రజాస్వామ్య వ్యవస్థలో సమిష్టి బాధ్యతకు ఉన్న ప్రాధాన్యత తెలిసిందే. కానీ మోడీ ప్రభుత్వం దానిని విస్మరించింది. కనీసం క్యాబినెట్ సహచరులకు కూడా దేనిపైనా సమాచారం ఉండడం లేదు. రహస్యాలు, ప్రధాన నిర్ణయాల గురించి క్యాబినెట్‌కు ముందుగా తెలియజేయకపోవడం మున్ముందు కూడా కొనసాగవచ్చు. అందుకే ప్రత్యేక సమావేశాలపై ఊహాగానాలు జోరుగా సాగుతున్నాయి. కేబినెట్‌కు కూడా ఏమీ తెలియదంటే ప్రత్యేక సమావేశాలలో దేనిపై చర్చిస్తారు? దేనిని ఆమోదిస్తారు? అంతా అయోమయమే. ఇక ప్రతిపక్షాల మొర ఆలకించేదెవరు?

## రెండ్రోజుల్లో ఆర్టీసీ బిల్లుకు ఆమోదం

### జేఏసీ నేతలతో గవర్నర్



**నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో**

టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లుకు రెండ్రోజుల్లో ఆమోదం తెలుపుతానని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చెప్పారు. ప్రభుత్వం నుంచి ఈ బిల్లు రాజ్‌భవన్‌కు మూడు రోజుల క్రితం వచ్చిందనీ, తాను రాష్ట్రానికి ఈ రోజే వచ్చినందున పరిశీలన చేసి, ఆమోదిస్తానని తెలిపారు. మంగళవారం రాజ్‌భవన్‌లో టీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు గవర్నర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ తాను ఆర్టీసీ కార్మికుల పక్షానే ఉంటానని చెప్పారనీ, వారికి అన్యాయం జరగొద్దనే ఉద్దేశ్యంతోనే న్యాయసలహా కోసం బిల్లును పంపినట్టు చెప్పారని జేఏసీ చైర్మెన్ అశ్వత్థామరెడ్డి తెలిపారు. గతంలో ఆర్టీసీ విలీన బిల్లును గవర్నర్ ఆమోదించలేదని ...13లో

## అంగన్వాడీ కేంద్రాలుగా మినీ అంగన్వాడీలు

### 3,989 కేంద్రాలు అప్‌గ్రేడ్

- టీచర్లకు ఉద్యోగ్య విరమణ సమయంలో లక్ష రూపాయల సహాయం
- హెల్పర్లకు రూ.50 వేలు
- పలు కీలక నిర్ణయాలు తీసుకున్న ప్రభుత్వం
- సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన మంత్రి సత్యవతి రాథోడ్



**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

రాష్ట్రంలోని 3,989 మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఉద్యోగ విరమణ సమయంలో అంగన్వాడీ టీచర్లకు ...13లో

## కౌలు రైతులను గుర్తించాల్సిందే...

### పంట పండించడం కంటే అమ్ముకోవడమే కష్టమైపోతోంది

- 'దున్నేవాడిదే భూమి' అంటూ కమ్యూనిస్టులు నినదించారు
- రైతు స్వరాజ్యవేదిక నిర్వహించిన బహిరంగ విచారణలో వక్తలు...



**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

పంటను పండించడం కంటే దాన్ని అమ్ముకోవడమే కౌలురైతులకు కష్టమైపోతోందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. వ్యవసాయంపై మమకారంతో కష్టపడి పంట పండిస్తున్న కౌలు రైతులను ప్రభుత్వ గుర్తించడం లేదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో కౌలు రైతు చట్టం (2011)లో తెచ్చినప్పటికీ దాన్ని అమలు చేయడం లేదన్నారు. కౌలు రైతులకు ఉన్న గుర్తింపు కార్డులకు విలువలేకుండా పోయిందన్నారు. పంటనష్టపోయినా, కౌలు రైతు మరణించినా ఎలాంటి సాయం అందడం లేదని తెలిపారు. కౌలురైతులపై పెట్టుబడి భారంతోపాటు కౌలు భారం అదనంగా పడుతోందని తెలిపారు. బ్యాంకు రుణాలు అందక ప్రయివేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ' రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో కౌలు రైతు సమస్యలపై బహిరంగ విచారణ' చేపట్టారు.

దీనికి జ్యూరీ సభ్యులుగా రైతు ఉద్యమ నేత యోగేంద్రయాదవ్, కవిత కురుగంటి, సజయ, టి గోపాల్‌రావు వ్యవహరించారు. కౌలు రైతులు సలాం సోమ్‌జీ (ఆదిలాబాద్), కరువ మంజుల (వికారాబాద్), కొప్పుల అలివేలు (నల్లగొండ), సిలివేరి సదానందం( కరీంనగర్), నకిరేకంటి సైదులు (యోగి) (సూర్యాపేట), మోతె మమత (యాదాద్రి భువనగిరి), ముండాల రాజేందర్ (ఆదిలాబాద్).వెన్న రాధ (సిద్ధిపేట), యాస నర్సయ్య ( జయశంకర్ భూపాలపల్లి), మెస్రం మారుతి (మంచిర్యాల) తదితరులు తమతమ అనుభవాలను, ఆవేదనలు వినిపించారు. కౌలు రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి ఆసామీ బ్యాంకు ఖాతాపై ఆధారపడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు మాట్లాడుతూ కౌలు రైతు సమస్యలు ...13లో



## మళ్లీ మాదే అధికారం

- మంత్రి కేటీఆర్

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

వచ్చే ఎన్నికల్లోనూ తమ పార్టీయే అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మూడో సారి కేసీఆర్ సీఎం కాబోతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజలు బెదిరించి, మెడలు వంచి కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లుతాయని హెచ్చరించాకే ఆ పార్టీ తెలంగాణ ఇచ్చిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. అంతే గానీ సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందంటే అన్యాయంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. భారతదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చింది...బ్రిటీష్ వారని ఆ దేశ ప్రధాని రిషి సునక్ ...13లో

## కేటీఆర్‌కు రాజకీయ నాలెడ్జ్ లేదు

### అన్న అమిత్‌షాను కలవగానే చెల్లి లిక్కర్ కేసు ఆగింది

- దమ్ముంటే దానం, తలసానిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయండి : ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

మంత్రి కేటీఆర్‌కు రాజకీయాలపై నాలెడ్జ్ ఉందనుకున్నా...మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడిన తర్వాత ఆయనకు ఏమీ తెలియదని నాకు అర్థమైందని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజల్లో కాంగ్రెస్ ఆదరణ కోల్పోయిందనడం సిగ్గు చేటన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేటీఆర్‌కు రాజకీయాలపై అనుభవం లేదన్నారు. బానిసత్వ పార్టీ ఎవరిదో తెలుస్తోందన్నారు. మంత్రి కేటీఆర్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కలిసిన తర్వాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ కేసు ఆగిపోయిందని చెప్పారు. 'మా చెల్లిని అరెస్ట్ చేయకండి. ఎన్నికలు ఎప్పుడైనా పెట్టుకోండి' అంటూ కేటీఆర్ అమిత్ షాకు చెప్పారని ఆరోపించారు. కేసీఆర్ దళిత ముఖ్యమంత్రి, మూడు ఎకరాల డిక్లరేషన్ ఏమయింది? దళిత బంధు, బీసీ బంధులో అక్రమాలపై కోర్టుకు వెళ్తానన్నారు. కేసీఆర్‌కు దమ్ముంటే ఆయన్ను బండ బూతులు తిట్టిన ఎమ్మెల్యే దానం నాగేందర్, మంత్రి ...13లో



## కస్తూర్బాలో ఫుడ్ పాయిజన్

- 103 మంది విద్యార్థులకు అస్వస్థత
- ఈ ఏడాదిలో రెండుసార్లు.. అయినా నిర్లక్ష్యం వీడని అధికారులు

**నవతెలంగాణ-భీంగల్**

నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ కేంద్రంలోని కుప్పల్ రోడ్డులో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో 103 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారికి మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ...13లో

# భారత్‌లో మానవ హక్కుల పరిస్థితి ఆందోళనకరం!

**న్యూఢిల్లీ :** ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి 54వ సమావేశాల ప్రారంభం రోజునే ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల చీఫ్ వోల్కర్ తుర్క్ హర్యానా, మణిపూర్‌లో తలెత్తిన హింసాకాండ గురించి ప్రస్తావించారు. సోమవారం ఈ సమావేశాలు ప్రారంభమయ్యాయి. వోల్కర్ ఆ సమావేశంలో మాట్లాడుతూ, మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం భారత ప్రభుత్వం రెట్టింపు కృషి జరపాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మానవ హక్కుల పరిస్థితులు ఎలా వున్నాయో ఆయన తన ప్రసంగంలో వివరించారు. భారత్‌లో నెలకొన్న పరిస్థితుల గురించి మానవ హక్కుల కమిషనర్ మాట్లాడుతూ, సమాజంలో వెనుకబాటుకు గురవుతున్న మైనారిటీ కమ్యూనిటీలు హింస, వేధింపులు, వివక్షకు గురవుతున్నట్టు తమ కార్యాలయానికి సమాచారం అందుతోందని చెప్పారు. చాలా సందర్భాల్లో ఇటువంటి దాడులకు గురయ్యేది ఎక్కువగా ముస్లింలేనని అన్నారు. ఇటీవల ఉత్తర భారతంలో ముఖ్యంగా హర్యానా, గుర్‌గావ్‌ల్లో జరిగిన దాడుల గురించి ఆయన ప్రస్తావించారు. గత నెలలో హర్యానా వ్యాప్తంగా చెలరేగిన హింస, ఘర్షణలు దాదాపు వారం పాటు సాగాయి. ఏడుగురు చనిపోగా, 200మందికి పైగా గాయపడ్డారు.

గత నాలుగు మాసాలుగా జాతుల మధ్య ఘర్షణలు చెలరేగుతున్న మణిపూర్ పరిస్థితిని ఆయన తన ప్రసంగంలో వివరించారు. మణిపూర్‌లో ఇతర కమ్యూనిటీలు కూడా హింసను, అభద్రతను ఎదుర్కొంటున్నారని అన్నారు. నివేదికల ప్రకారం చూసినట్లైతే 200మందికి పైగా మరణించ గా, 70వేల మందికి పైగా నిర్వాసితుల య్యారని తెలిపారు. అసహనం, విద్వేష ప్రసంగాలు, మతోన్మాదం, వివక్ష వంటి పరిస్థితులను మరింత సూటిగా, స్పష్టమైన రీతిలో భారత ప్రభుత్వం ఎదుర్కొనాలని, మైనారిటీలందరి హక్కుల పరిరక్షణ కోసం కృషిని రెట్టింపు చేయాల్సిన అవసరం వుందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్‌లో నెలకొన్న పరిస్థితులపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెనాల్టీలను పెంచేందుకు దైవ దూషణ చట్టాలను సవరించే ఆలోచనను పాక్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఫైసలాబాద్‌లో పెద్ద సంఖ్యలో అల్లరిమూక డజన్ల సంఖ్యలో చర్చిలను ధ్వంసం చేయడాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. చైనాలోని జిన్‌జియాంగ్ ప్రావిన్స్‌లో మానవ హక్కుల పరిస్థితిపై కూడా తుర్క్ ఆందోళన వ్యక్తం చేశారు.

# రిమాండ్ అన్యాయం

(మొదటిపేజీ తరువాయి)


ప్రత్యర్థులు కూడా అంతమొందించేందుకు కుట్ర చేస్తూనే ఉన్నారు. ఈ పరిస్థితుల్లో సెక్యూరిటీ లేకుండా జైల్లో ఉంచకూడదు. సెక్యూరిటీకి దూరం చేస్తే ప్రత్యర్థులను టార్గెట్ చేయవచ్చునని అధికారపార్టీ చీఫ్‌కు ఉన్నట్లుగా అనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో రాజమండ్రి సెంట్రల్ జైల్లో కాకుండా హౌస్ అరెస్ట్‌కు అనుమతి ఇవ్వాలన్న వినతిని కూడా ఏసీబీ కోర్టు తిరస్కరించడం అన్యాయం. అరెస్టు కూడా ఏకపక్షంగా చట్ట వ్యతిరేకంగా జరిగింది.' అని పిటిషన్‌లో తెలిపారు.

'అనేక విషయాలను కింది కోర్టు విస్మరించింది. ఏసీబీ యాక్ట్‌లోని 13(1)(సి)(డి) ప్రకారం నేరపూరిత దుష్ప్రవర్తను పాల్పడినట్లుగా ఆధారాలు సీఐడీ చూపలేదు. సెక్షన్ 17 ప్రకారం గవర్నర్ నుంచి అనుమతి పొందిన తర్వాతే కేసు నమోదు/విచారణ చేయాలన్న నిబంధన ఉల్లంఘన జరిగింది. ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని 2021లో సుప్రీంకోర్టు తీర్పు కూడా చెప్పింది. ఎమ్మెల్యేలు, ఎంపీల ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ చేయాల్సిన కేసును ఏసీబీ కోర్టు విచారణ చేసేందుకు వీల్లేదు. ఈ అంశాలన్నింటిని పరిగణనలోకి సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్, దాని ఆధారంగా ఏసీబీ కోర్టు రిమాండ్ విధిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేయండి. హైకోర్టులో పిటిషన్‌పై విచారణ ముగిసే వరకు ఏసీబీ కోర్టు విచారణను నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వండి' అని చంద్రబాబు పిటిషన్‌లో కోరారు.

**బాబు భద్రతపై భయంగా ఉంది : ములాఖత్ అనంతరం భువనేశ్వరి**

జైల్లో చంద్రబాబు భద్రతపై భయంగా ఉందని ఆయన భార్య భువనేశ్వరి ఆందోళన వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో నిందితుడైన చంద్రబాబు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం

సెంట్రల్ జైల్‌లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ములాఖత్‌లో భాగంగా భువనేశ్వరి, ఆమె కుమారుడు లోకేష్, కోడలు బ్రాహ్మణి ఆయనను మంగళవారం కలిశారు. అనంతరం జైలు నుంచి బయటకు వచ్చిన భువనేశ్వరి మీడియాతో మాట్లాడారు. నిత్యం ప్రజలు, రాష్ట్ర అభివృద్ధి కోసమే ఆలోచించేవారని, తనకు కుటుంబం కంటే ప్రజలే ముఖ్యమని అనేవారని చెప్పారు. జైలులో సరైన వసతులు లేవన్నారు. ఇది తమ కుటుంబానికి క్లిష్ట సమయమన్నారు. పార్టీకి, కేడర్‌కు ఎప్పుడూ తమ కుటుంబం అండగా ఉంటుందని చెప్పారు. ఏపీని జాతీయ స్థాయిలో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు రాత్రింబవళ్లుతన భర్త పని చేశారన్నారు. ఇలాంటి వ్యక్తిని వైసీపీ ప్రభుత్వం కక్షగట్టి అక్రమ కేసులో ఇరికించిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల స్వేచ్ఛ, హక్కుల కోసం పోరాడుతున్నారనే జైలులో పెట్టారని విమర్శించారు. తాము ఏనాడూ ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయానికిగానీ, సచివాలయానికిగానీ వెళ్లలేదని, నేడు ఆయనను చూడడానికి జైలుకు రావడం అత్యంత బాధాకరమైన విషయమని అన్నారు. చంద్రబాబును చూసి బయటకు వస్తుంటే ఏదో కోల్పోయినట్లుగా ఉందని చెప్పారు. తాను బాగానే ఉన్నానని, ధైర్యంగా ఉండాలని చంద్రబాబు చెప్పారని భువనేశ్వరి తెలిపారు.



# పార్లమెంట్ సిబ్బందికి కొత్త డ్రెస్ కోడ్

(మొదటిపేజీ తరువాయి)

గత ఆగస్టు 31న ప్రకటించారు. లోక్‌సభ, రాజ్యసభ సిబ్బందికి ఇంతవరకూ అమలు చేస్తున్న డ్రెస్‌కోడ్ స్థానే కొత్త డ్రెస్ కోడ్‌ను ఈ సమావేశాల్లో అమల్లోకి తెస్తున్నారు. 'ఇండియన్ టచ్'తో ఈ డ్రెస్ కోడ్ ఉండబోతున్నది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఉద్యోగుల యూనిఫాంగా రౌండ్ నెక్ ఉన్న చొక్కాలు, ఖాకీ కలర్ ప్యాంటులు ఉండబోతున్నాయి. మణిపూర్ టోపీ, షర్ట్‌పై ధరించేందుకు స్లీవ్‌లెస్ జాకెట్లు ఉంటాయి. ఈ కాస్ట్యూమ్‌లను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ డిజైన్ చేసింది.

మార్షల్స్ కోసం సఫారీ సూట్‌లకు బదులుగా క్రీమ్ కలర్ కుర్తా, పైజమాలు రెడీ చేశారు. పార్లమెంటరీ డ్యూటీ గ్రూప్‌కు కూడా కొత్త డ్రెస్ కోడ్ తీసుకువచ్చే వీలుందని తెలుస్తోంది. మహిళా ఉద్యోగుల కోసం కొత్త డిజైన్ చీరలు సిద్ధం చేశారు.

# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించండి

- సీఎం కేసీఆర్‌కు జూలకంటి లేఖ



**నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో**

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ముఖ్య మంత్రి కే చంద్రశేఖరరావుకు లేఖ రాసారు. రాష్ట్రంలోని అంగన్ వాడీలకు స్వయంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు కూడా అమలు కావట్లేదనీ, వాటికోసం వారు సమ్మె బాట పట్టారని వివరించారు. సమస్యల్ని సానుకూలంగా పరిష్కరించి, సమ్మె విరమింపచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని గుర్తుచేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలనీ, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరారు. గతనెలలో మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్‌వాడీ సంఘాలతో చర్చించి, నిర్దిష్ట హామీలు ఇచ్చారనీ, కానీ దానికి భిన్నంగా అతి తక్కువ బెనిఫిట్స్ ప్రకటించారని వివరించారు. ప్రధానమైన వేతనాల పెంపు, ఇతర సమస్యలపై అసలు ఏమాత్రం స్పందించలేదన్నారు.

తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారనీ, తమిళనాడు, కర్నాటకలో హెల్త్‌కార్డులు ఇచ్చారనీ, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండగబోనస్ ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎలాంటి సౌకర్యాలు కల్పించట్లేదనీ, స్వయంగా మంత్రులు ఇచ్చిన హామీలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలనీ, పెన్షన్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు, రిటైర్మెంట్ వయసు 60 ఏండ్లు, హెల్పర్లకు ప్రమోషన్లు, 2017 నుంచి టిఏ, డిఏ, ఇంక్రిమెంట్లు, ఇంచార్జి అలవెన్సు బకాయిలు ఇప్పించాలని కోరారు.

# నేను వస్తున్నా....!

- ఉద్యమించండి : బాలకృష్ణ పిలుపు

**నవతెలంగాణ- అమరావతి బ్యూరో**

'ఇది కేసులను లెక్కచేసే సమయం కాదు. భయపడే ప్రసక్తే లేదు. నేను వస్తున్నా...! ప్రతి ఒక్కరూ ఉద్యమించండి. తెలుగు వాడి సత్తా చూపుదాం.' అనిప్రముఖ సినీ నటుడు, హిందుపురం ఎంఎల్ఏ, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు నందమూరి బాలకృష్ణ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి 16 నెలలు జైలులో ఉండివచ్చారని, చంద్రబాబును కనీసం 16 రోజులైనా జైలులో పెట్టాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే రాజకీయకక్షలో భాగంగా చంద్రబాబును అరెస్ట్ చేశారన్నారు.

ఎన్నికల్లో పరాజయం తప్పదన్న భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నా రన్నారు. జగన్‌కు ఉన్న అవినీతి మచ్చను అందరికీ అంటించాలని చూస్తున్నారని, అయినాచంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని చెప్పారు. సిఎం కేవలం పాలసీ మేకర్ మాత్రమేనని , అధికారులే అమలు చేస్తారన్నారు. సీనియర్ ఐఎఎస్ అధికారి అజయ్‌కల్లామ్ ప్రతిపాదిస్తే, మరో అధికారి ప్రేమ్‌చంద్రారెడ్డి అమలు చేశారని వివరిం చారు. ప్రభుత్వం రూ.370కోట్లు ఖర్చు చేసి రూ.2.13 లక్షల మందికి శిక్షణ ఇచ్చిందన్నారు.


**PUBLIC/CAUTION NOTICE**
**FOR CANCELLATION OF RENTAL AGREEMENT**

General public/especially Tenant & their customers are hereby informed that my client Smt.D.sudha W/o.D.Nagabushanam entered into a Rental Agreement on 11-07-2022 with M/s. S.S.ENTERPRISES Represented by it's Proprietor Mrs. M.Indira Priyadarshini regarding Ground Floor in House No.5-224/4, Road No.10-B, Krishna Nagar Colony, Meerpet Village, Uppal Mandal, Medchal-Malkajgiri District, Hyderabad- 500 040 for 22 months to run their business through GST No.36AEKP18082E1ZC & IEC No. AEKP18082E, but they are unable to pay the monthly rents since June 2023 and recently my client came to know that they(M.Indira Priyadarshini & her CEO Syed Sulaimon) have involved some Criminal Cases also in various Police Stations and the Police persons are rounding to the said property, as such my client is hereby terminating /cancelling the said Agreement through this Notice with immediate effect.





**P.P.RAJU Advocate**
L.I.G.H-489, H.B.Colony,
Moula-Ali, Hyderabad-500 040.
Mob: 9866456223/8309440136

**PFL INFOTECH LIMITED**
Regd. Off: # 1-10-122-125/B-2, FLAT NO. 102, 1ST FLOOR R K TOWERS, MAYURI MARG BEGUMPET, HYDERABAD.

NOTICE: is hereby given that the 36th Annual General Meeting (AGM) of the Company is scheduled to be held on Thursday, September 28, 2023 at 11:45 a.m. through Video Conference (VC)/Other Audio-Visual Means (OAVM) to transact such items of business as set out in the Notice. The Meeting shall be conducted without physical presence in accordance with the circulars issued by the MCA and SEBI. Appointed NSDL for E-voting facility and it commences from 09:00 A.M. on 25th September, 2023 and ends on 5.00 P.M. on 27th September, 2023. Those members, who will be present in the AGM through VC/OAVM facility and have not cast their vote on the resolutions through remote e-voting shall be eligible to vote. Book Closure: 26.09.2023 to 28.09.2023, For all Detailed instructions of E-voting, Notices, Scrutinizer Details, and for a copy of Annual Report please visit www.pflinfotech.in

By order of the Board
For PFL INFOTECH LTD
Sd/-
P. Amresh Kumar
Managing Director

Date:09-09-2022
Place: Hyderabad

**ఐబిసి, 2016 క్రింద అమ్మకపు ప్రకటన**
మెసర్స్ జిబికె ఇండస్ట్రీస్ లిమిటెడ్ (జిబికెఐఎల్) (లిక్విడేషన్‌లో)
రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం.10, సైగా కాలనీ ఫేజ్-1, సర్దార్‌పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003

(లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 32లో చదవగల ఐబిసి, 2016 రెగ్యులేషన్ సెక్షన్ 35(ఎఫ్) క్రింద లిక్విడేటర్‌చే ... ఎస్టేట్ యొక్క ఫార్మింగ్ పార్ట్ జిబికెఐఎల్ అసెట్స్ అమ్మకానికి ఎస్ఐఎస్ఎల్ యొక్క ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా బిడ్లను ఆహ్వానిస్తున్నారు.

| రెగ్యులేషన్స్ 32(ఎ) నుండి (డి) ప్రకారం క్రింది జిబికెఐఎల్ యొక్క ఆస్తుల అమ్మకం | రిజర్వు ధర | ధరావత్తు (రూ.) | బిడ్ పెంపుదల మొత్తం |
|---|---|---|---|
| [illegible] | 109.25 | 10.92 | 1.00 |

[illegible]

ఇ-వేలం తేది & సమయం: తేది: 13.10.2023 (ఉ 10.00 నుండి సా. 4.00 గంట వరకు)

[illegible]

సం/- రవి శంకర్ దేవరకొండ
జిబికె ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క లిక్విడేటర్
IBBI Reg No.: IBBI/IPA-001/IP-P00910/2017-2018/11510

తేది: 13-09-2023
ప్రదేశం: హైదరాబాద్

**muthoot HOUSING FINANCE**
**ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
రిజిస్టర్డ్ కార్యాలయం: టిసి నెం.14/2074-7 ముత్తూట్ సెంటర్, పున్నెన్ రోడ్, తిరువనంతపురం-695 034, ... ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం

[illegible]

| క్ర.సం. | ఎల్ఏఎన్/ రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీసు తేది | బకాయి ఉన్న మొత్తం |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం. MHFLRESHYD000005003877 1) వల్లపు రాజు 2) కొమురమ్మ | 29, ఆగస్టు, 2023 | 06, సెప్టెంబర్, 2023 | రూ.29,09,287/- [illegible] |

[illegible]

తేది:13, సెప్టెంబర్, 2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ కొరకు

[illegible]

నాగరాజు దారి పెద్దపాటు
లిక్విడేటర్
IBBI Regn. No. IBBI/IPA-001/IP-P02184/2020-2021/13363

తేది: 12-09-2023
ప్రదేశం: హైదరాబాద్

**VENKATESHWARA EDUSUPPORT LIMITED**
Formally known as Hyderabad Vanaspati Limited
CIN: U80900TG1970PLC001335
Regd. Office: 44-617/2A, Beside Telephone Exchange, Nacharam, Moula-Ali, Hyderabad-500076, India.
E-mail Id:- venkateshwaraedus70@gmail.com.groupcs123@gmail.com

**NOTICE OF THE 53RD ANNUAL GENERAL MEETING**

Notice is hereby given that 53rd Annual General Meeting ("AGM") of the Members of Venkateshwara Edusupport Limited ("the Company") will be held on Saturday, 30th September, 2023 at 11:00 A.M. at the Registered Office of the Company situated at 44-617/2A, Beside Telephone Exchange, Nacharam, Moula-Ali, Hyderabad -500076, India.

Members may further note that in pursuance of the Go-Green initiative of the government, the Notice of the 53rd AGM and Annual Report for the financial year 2022-23. will be sent through electronic mode to the members whose e-mail addresses are registered with the Company/ Depository Participants.

The members holding shares in physical mode and who have not updated their e-mail addresses with the Company can obtain Notice of AGM and Annual Report by sending scanned copy of signed request letter mentioning the following details for registering email address: a) Folio No./ DP ID-Client ID, b) Name of shareholder, c) Email ID, d) Copy of PAN card (self-attested), e) Copy of Aadhar (self-attested) f) Copy of share certificate.

By the Order of the Board of Directors
Sd/-
Mr. Ajay Chauhan
Director
DIN No. 06502672

Date : 12/09/2023
Place : Hyderabad

FORM NO. 14
[See Regulation 33(2)]

**OFFICE OF THE RECOVERY OFFICER -I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)**
1st Floor, Triveni Complex Abids, Hyderabad 500001

**DEMAND NOTICE**

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/2349/2017 01-09-2023

Union Bank of India (E-Andhra Bank)
Versus
M/S Surya Industries (E- SRITEK Industries)

To
**(CD 1) M/s Surya Industries (E- SRITEK Industries)** Rep By Its Partner T. Pavani, D/o Sri T.S.Ramarao, Plot No.195/4A, Phase-II, Sector-3, Lane-7, Cherlapally IDA, Hyderabad-500 051.
**(CD 2) T Pavani** D/o Sri T.S. Ramarao, R/o H. No. 1-9-315, Flat No.302, D.C. Heights, Street No.7, Vidyanagar, Hyderabad-500 044.
**(CD 3) Sri S Arjun Kumar** S/o Sri S. Rama Rao, R/o H. No. 1-9-315, Flat No.302, D.C. Heights, Street No.7, Vidyanagar, Hyderabad-500 044.
**(CD 4) Sri S Seshu Kumar** S/o Sri KRK Murthy Sarma, R/o Flat No.101, Sowdamini Apartment, Prabhath Nagar, Chaitanyapuri, Hyderabad-500 060.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/968/2017** an amount of **Rs 5436967.00 ( Rupees Fifty Four Lakhs Thirty Six Thousands Nine Hundred Sixty Seven Only )** along with pendentelite and future interest As Per Recovery Certificate w.e.f. **18.08.2017 till** realization and costs of Rs 0 ( Only ) has become due against you (Jointly and severally/ Fully/Limited).

2.You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3.You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4.You are hereby ordered to appear before the undersigned on **28/12/2023** at 10:30 a.m. for further proceedings.

5.In addition to the sum aforesaid, you will also be liable to pay:

(A)Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.

(b)All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **01/09/2023.**

**RECOVERY OFFICER**
**DEBTS RECOVERY TRIBUNAL,HYDERABAD (DRT-2)**

**ఫారం నెం.యుఆర్‌సి-2**

[illegible]

తేది: 13 సెప్టెంబర్, 2023

దరఖాస్తుదారు పేర్లు:
సం/- హరి మాధవ వెంకట
సం/- దీప ముత్తు కృష్ణన్
సం/- సునీత రమేష్ హరి

Dr.Reddy's

**NOTICE OF LOSS OF SHARE CERTIFICATES**

Notice is hereby given that the following Share Certificates issued by the Company are reported to have been lost or misplaced and the registered Shareholders/Claimants thereto have applied to the Company for the issue of duplicate share certificates.

| S No. | Folio No. | Name of the Shareholder | Certificate No(s). | No. of Shares | Distinctive Nos. From - To |
|---|---|---|---|---|---|
| 1 | A00534 | Anuj Chowdhry | 5837 | 200* | 54495117 -54495316 |
| | | | 18798 | 200* | 76954104 - 76954303 |
| 2 | S03178 | Sanjay Jaywant Patil | 5264 | 200* | 52693667 -52693866 |
| | | Sunita Sanjay Patil | 18402 | 200* | 76831616 - 76831815 |
| 3 | R03754 | RM Palaniappan | 51161 | 50** | 3246828 -3246877 |
| | | | 51162 | 50** | 3246878 - 3246927 |

*Shares of Rs.5/- face value **Shares of Rs.10/- face value

The public is hereby cautioned against dealing in any manner with the above share certificates. Any person(s) who has/have any claim in respect of the said share certificate(s) should lodge claim(s) at the Company's **Regd. Office: 8-2-337, Road No.3, Banjara Hills, Hyderabad - 500 034** within 15 days of publication of this notice after which no claim(s) will be entertained and the Company will proceed to issue duplicate share certificate(s).

Place : Hyderabad
Date : 13-09-2023

For Dr. Reddy's Laboratories Limited
K Randhir Singh
Company Secretary, Compliance Officer and Head - CSR

**Dr. REDDY'S LABORATORIES LIMITED**
**Regd. Office: 8-2-337, Road No.3, Banjara Hills, Hyderabad - 500 034**
**CIN: L85195TG1984PLC004507, Tel: 91 40 4900 2900; Fax: 91 40 4900 2999**
**email: shares@drreddys.com; website:www.drreddys.com**

తెలంగాణ ప్రభుత్వం
**మున్సిపల్ కౌన్సిల్ దమ్మాయిగూడ వారి కార్యాలయం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా**

**కొటేషన్ ప్రకటన**

కమీషనర్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ వారు దిగువ చూపినట్లుగా నమోదిత సంస్థలు/ కాంట్రాక్టర్ల నుండి కొటేషన్లను ఆహ్వానిస్తున్నారు.

| క్ర.సం. | వివరణ | మొత్తం రూ.లక్షల్లో |
|---|---|---|
| 1 | [illegible] | |
| 2 | [illegible] | 3.00 |
| 3 | [illegible] | 0.50 |
| 4 | [illegible] | 0.50 |
| 5 | [illegible] | 10.00 |
| 6 | [illegible] | 10.00 |
| 7 | [illegible] | 10.00 |
| 8 | [illegible] | 1.80 |
| 9 | దమ్మాయిగూడ మున్సిపాలిటీలో వార్డు నెం.18 వద్ద వివిధ ప్రదేశాలలో సీసీ రోడ్డు పార్ట్ పనులు చేయుట (3వ పిలుపు) | 2.20 |
| 10 | మున్సిపల్ జనరల్ ఫండ్స్ క్రింద వార్డు-6 దమ్మాయిగూడ మున్సిపాలిటీలో కుందనపల్లి మరియు లావణ్యలింగేశ్వర కాలనీలో వివిధ పాచ్ వర్క్ రిస్టోరేషన్ (3వ పిలుపు) | 1.30 |
| 11 | 2 నెం.ల ల్యాప్‌టాప్స్ సరఫరా మరియు డెలివరీ కొరకు కొటేషన్లు | కొటేషన్ |

దరఖాస్తుల ప్రారంభ తేది& సమయం: 12.09.2023న ఉ.10.30గం.లకు. దరఖాస్తు ముగింపు తేది& సమయం: 20.09.2023న మ.02.30గం.లకు. తదుపరి ఏదేని స్పష్టీకరణల కొరకు మున్సిపల్ ఆఫీసు, చిరునామా: దమ్మాయిగూడ మున్సిపాలిటీ వారి కార్యాలయం, ఎస్‌బిఐ దమ్మాయిగూడ, 'X'రోడ్ (బీదా) సంప్రదించు ఫోన్ నెం.+91 9154075626, 8919099107

DIPR R.O.No. 6485-PP/CL/ADVT/1/2023-24, Dt. 12-09-2023

సం/- కమీషనర్,
దమ్మాయిగూడ మున్సిపాలిటీ

**FSL Projects Limited**
FSL Projects Limited
Regd. Office: 6-3-1090/B/1, 601, LAKESHORE TOWER, RAJBHAVAN ROAD, HYDERABAD, TELANGANA – 500082,
CIN: U72200TG1999PLC032816 Phone: 040-23393337 E-mail: finance@frontlinesoft.com
Website: www.frontlinesoft.com GSTIN: 36AAACF4743Q1Z7

**Notice to the members of the 24th Annual General Meeting and Remote E-Voting Information**

Dear Members,

NOTICE is hereby given that the 24th Annual General Meeting (AGM) of the Shareholders of **FSL Projects Limited** will be convened on Saturday, 30th September, 2023 at 10:00 A.M. IST at National Institute for Micro, Small and Medium Enterprises, Yousufguda, Hyderabad-500 045, Telangana, India to transact the business set out in the Notice of 24th AGM.

The Notice of 24th AGM and the annual report including the Financial Statements for the year ended 31st March, 2023 have been sent only by email to all those members, whose email addresses are registered with the Company or its Registrar & Share Transfer Agent (RTA) or with their respective Depository Participants in accordance with MCA Circular(S). The Notice of the 24th AGM and the annual report will also be made available on the website of the Company at http://frontlinesoft.com/downloads.html and on the website of CDSL at www.evotingindia.com.

Members whose email addresses are not registered with the depositories can register the same for obtaining the login credentials for e-voting for the resolutions proposed in the Notice of the AGM in the following manner:

I. For Physical shareholders - please provide necessary details like Folio No., Name of shareholder, scanned copy of the share certificate (front and back), PAN (self-attested scanned copy of PAN card), AADHAR (self-attested scanned copy of Aadhar Card) by email to Company/RTA email id.

ii. For Demat shareholders - please provide Demat account details (CDSL-16-digit beneficiary ID or NSDL-16-digit DPID + CLID), Name, client master or copy of Consolidated Account statement, PAN (self-attested scanned copy of PAN card), AADHAR (self-attested scanned copy of Aadhar Card) to Company/RTA email id.

Please note that in order to register your email address permanently, the members are requested to register their email address, in respect of electronic holdings with the Depository, through their concerned Depository Participants.

In compliance with the provisions of Section 108 of the Companies Act, 2013 read with rule 20 of the Companies (Management and Administration) Rules, Secretarial Standard -2 issued by the Institute of Company Secretaries of India and MCA Circulars, the members are provided the facility to cast their vote electronically through e-voting services provided by CDSL on all the resolutions set forth in the Notice. The details pursuant to the provisions of the Companies Act, 2013 and the Rules are given here under:

(i) Date of completion of sending of Notices: 08th September,2023
(ii) Date and time of commencement of voting through electronic voting: Tuesday,27th September,2023 at 9.00A.M.
(iii) Date and time of end of voting through electronic voting: Thursday, 29th September, 2023 at 5.00 P.M.
(iv) Remote e-voting will not be allowed beyond 5.00 PM on Thursday, 29th September, 2023.
(v) Members who have cast their vote by remote e-voting prior to the AGM may also participate in the AGM but shall not be entitled to cast their vote again during the AGM.
(vi) Members holding shares either in physical or dematerialized form, as on the cut-off date of 22.09.2023, may cast their vote electronically on the Ordinary& Special Businesses as set out in the Notice of the 24th AGM through electronic voting system of Central Depository Services Limited.
(vii) A person whose name is recorded in the register of members or in the register of beneficial owners maintained by the depositories as on cut-off date only shall be entitled to avail the facility of remote e-voting as well as voting in the general meeting.
(viii) For electronic voting instructions, Shareholders may go through the instructions in the Notice of 24th AGM and in case of any queries / grievances connected with electronic voting, Shareholders may refer the Frequently Asked Questions (FAQs) and e-voting User Manual for Shareholders available at the download section of www.evotingindia.co.in

If you have any queries or issues regarding e-Voting from the e-Voting System, you may refer the Frequently Asked Questions ("FAQs") and e-voting manual available at www.evotingindia.com, under help section or write an email to helpdesk.evoting@cdslindia.com or contact Mr. Nitin Kunder (022- 23058738 ) or Mr. Bavesh Inkutkar (022-23058543) or Mr. Rakesh Dalvi (022-23058542).

for and on behalf of the Board of Directors of
FSL Projects Limited
Sd/-
Mir Hussain Ali Khan, Whole time Director, DIN : 00017861

Place: Hyderabad
Date: 28-08-2023

**ఫామ్ నెం. యుఆర్‌సి-2**

చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి ఇస్తున్న ప్రకటన (కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (బి) మరియు కంపెనీస్ (అథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క సబ్-సెక్షన్ (2)ను అనుసరించి కంపెనీల చట్టం, 2013 యొక్క చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద [illegible]

[illegible]

తేది:13, సెప్టెంబర్,2023

# సిరిసిల్ల సాయుధ పోరాటం..

## బద్దం ఎల్లారెడ్డి నాయకత్వం

- పోరాట వీరుడు అమృతలాల్ శుక్లా నేతృత్వంలో గెరిల్లాదాడులు
- గాలిపెల్లిలో ఇండ్లు తగలబెట్టిన రజాకార్లు
- నిజాం తూటాలకు ప్రాణాలొదిలిన ఎందరో వీరులు



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి


నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సిరిసిల్లది చెరగని ముద్ర. నిజాంకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు, ఆయుధ శిక్షణ క్యాంపులు ఈ జిల్లాలో సాగాయి. ముఖ్యంగా ఇల్లంత కుంట మండలం గాలిపెల్లికి చెందిన బద్దం ఎల్లారెడ్డి సహా సిరిసిల్లకు చెందిన అమృత్‌లాల్ శుక్లా, అనభేరి ప్రభాకర్‌రావు, చెన్నమనేని రాజేశ్వర్‌రావు, దామోదర్‌రావు, తిరుపతిరెడ్డి, భూపతిరెడ్డి, రాజారాం వంటి ఎందరో యోధులు అజ్ఞాతవాసంలో ఉంటూ చారిత్రాత్మక పోరాటాన్ని కొనసాగించారు. తెలంగాణ విముక్తి ఉద్యమం చురుకుగా సాగుతున్న దశలో మాడపాటి హన్మంతరావు అధ్యక్షతన సిరిసిల్లలో 4వ ఆంధ్ర మహాసభ జరిగింది. ఈ సభలో తీసుకున్న కీలక నిర్ణయాలతో తెలంగాణ సాయుధ పోరాటం ఉవ్వెత్తున ఎగిసింది. సురవరం ప్రతాపరెడ్డి, రావినారాయణరెడ్డి, బూరుగుల రామకృష్ణా రావు, పీవీ.నర్సింహారావు, బద్దం ఎల్లారెడ్డి, కెవి. రంగారెడ్డి లాంటి వారితో జిల్లాలోని పలువురు నాయకులు ఈ సభలో పాల్గొన్నారు. గాలిపెల్లికి చెందిన బద్దం ఎల్లారెడ్డి తెలంగాణ విముక్తి ఉద్యమంలో ముందున్నారు. రుద్రంగి మండలంలోని మానాల అడవుల్లో క్యాంపు ఏర్పాటు చేసి గెరిల్లా దళాలకు శిక్షణ ఇస్తూ ఉద్యమానికి బాటలు వేశారు. పేదలను పీడిస్తున్న

### పోరాట వీరుడు అమృతలాల్ శుక్లా

నిజాంను ఎదురించిన వారిలో సిరిసిల్లకు చెందిన అమృత్‌లాల్ శుక్లా ప్రముఖుడు. 1950లో సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసి సంచలనం సృష్టించారు. నిజాం నవాబులను గడగడలాడించి గడీలను లూటీ చేసి పేదలకు పంచాడు. దీంతో శుక్లాను నిజాం పోలీసులు నిర్బంధించారు. 13ఏండ్లు జైలు శిక్ష విధించి కారాగారానికి తరలిస్తుండగా తప్పించుకున్నాడు. 1957లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు సేవలందించారు. 1991నవంబర్ 14న ఆయన మరణించారు.

### త్యాగాలపెల్లి.. గాలిపెల్లి

ఇల్లంతకుంట మండలం గాలిపెల్లికి చెందిన కమ్యూనిష్టు యోధుడు బద్దం ఎల్లారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశాడని, అది జీర్ణించుకోలేని నిజాం పోలీసులు ఉద్యమ కారులపై ఉక్కుపాదం మోపుతూ నిర్బంధాన్ని అమలు చేశారు. వారి ఇండ్లను తగలబెట్టారు. భయపడని ప్రజలు నిజాంకు వ్యతిరేకంగా కొడవళ్ళు, గొడ్డళ్ళు, బరిసెలు, గుళేర్లతో పోరు కొనసాగించారు. ఈ పోరులో గాలిపెల్లితో పాటు సమీప గ్రామాలకు చెందిన 11మంది ఒకే రోజు అమరులయ్యారు.



ఇల్లంతకుంట పోలీస్‌క్యాంపుపై 1948 మార్చి 12న సాయుధ ఉద్యమకారులు దాడి చేశారు. ఈ ఘటనలో అప్పటి సాయుధ దళ నేత అనభేరి ప్రభాకర్‌రావు దళం పాల్గొంది. గెరిల్లా తరహా దాడులు తెలంగాణ ఉద్యమకారులు చేయడం ఇదే మొదటిసారి. అనంతరం అదే దాడులను కొనసాగించారు. 1948మార్చి 14న అనభేరి ప్రభాకర్‌రావు దళం హుస్నాబాద్ మండలం మహమ్మాదాపూర్ గుట్టల్లో ఆశ్రమం పొందుతుండగా పోలీసులు దాడులు చేశారు. అనభేరి సహా సిరిసిల్ల జిల్లాలోని లక్ష్మిపూర్‌కు చెందిన సింగిరెడ్డి భూపతిరెడ్డి, దామోదర్‌రెడ్డి, నారాయణ, భూంరెడ్డి, పాపయ్య, మల్లారెడ్డి పోలీసుల తుటాలకు ప్రాణం వదిలారు. ఈ పరస్పర దాడుల్లో ఇద్దరు పోలీసులూ మరణించారు.



## ఎన్నికల ప్రణాళికల్లో మత్స్యకారుల సమస్యలు

- అన్ని రాజకీయ పార్టీలు చేర్చాలి: విస్తృత సమావేశంలో లెల్లెల బాలకృష్ణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మత్స్యకారులు, మత్స్యకార్మికుల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలపై వచ్చే సాధారణ ఎన్నికల్లో ఆయా పార్టీలు తమ వైఖరి ప్రకటించాలని అఖిల భారత మత్స్యకారులు, మత్స్యకార్మిక సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు లెల్లెల బాలకృష్ణ డిమాండ్ చేశారు.మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం అధ్యక్షులు గోరెంకల నర్సింహా అధ్యక్షతన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో చేప,రొయ్య పిల్లల పంపిణీలో ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లోనే కొందరు భారీ అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. వాటి నాణ్యతలో లోపాలున్నాయని తెలిపారు. చేప, రొయ్య పిల్లల కొనుగోలుకు సొసైటీ బ్యాంకు ఖాతాలో డబ్బులు జమచేయాలని ఎన్ని సార్లు ఆందోళన చేసినా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తిలో ప్రమాదాలకు గురై చనిపోతున్నా వారిని ఆదుకోవటం లేదని తెలిపారు. పెండింగ్ ఇన్సూరెన్స్, ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రతి మత్స్యకారుడి కుటుంబానికి రూ. 5లక్షల ఆర్థిక సాయం పథకాన్ని ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25నజిల్లాల్లో ఆందోళనలు నిర్వహించాలనీ, వచ్చే నెల 3న మత్స్యకార భవన్‌ను ముట్టడించాలని పిలుపునిచ్చారు. మత్స్యకార సామాజిక వర్గాలకు రాజకీయంగా సాధారణ ఎన్నికల్లో అన్యాయం చేసే పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ మత్స్యకార శ్రామిక సహకార సంఘాల సమాఖ్యకు అప్రజాస్వామికంగా చైర్మెన్, వైస్ చైర్మెన్‌ను నామినేట్ చేయడం తగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సీ హెచ్ శంకర్, ముటా దశరథ్,పగడాల నాగేశ్వరావు, రాష్ట్ర కార్యదర్శులు కొప్పు పద్మ, గొడుగు వెంకట్, ఎం రమేశ్ రాష్ట్ర నాయకులు జి కనకతార,సిహెచ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడిట్ నివేదికలు ఇవ్వండి

- రియల్టర్లకు 'రెరా' చైర్మెన్ హెచ్చరిక



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ ఆథారిటీ (రెరా) చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ పొందిన రియల్ ఎస్టేట్ ప్రమోటర్లు, బిల్డర్లు సెప్టెంబర్ నెలాఖరులోగా త్రైమాసిక, వార్షిక ఆడిట్ నివేదికల్ని తప్పనిసరిగా సమర్పించాలని ఆ సంస్థ చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ కోరారు. ప్రాజెక్టు త్రైమాసిక నివేదికను సెక్షన్ 11(1)(బీ) ప్రకారం ప్రమోటర్ లాగిన్ ద్వారా 'రెరా' వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆయన ఆదేశించారు. వార్షిక అకౌంట్ ఆడిట్ నివేదికల్ని ఏటా సెక్షన్ 4(2)(ఎల్)(డీ) ప్రకారం ప్రొవిజన్ 3 ద్వారా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కోరారు. త్రైమాసిక నివేదికలు ఏటా ఏప్రిల్ 15, జూలై 15, అక్టోబర్ 15, జనవరి 15 తేదీల్లోపు నివేదించాలని తెలిపారు. దీనికి సంబంధించి బిల్డర్లు, ప్రమోటర్లకు మెసేజ్‌లు, ఈ- మెయిల్స్, నోటీసులు పంపామని వివరించారు. త్రైమాసిక నివేదికల కోసం ఫారం - 4, 5, 6, వార్షిక నివేదికల కోసం ఫారం - 7 వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయనీ, వాటిని డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించని సంస్థలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### ఏజెంట్లూ రిజిస్టర్ చేసుకోవాలి

రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కూడా 'రెరా'లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆ సంస్థ చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ తెలిపారు.

మంగళవారం హైదరాబాద్ అబిడ్స్‌లోని ఓ హెూటల్లో యూనిక్ రియాలిటీ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 220 మంది రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు మూడు రోజుల అవగాహనా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రెరా చట్టం ప్రమోటర్లు, కొనుగోలుదారులు, ఏజెంట్ల కోసం మాత్రమే పనిచేస్తుందని స్పష్టంచేశారు. రెరాలో ఏజెంట్లుగా దరఖాస్తు చేసుకుంటే 48 గంటల్లో సిస్టం ద్వారా సర్టిఫికెట్ జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ సీఈవో సుశీల్ కుమార్, కో ఫౌండర్ వేణు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## రుణాలను రీ షెడ్యూల్ చేయకపోతే సొసైటీని ముట్టడిస్తాం

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య

నవతెలంగాణ - జూలూరుపాడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు సొసైటీ పరిధిలో ఉన్న 4వేల మంది రైతులకు ఈ ఏడాది రుణాలు రెగ్యులర్ చేయకపోవడం వల్ల 14 శాతం పడుతున్న వడ్డీ.. రైతులకు భారమని, వెంటనే పాలకవర్గం రుణాలను రీ షెడ్యూల్ చేయాలని, లేకుంటే ఈ నెల 14న సొసైటీ ఆఫీస్‌ని ముట్టడిస్తామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య హెచ్చరించారు. మంగళవారం మండలంలోని నరసాపురంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒకవైపు ప్రభుత్వాలు రైతు రుణాలు మాఫీ చేస్తామంటున్న ప్రభుత్వం.. అందుకు విరుద్ధంగా స్థానిక పాలకవర్గం రైతులకు అదనపు భారాలు మోపే విధంగా చర్యలు తీసుకుంటుందని ఆరోపించారు. ఈ నెల 15వ తేదీ వరకు రుణాలు రీ షెడ్యూల్ చేయకపోతే ఏడు శాతం ఉన్న వడ్డీ రేటు 14శాతం పెరిగే అవకాశం ఉందని, అలా పెరిగితే రానున్న కాలంలో రైతులపై విపరీతమైన వడ్డీ రేటు పెరిగి అప్పు పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే సుమారు రూ.90 లక్షలు.. సొసైటీకి నిధులు వచ్చినప్పటికీ వాటిని మురగపెట్టి రైతులకు రుణాలివ్వకుండా, రుణాలు రీ షెడ్యూల్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. అన్ని రకాల రుణాలను తక్షణం రద్దుచేసి కొత్త రుణాలు అందించి రైతాంగంను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, రైతు సంఘం మండల అధ్యక్షులు గోవిందు నాయకులు, వల్లమళ్ల చంద్రరావు, లకావత్ శ్రీను, బానోత్ ఈశ్వర్, సాంబశివరావు, కనికి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## రక్తమోడిన రాజీవ్ రహదారి

- ఆగి ఉన్న లారీని వెనుక నుండి ఢీకొట్టిన కారు
- ముగ్గురు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం




నవతెలంగాణ - చిన్నకోడూరు

నిద్ర మత్తులో కారు డ్రైవర్ రాజీవ్ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టడంతో ముగ్గురు మృతి చెందారు. ఎనిమిది మందికి గాయలవ్వగా, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అనంతసాగర్ గ్రామ శివారులో రాజీవ్ రహదారిపై ఈ ఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట పట్టణంలోని ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు పరీక్ష రాయడానికి కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్‌లో పరీక్ష రాసేందుకు కారులో (టవేరా) వెళ్లి తిరిగి సిద్దిపేటకు బయలుదేరారు.

నిద్రమత్తులో ఉన్న కారు డ్రైవర్.. అతి వేగం, అజాగ్రత్తతో ఇసుక లోడుతో రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీ కొట్టాడు. ఏం జరిగిందో తేరుకునేలోపే.. కారు ముందు సీటులో కూర్చున్న వారు లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోవడంతో ప్రమాద స్థలంలోనే ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. మరో ఎనిమిది మందికి సీరియస్ ఉన్నారు. కారులో మొత్తం 11మంది విద్యార్థులు ప్రయాణిస్తున్నట్టు ప్రాథమిక సమాచారం. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. క్షతగాత్రులను చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నితిన్, గ్రీష్మ, నమ్రత ముగ్గురు ప్రమాద స్థలంలోనే మరణించారు.

## ఆర్థిక ఇబ్బందులతో.. నేత కార్మికుడి ఆత్మహత్య


(ఫైల్)

నవతెలంగాణ- తంగళ్ళపల్లి

ఆర్థిక ఇబ్బందులతో ఓ నేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం కేసీఆర్ కాలనీలో మంగళవారం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసీఆర్ కాలనీకి (డబుల్ బెడ్రూమ్ కాలనీ) చెందిన అంబటి శ్రీధర్(24) టెక్స్‌టైల్ పార్కులో పనిచేస్తు న్నాడు. కొంతకాలంగా మరమగ్గాలతో చేతినిండా పనిలేకపోవడంతో మూడు నెలల కిందట సిరిసిల్ల పట్టణంలో ఒక హోటల్‌ను అద్దెకు తీసుకొని టిఫిన్ సెంటర్ ప్రారంభించాడు. కేసీఆర్ కాలనీలో డబుల్ బెడ్రూమ్ ఇల్లు రావడంతో ప్రతి రోజూ తన తల్లి లక్ష్మితో కలిసి సిరిసిల్లకు వెళ్తూ టిఫిన్ సెంటర్ కొనసాగించేవాడు. ఒక పూట టిఫిన్ సెంటర్, మరో పూట నేత కార్మికుడిగా పనిచేసేవాడు. మంగళవారం ఉదయం తల్లితోపాటు సిరిసిల్ల టిఫిన్ సెంటర్‌కు వెళ్లిన శ్రీధర్ మధ్యాహ్నం 2గంటలకు బ్యాంకులో పని ఉందని తల్లిని సిరిసిల్లలో చెల్లెలు ఇంట్లో వదిలి వెళ్లాడు. సాయంత్రమైనా తిరిగి రాకపోవడంతో శ్రీధర్ చెల్లెలు కేసీఆర్ కాలనీలోని వారి ఇంటి పొరుగువారికి ఫోన్ చేసి ఇంట్లో చూడమని చెప్పింది. వారు ఇంటిని పరిశీలించగా శ్రీధర్ ఉరేసుకుని కనిపించాడు. వెంటనే విషయాన్ని ఆయన చెల్లెలికి చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే ప్రాణం తీసుకున్నట్టు కుటుంబీకులు చెబుతున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అంగన్వాడీలకు రూ.26వేల వేతనం చెల్లించాలి

- అధికారుల బెదిరింపులు సరికాదు
- సమస్యను పరిష్కరించండి.. : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ-నిర్మల్/విలేకరులు

"అంగన్వాడీ ఉద్యోగులను రెగ్యులర్ చేసి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి.. నెల రోజుల ముందే సమ్మె నోటీసు ఇచ్చినా సమస్యను పరిష్కరించకుండా అధికారులు బెదిరింపులకు పాల్పడటం.. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడం ఏంటని" సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మె మంగళవారం రెండో రోజూ కొనసాగింది. నిర్మల్ జిల్లా కేంద్రంలో అంగన్వాడీల సమ్మెకు తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ (టీచర్స్) అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, పాలడుగు భాస్కర్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులు లేబర్ యాక్ట్ ప్రకారం నెల రోజుల ముందే ఐసిడిఎస్ కమిషనర్‌కు సమ్మె నోటీస్ ఇచ్చారన్నారు. అయినా అంగన్వాడీలను అధికారులు బెదిరిస్తున్నారని, సమ్మెను భగ్నం చేసేందుకు యత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టి ఐకెపి వివోఏలకు, పంచాయతీ సెక్రెటరీలకు అప్పజెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. ఎవరి పని వారే చేయాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనలు ఉల్లంఘించి వ్యవహరిస్తోందని విమర్శించారు. పి.జయలక్ష్మి మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షలు చెల్లించాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం రూ.5లక్షలు చెల్లించాలని కోరారు. సమ్మె నోటీసులో తెలియజేసిన ఇతర డిమాండ్స్ అన్నింటినీ పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్, జిల్లా అధ్యక్షులు పి.గంగామణి, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజమణి తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా ఆమనగల్, చేవెళ్లలో సమ్మెకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వం బెదిరించడం సరికాదన్నారు. రాజేంద్రనగర్ పరిధిలోని ఆరాంగర్ చౌరస్తాలో అంగన్‌వాడీలు రాస్తారోకో చేశారు. శేరిలింగంపల్లి పరిధిలోని అంగన్‌వాడీలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీకి వినతిపత్రం అందజేశారు. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

ఖమ్మం జిల్లా కల్లూరు ప్రాజెక్టు పరిధిలో రెండో రోజు కొనసాగుతున్న సమ్మె శిబిరాన్ని సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నాయకులు పి.నాగమణి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. తమ హక్కుల కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్‌ను బెదిరించడం కాదు సమస్యను పరిష్కరించండని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల, పినపాకలో సీపీఐ(ఎం) నాయకులు మద్దతు తెలిపారు. అన్నపురెడ్డిపల్లి, అశ్వారావుపేటలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిల్వ ఉన్న సరుకులను సీడీపీవో స్వాధీనం చేసుకున్నారు. ములకలపల్లి మండలం మాధారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం తాళం పగలగొడుతున్న సీడీపీవోను సీపీఐ(ఎం) నాయకులు అడ్డుకున్నారు. భద్రాచలంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు దీక్షను ప్రారంభించారు.



## డైనమిక్ లైటింగ్ సిస్టంతో ఓయూ ఆర్ట్స్ కాలేజీకి కాంతులు

కేంద్రపర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీకి కొత్త అందాలు వచ్చాయి. ఇన్నాళ్లు చీకట్లో ఉండే ఆర్ట్స్ కాలేజీకి డైనమిక్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేశారు. విద్యుత్ వెలుగులతో సందర్శకులను ఆకట్టుకుంటోంది.

క్లిక్..కెఎన్ హరి

## సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మెకు మద్దతు : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల నిరవధిక సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. మంగళవారం ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 20 ఏండ్ల నుంచి సర్వశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయకపోవడం సబబు కాదని పేర్కొన్నారు. విద్యా శాఖలో కొన్ని విభాగాల్లోని టీచింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేసినప్పటికీ ఈ ఉద్యోగుల పట్ల వివక్ష చూపడం అన్యాయమని తెలిపారు.

22 వేల మంది సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ, అప్పటివరకు కనీస వేతన స్కేలును తక్షణం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి రూ.10 లక్షల జీవిత బీమా, రూ.5 లక్షల ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు. విద్యా శాఖ నియామకాల్లో 30 శాతం వెయిటేజి కల్పించాలని విన్నవించారు.

వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో తగు నిర్ణయం చేయాలని కోరారు.

## చెరకు కొనుగోలు డబ్బులు ఇప్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

- పరిశ్రమను ప్రభుత్వ అధీనంలోకి తీసుకొని ప్రారంభించాలి : కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి

నవతెలంగాణ జహీరాబాద్

చెరకు రైతులకు బకాయిపడ్డ డబ్బులు ఇప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి అన్నారు. చెరకు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రైతు సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. నియోజకవర్గంలోని రైతులు ట్రాక్టర్లలో చెరకు గడ్డెలతో ర్యాలీకి తరలి వచ్చారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, సామాజిక ఉద్యమకారులు ఢిల్లీ వసంత్ కుమార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. రామచందర్, రైతు నాయకులు కొండల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఏర్పడిన మొట్టమొదటి శాసనసభలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఎన్ఎస్ఎఫ్ చక్కెర పరిశ్రమలన్నింటినీ ఆంధ్ర పాలకులు కారుచౌకగా విక్రయించారని, వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ నేటికీ పరిశ్రమలను వెనక్కి తీసుకోకపోగా ఆయా పరిశ్రమలకు చెరకు తరలించిన రైతులకు డబ్బులు ఇప్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.

## జైలు శిక్ష అమలు నిలిపివేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కోర్టు ధిక్కరణ కేసులో రంగారెడ్డి జిల్లా నార్సింగ్ మండలం మంచిరేవుల గ్రామంలోని విశ్వభారతి ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మెన్ రత్నారెడ్డి, నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ పి.సత్యబాబులకు గతంలో సింగిల్ జడ్జి విధించిన జైలు శిక్ష అమలును హైకోర్టు డివిజన్ బెంచ్ నిలిపేసింది. కోర్టుకు ఇచ్చిన హామీ తర్వాత నిర్మాణాలు చేశారంటూ మిర్చుమల్ చెల్లారాం మంఘ్నాని దాఖలు చేసిన కోర్టుధిక్కార కేసులో వారికి ఆరు నెలల జైలు, రూ.రెండు వేలు చొప్పున జరిమానా విధిస్తూ సింగిల్ జడ్జి తీర్పు చెప్పారు. అప్పీల్ కోసం తీర్పు అమలును పది రోజులు సస్పెన్షన్‌లో పెట్టారు. ఈ నేపథ్యంలో దాఖలు చేసిన అప్పీళ్లను ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరధే ఆధ్వర్యంలోని ధర్మాసనం మంగళవారం విచారించింది, కోర్టుకు హామీ ఇచ్చాక నిర్మాణాలు చేశారో లేదో తేల్చాలని జీఎస్‌టీయూ ఇంజనీరింగ్ వింగ్‌ను ఆదేశించింది. విచారణను ఈ నెల 26కి వాయిదా వేసింది.



# పూర్తికాకుండానే ప్రారంభోత్సవమా!?

సంపాదకీయం

'పాలమూరు-రంగారెడ్డి' సాగునీటి ఎత్తిపోతల పథకం నేడు రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది. ప్రాజెక్టు పూర్తికాకుండానే ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ సర్కారు తొందరపాటే కారణం. దీనికి సర్కారు వైఖరిని సాగునీటి రంగ నిపుణులు, రాజకీయ పార్టీలు తప్పుబడుతున్నాయి. సాధారణ ఎన్నికలు అక్టోబరు తర్వాత ఎప్పుడైనా రావచ్చనే ఉద్దేశంతో కేసీఆర్ సర్కారు అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరిగెత్తించేందుకు పావులు కదుపుతున్నది. 30 నెలల్లో పూర్తిచేస్తామన్న ప్రాజెక్టు కాస్త, 90నెలలకు చేరడంపై ఒకవైపు అసంతృప్తి వ్యక్తమవుతుంటే, మరోవైపు తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నచందాన 'గులాబీ' ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. 60రోజులపాటు రెండు టీఎంసీల శ్రీశైలం నీళ్లను ఎత్తిపోయడమే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఉద్దేశం. దేశచరిత్రలో నిర్వాసితులకు కనివినీ ఎరుగని పరిహారం, ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న కేసీఆర్ మాట నీటిమూటే అయింది. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే తల నరుక్కుంటానన్న సీఎం, ఇప్పుడు ప్రతిపక్షాల మాటలను బేఖాతరు చేస్తూ ఈనెల 16న వెట్‌రన్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశారు. దీన్ని ఎన్నికల ప్రచారాస్త్రంగా మలుచుకునే ప్రయత్నంలో ఉన్నారు. ప్రాజెక్టు పనులు 30శాతం కూడా పూర్తికాలేదనేది నగ్నసత్యం. మొత్తం ప్రాజెక్టులో 31పంపులకుగాను కేవలం ఒక పంపునకు మాత్రమే వెట్‌రన్ చేపడుతుండటమే అసంపూర్తి ప్రాజెక్టు అని చెప్పడానికి సాక్ష్యం. కొద్దిపాటి పనులు చేసి, సర్కారు మసిపూసి మారేడుకాయ చేస్తున్నదంటూ ప్రతిపక్షాల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతున్నది. ప్రాజెక్టు పనుల నాణ్యత కూడా ప్రశ్నార్థకమేనని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

వట్టెం జలాశయం కోతకు గురైతే, 50కిపైగా గ్రామాలు ముంపుకు గురయ్యే ప్రమాదం పొంచి ఉంది. ప్రాజెక్టుకు గంటకొట్టే పేర సర్కారు నిధులతో ఎన్నికల ప్రచారానికి ఒడిగట్టడం సహించరానిది. రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చెప్పి, దక్షిణ తెలంగాణను ఏడారిగా మారుస్తారా? అంటూ సీఎంపై ముప్పేటా దాడికి దిగే పరిస్థితి. శాస్త్రీయంగా డ్రైరన్ చేపట్టిన నెలరోజుల తర్వాత వెట్‌రన్‌ను చేపట్టాలి. ఆగమేఘాల మీద 13రోజులకే వెట్‌రన్‌కు శ్రీకారం చుట్టడం వెనుక వచ్చే ఎన్నికలు పరమార్థం కాదా? రేపు ఏదన్నా జరగరానిది జరిగితే బాధ్యులెవరు? కాళేశ్వరంపై చూపిన శ్రద్ధ పాలుమూరు-రంగారెడ్డిపై లేదనే విషయమై రచ్చ ఇప్పటికే జరు గుతూ ఉన్నది. సాధారణ నిర్మాణం, ప్రధాన కాలువలతోపాటు పంట కాలువలనూ కట్టాలి. నార్లపూర్, ఎదుల, ఉద్ధండాపూర్, కరివెన నాలుగు ప్రాజెక్టుల్లో నీళ్లు నింపడం ద్వారా సాగునీరు ఇచ్చినట్టుగా భావిస్తున్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా-1, బీమా-2, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను 2004లో చేపట్టి, 80 శాతమే పూర్తి చేశారు. బీఆర్ఎస్ సర్కారూ పాత ప్రభుత్వాల మాదిరిగానే ప్రధాన కాలువలు, ఫీల్డ్ ఛానళ్లను నిర్లక్ష్యం చేసింది. 2004లో ప్రాజెక్టులను చేపట్టినా 80 శాతమే పూర్తయ్యాయి. ఇంకా 30శాతం పెండింగే. కల్వకుర్తి ఎనిమిది పంపులకుగాను మూడే నడుస్తున్నాయి. ఐదారేండ్లుగా ఐదు పంపులను రికవరీ చేయనేలేదు. శ్రీశైలం నుంచి నీళ్లు రాలేదు. అవివస్తేనే పాలమూరు-రంగారెడ్డికి సార్థకత. వర్షాభావ పరిస్థితి కొనసాగితే ఈనాలుగు ప్రాజెక్టుల్లో 10 శాతం నీటిని కూడా నింపలేరు. ఒక్క పంపుతో నార్లపూర్ ప్రాజెక్టును ఎలా నింపుతారు? నిజాలను చెప్పకుండా ఇంకెంత కాలం ప్రజలను మభ్యపెడతారు? 2004లో చేపట్టిన ప్రాజెక్టులే పూర్తిచేయలేదు. అయితే ఇప్పుడు వర్షాలు లేకపోవడంతో వానాకాలం సీజన్ ఈ సెప్టెంబరుతో ముగుస్తున్నది. అక్టోబరు, నవంబరు రెండో పంటనే. దీంతో మొదటి పంట పోయినట్టే. పాలమూరు ప్రాజెక్టు నిర్మాణంలో చోటుచేసుకున్న విపరీత జాప్యంతో రూ.35,200 కోట్ల బడ్జెట్ కాస్త మూడు రెట్లు పెరిగి రూ.75 వేల కోట్లకు చేరిందని ఇరిగేషన్ శాఖ చెబుతున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని 33లక్షల ఎకరాలకుగాను 10లక్షల ఎకరాలకు కూడా సాగునీటిని అందించలేకపోయారు. ఆశ్చర్యం ఏమిటంటే, నెదర్లాండ్ దేశం తొమ్మిది లిఫ్ట్ పథకాలు మంజూరు చేస్తే, వాటినీ మూలనపడేశారు. కోయిల్‌సాగర్ 32 వేల ఎకరాల ఆయకట్టును మరో 50వేల ఎకరాలకు పెంచే ప్రయత్నం చేసినా, పదెకరాలు కూడా పెరగకపోవడం సిగ్గుచేటు. తెలంగాణ ట్యాగ్‌లైన్ 'నీళ్లు, నిధులు, నియామకాలు' అంటూ ఎంత గొప్పగా నినాదం ఇచ్చారో, తొమ్మిదేండ్లయినా సర్కారీ ఆచరణ ఆస్థాయికి చేరకపోవడం గమనార్హం. ఈ తరుణంలో వెట్‌రన్‌ను నిర్వహించడంలో మర్మమేమిటో ప్రజలు అర్థం చేసుకోవాలి. సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనా ఉంది.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం-వాస్తవాలు-వక్రీకరణలు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 11 సెప్టెంబర్ 1946 నుండి 21 అక్టోబర్ 1951 వరకు ఐదు సంవత్సరాల నెల రోజుల పాటు సాగింది. సుశిక్షితులైన నిజాం సేనలకు, భారత సేనలకు, జమిందారీ ప్రయివేట్ సైన్యంతోపాటు రజాకార్ల సైన్యాలకు వ్యతిరేకంగా వ్యవసాయం చేసే రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు సాగించిన చారిత్రక పోరాటం. ఈ పోరాటానికి ప్రపంచ ఖ్యాతి లభించింది. పోరాట సందర్భంగా ఉనికిలోలేని పార్టీలు, నాయకులు నేడు ఈ పోరాటాన్ని వక్రీకరిస్తూ తమ పాత్రను అందులో జోడించు కుంటున్నారు. విముక్తి, విద్రోహం, విమోచన అంటూ వక్రీకరణలు చేస్తున్నారు. ముస్లింల నుండి హిందువులు విముక్తి పొందారని కొందరు, పోరాటాన్ని విరమించడం ద్వారా విద్రోహం జరిగిందని కొందరు, బంధనాల నుండి విమోచనం పొందామని కొందరు టన్నుల కొద్దీ వక్రీకరణలు చేస్తూ, ఆత్మానందం పొందుతున్నారు. వాస్తవ పోరాట వారసులను చిన్నచూపు చూస్తున్నారు.



సారంపల్లి మల్లారెడ్డి
9490098666

### వాస్తవంగా జరిగిందేమిటి?

230 సంవత్సరాల అసఫ్‌జాహిల పాలనలో నాటి తెలంగాణలోని ప్రజలు అనేక భాదలు పడ్డారు. హిందూ, ముస్లిం ప్రజలను హిందూ జమీందార్లు, ముస్లిం రాజులు, రజాకార్లు కలిసి ప్రజలపై భౌతిక దాడులు, ఆర్థిక దాడులు చేశారు. 10వ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1911లో అధికారానికి వచ్చి 1948 సెప్టెంబర్ 17న రైతాంగ సాయుధ పోరాటంతో పదవీచ్యుతుడైనాడు. ఈ నిజాం కాలంలోనే మరాఠాలతో జరిగిన యుద్ధంలో అంగ్లేయుల సహకారం పొందినందుకు వారికి మచిలీపట్నం నుండి గుంటూరు వరకు గల ప్రాంతాన్ని ధారాదత్తం చేశాడు. ఆ తరువాత బ్రిటిష్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకొని రాయలసీమ నాలుగు జిల్లాలను దత్త మండలాలుగా ఇచ్చివేశాడు. మిగిలిన 16 జిల్లాలతో నిజాం ప్రభుత్వం కొనసాగింది. ఇందులో 5 జిల్లాలు మహారాష్ట్రకు చెందినవికాగా, 3 జిల్లాలు కర్నాటకకు చెందినవి. 5.30 కోట్ల ఎకరాలలో రైతులకు 3కోట్ల ఎకరాలకు పట్టాలివ్వగా, 1.5 కోట్ల ఎకరాలు జమీందార్ల స్వాధీనంలో, 55 లక్షల ఎకరాలు నిజాం స్వంత ఆస్తి (సర్ఫెఖాస్)గా ఉన్నాయి. గ్రామాలలో విపరీతమైన వెట్టిచాకిరి కొనసాగింది. జమీందార్లకు తాము పండించిన పంటలతోపాటు గొర్రెలు, మేకలు, కోళ్లు, తేనె ఉచితంగా ఇచ్చేవారు. చివరికి వారి ఆడపిల్లలను జమీందార్ల కుటుంబాలకు 'అడబాప'లుగా పంపించాలి. పండిన పంట మొత్తం అమ్ముకున్నప్పటికీ శిస్తులకు కావాల్సిన ఆదాయం వచ్చేది కాదు. జమీందారు భూములను, నిజాం భూములను మొదట సాగు చేసిన తరువాతనే రైతులు తమ భూములు సాగు చేసుకోవాలి. శిస్తు వసూళ్ళలలో తీవ్ర నిర్బంధం, హింస కొనసాగేది. ఈ పరిస్థితులలో ప్రజలు అనేక గ్రామాలలో తిరుగుబాట్లు చేశారు.

> సాయుధ పోరాటం ముగిసిన 1951 అక్టోబర్ 21న బీజేపీ మాతృక అయిన 'జన సంఘం' ఏర్పడింది. ఈ పోరాటంతో జన సంఘానికి ఎలాంటి సంబంధం లేదు. 1925 సెప్టెంబర్ 25న ఏర్పడిన ఆర్ఎస్ఎస్‌కు కూడా పోరాటంతో సంబంధం లేదు. అలాంటివారు నేడు విముక్తి ఉత్సవాలు జరుపుతామంటూ ప్రకటించడం నిరసించదగినది. ప్రజా వర్గ పోరాటానికి మతం రంగు పులిమి అపవిత్రం చేసే ప్రయత్నాలను ఖండించాలి. పోరాటం ఫలితంగా నైజాం ప్రజల కోరిక మేరకు భారతదేశంలో విలీనమైంది. జాతీయ కాంగ్రెస్ కూడా నైజాం ప్రభుత్వం కొనసాగడానికే అనుకూలంగా ఉన్నట్లు చరిత్ర చెపుతున్నది.

### రష్యాలో కమ్యూనిస్టుల ప్రభుత్వం... తెలంగాణపై ప్రభావం

1914లో రష్యాలో కమ్యూనిస్టుల నాయకత్వాన ప్రభుత్వం ఏర్పడింది. దాని ప్రభావం తెలంగాణ ప్రజలపై పడింది. 40శాతం తెలుగు మాట్లాడేవాళ్ళు ఉన్నప్పటికీ ఉర్దూ, మరాఠి మాత్రమే మాట్లాడేవారు. చదువుకోవడానికి పాఠశాలలు లేవు. శిస్తులు చెల్లించనందుకు 'ఖారజ్‌ఖాత' పేరుతో భూములు ప్రభుత్వానికి ఇచ్చి కూలీలుగా పనిచేసేవారు. తెలుగుభాష విస్తరణ కోసం ఆంధ్ర జన సంఘం పేరుతో కొండా వెంకట రంగారెడ్డి అధ్యక్షతన గ్రంథాలయ సంస్థను ఏర్పాటు చేశారు. వీటికి ప్రతి ఏటా కమిటీని ఎన్నుకునేవారు. వామపక్ష భావాలు కలిగిన రావి నారాయణరెడ్డి 11వ "ఆంధ్ర జనసంఘం" వార్షికోత్సవ ఎన్నికలలో గెలిచారు. దీంతో మితవాదులు వేరే సంఘం పెట్టుకున్నారు. రావినారాయణరెడ్డి గెలిచిన తరువాత అనేకమంది సంఘంలో సభ్యులుగా చేరారు. అందులో ఆరుట్ల రామచంద్రారెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, కమలాదేవి, బద్దం ఎల్లారెడ్డి సంఘంలో చేరి తమ భూములను పేదలకు పంచిపెట్టారు. 1934లో తెలంగాణ పక్కనే ఉన్న ఆంధ్ర రాష్ట్రంలో చలసాని జగన్నాదరావు, పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, చంద్ర రాజేశ్వరరావు నాయకత్వన కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. 1936 ఏప్రిల్ 11న అఖిల భారత కిసాన్‌సభ ఏర్పడి "దున్నేవానికే భూమి" నినాదాన్ని ఇచ్చింది. 1939 డిసెంబర్ 13న తెలంగాణలో ముగ్దుం మొహియిద్దీన్, అలంకుంద్ మీరి, ఇబ్రహిం, ముర్తుజా హైదర్, రాజ్‌బహదూర్ గౌర్ నాయకత్వన 'కామ్రేడ్స్ అసోసియేషన్' ఏర్పడింది. ఈ అసోసియేషన్ తరువాత అనేక భూ పోరాటాలు సాగాయి. అనేక గ్రామాల్లో "సంఘం" ఏర్పడి పనిచేసింది. ప్రభుత్వ భూములతోపాటు భూస్వాముల భూములు అక్రమించిన ప్రజలలో ముఖ్యులు ఆరు పైసలు చెల్లించి సంఘ సభ్యత్వం పొందారు. ఈ సంఘానికి భీంరెడ్డి నర్సింహారెడ్డి తదితరులు కూడా నాయకత్వం వహించారు. 1941లో పెరవల్లి వెంకటరమణయ్య కార్యదర్శిగా, ఎ.గురవారెడ్డి, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, దేవులపల్లి వెంక టేశ్వరరావు తదితరులు తెలంగాణ కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేశారు. కిసాన్ సభతోపాటు, ఆంధ్ర ప్రాంత కమ్యూనిస్టులు ఉద్యమానికి భౌతికంగా, ఆర్థికంగా సహకరించారు. ఈ పోరాటాన్ని అణచడానికి ఔరంగాబాద్‌కు చెందిన అడ్వకేట్ ఖాశీం రజ్వీ నాయకత్వన 60వేల మంది కిరాయి సైనికులు, రజాకార్లు నిజాంకు తోడ్పాటు అందించారు.

### ఐలమ్మ తిరుగుబాటు... దొడ్డి కొమరయ్య మరణం

జనగామ ప్రాంతంలోని పాలకుర్తి గ్రామంలో చాకలి ఐలమ్మ స్వంత భూమితోపాటు కౌలుకు భూమి తీసుకొని వరి పంట పండించింది. ఏపుగా పెరిగిన పంటను చూసిన జమీందారు విసునూరు రామచంద్రారెడ్డి పంటను ఎత్తుకెళ్ళడానికి గూండాలను పంపాడు. అప్పటికే ఆ గ్రామంలో ఉన్న భీంరెడ్డి నాయకత్వాన చల్ల ప్రతాపరెడ్డి, కె రాంచంద్రారెడ్డి, గంగుల సాయిరెడ్డి మరో 30మంది కలిసి గూండాలను తరిమివేసారు. ధాన్యం తీసుకెళ్ళకుండా అడ్డగించారు. దీనిని ఉత్సాహంగా భావించిన ప్రజలు ఊరేగింపు చేశారు. విసునూరు గ్రామ పరిసరాలలోకి రాగానే జమీందారు గుండాలు ఊరేగింపుపై కాల్పులు జరిపారు. ముందుపీఠిన ఉన్న దొడ్డి కొమురయ్య నెలకొరిగారు. ఈ మరణం పోరాటాన్ని ఉధృతంగా మలిచింది. ప్రజలు మరింత ఉద్రిక్తులై జమీందారు ఇంటిపై దాడి చేశారు. శవంతో ఊరేగింపు చేశారు. అప్పటినుండి రెండు మాసాలపాటు 300 గ్రామాలలో జమీందార్లుకు వ్యతిరేకంగా నిరసనలు తెలియజేశారు. భూములు ఆక్రమించారు. నిజాం సైన్యాన్ని, రజాకార్లను, జమీందార్ల గుండాలను తరిమితరిమి కొట్టారు. ప్రజల నిరసన తీవ్రతను గమనించి కమ్యూనిస్టు పార్టీ, 11 సెప్టెంబర్ 1946న 'సాయుధ పోరాటా'నికి పిలుపునిచ్చింది. నాటినుండి పోరాటం మరింత ఉధృతమైంది. హిందూ, ముస్లిం, దళిత, గిరిజన, వెనకబడిన రైతులు కలిసి జమీందార్లకు, నిజాంకు వ్యతిరేకంగా వర్గ పోరాటం ప్రారంభించారు. పోరాటం ప్రారంభమైన 11 మాసాలకు భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. నిజాం ప్రాంతానికి మాత్రం రాలేదు. స్వాతంత్ర్యం అనంతరం కూడా 13 మాసాలపాటు పోరాటం సాగుతూనే ఉంది. 1500 మంది మరణించారు. ఈ పోరాటాన్ని నిజాం అణచలేదని భావించిన కేంద్రం 1948 సెప్టెంబర్ 13న సైన్యాలను పోరాట కేంద్రాలకు పంపింది. సైన్యాల రాకతో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయి నైజాంను భారతదేశంలో విలీనం చేస్తున్నట్లు ప్రకటించాడు. సెప్టెంబర్ 17న భారత పతాకాన్ని హైదరాబాద్‌లోని బొల్లారంలో సైన్యాధిపతి జనరల్ జె.ఎన్. చౌదరి నాయకత్వాన ఆవిష్కరించారు. నిజాంను భారత ప్రభుత్వం 'రాజ్‌ప్రముఖ్'గా ప్రకటించింది. రాజ్‌ప్రముఖ్ పదవికి ప్రజలు నిరసన తెలిపి నప్పటికి 1950 జనవరి 26 వరకు కొనసాగించారు. సైన్యం రాష్ట్రంలోనే ఉండి కమ్యూనిస్టులను అణిచివేయ డానికి వారిపై అత్యంత క్రూర హింసాకాండ సాగించాయి. తిరిగి జమీందార్లకు భూములు అప్పగించే ప్రయత్నం చేశాయి. ఈ పోరాటాన్ని అణిచివేయడం సాధ్యం కాదని భావించిన కేంద్ర నెహ్రూ ప్రభుత్వం, తెలంగాణలో ప్రజలు ఆక్రమించిన పది లక్షల ఎకరాల భూములకు 'రక్షిత కౌలుదారీ చట్టం' తెచ్చింది. భూముల నుండి తొలగించనని ప్రకటించింది. ఈ చట్టాన్ని సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడానికి కూడా వీలులేదు. ఈ చట్ట ప్రకటనతో 1951 అక్టోబర్ 21న 'సాయుధ పోరాటాన్ని' విరమిస్తూ కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. సైన్యంతో జరిగిన పోరాటంలో రెండు వేల ఐదు వందల మంది నాయకులు మరణించారు. మొత్తం నాలుగు వేల మంది అమరులయ్యారు. మూడు వేల గ్రామాలలో గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయి.



### సాయుధ పోరాటంపై వక్రభాష్యాలు

పోరాటం ప్రారంభమైనప్పటినుండీ హిందూ జమీందార్లకు, ముస్లిం నవాబుకు వ్యతిరేకంగా ముస్లింల నాయకత్వాన ఏర్పడిన కామ్రేడ్స్ అసోసియేషన్, కమ్యూనిస్టుపార్టీ, కిసాన్‌సభ నాయకత్వాన ప్రజలు ఐదు సంవత్సరాల ఒక మాసం సుదీర్ఘకాలం పోరాటం కొనసాగించారు. ఈ పోరాటంలో కుల, మతాలకు తావులేదు. రెండు పక్షాలలో హిందూ, ముస్లింలు ఉన్నారు. బందగి, షోయబుల్లా ఖాన్ (విలేకరి)తో సహా అనేకమంది ముస్లింలను చంపివేశారు. పోరాటంలో హిందూవులతో పాటు ముస్లింలు, మరాఠీలు కూడా పాల్గొన్నారు. అన్ని కులాలవారు ఒకే వేదికపై వచ్చి వర్గపోరాటం చేసి విజయం సాధించారు. ఈ పోరాటంలో ఒక కులం, మతం ఓటమి, మరో కులం, మతం గెలుపు అనేది లేదు. సాయుధ పోరాటం ముగిసిన 1951 అక్టోబర్ 21న బీజేపీ మాతృక అయిన 'జన సంఘం' ఏర్పడింది. ఈ పోరాటంతో జన సంఘానికి ఎలాంటి సంబంధం లేదు. 1925 సెప్టెంబర్ 25న ఏర్పడిన ఆర్ఎస్ఎస్‌కు కూడా పోరాటంతో సంబంధం లేదు. అలాంటివారు నేడు విముక్తి ఉత్సవాలు జరుపుతామంటూ ప్రకటించడం నిరసించదగినది. ప్రజా వర్గ పోరాటానికి మతం రంగు పులిమి అపవిత్రం చేసే ప్రయత్నాలను ఖండించాలి. పోరాటం ఫలితంగా నైజాం ప్రజల కోరిక మేరకు భారతదేశంలో విలీనమైంది. జాతీయ కాంగ్రెస్ కూడా నైజాం ప్రభుత్వం కొనసాగడానికే అనుకూలంగా ఉన్నట్లు చరిత్ర చెపుతున్నది. సుశిక్షితులైన సైన్యాలతో జరిగిన పోరాటంలో ప్రజలు చేసిన పోరాటం మహత్తరమైంది. నాటి పోరాట నాయకులు తమ భూములను పేదలకు పంచి నాయకత్వం వహించారు. ఈ పోరాటాన్ని వక్రీకరించడం ద్వారా బీజేపీ తన కుటిలబుద్ధిని ప్రదర్శించుకుంటుంది. భారతదేశ చరిత్రనే మార్చాలని చేసే ప్రయత్నాల్లో ఇది ఒక భాగమే. ప్రజలు దీనికి తగిన గుణపాఠం చెపుతారు.

## జి-20 ఢిల్లీ శిఖరాగ్ర సభ

# ఉక్రెయిన్ సంక్షోభంపై రష్యా ప్రస్తావన లేకుండా ప్రకటన!

ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు న్యూఢిల్లీలో జి-20 దేశాల 2023 శిఖరాగ్ర సమావేశం జయప్రదంగా జరిగింది. ప్రతి సంవత్సరం ఒక సభ్య దేశ ఆతిథ్యంలో సమావేశాలు జరుగుతాయి. గతేడాది ఇండోనేషియాలో జరగ్గా వచ్చే ఏడాది బ్రెజిల్ వేదిక కానుంది. మరుసటి ఏడాది దక్షిణాఫ్రికాలో జరుగుతుంది, కాగా 2026లో జరగాల్సిన సభకు అమెరికా వేదిక కావటాన్ని చైనా ప్రశ్నించినప్పటికీ చివరికి అంగీకరించింది. ప్రతి సమావేశం తరువాత విడుదల చేసే సంయుక్త ప్రకటన విడుదల అవుతుందా లేదా అన్న అనుమానాలు తలెత్తినప్పటికీ చివరికి విడుదల చేశారు. ఈ కూటమిలోని కొన్ని దేశాల మధ్య కొనసాగుతున్న తీవ్ర విబేధాలు, పరస్పర అనుమానాలు తదితర కారణాల వలన చైనా అధినేత షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ హాజరు కాలేదు. దీని గురించి ఎవరికి తోచిన ఊహాగానాలను వారు చేశారు తప్ప అధికారికంగా సదరు దేశాల నుంచి ఎలాంటి ప్రకటనలూ విడుదల కాలేదు. చైనా తరఫున ప్రధాని లీ చియాంగ్, రష్యా నుంచి విదేశాంగశాఖ మంత్రి సెర్గీ లావరోవ్ ప్రతినిధి వర్గాలకు నాయకత్వం వహించారు. ఈ కూటమిలో ఆఫ్రికా యూనియన్‌కు పూర్తి సభ్యత్వం ఇవ్వటంతో ఇప్పటి నుంచి అది జి-21గా మారింది. దీనిలో 19 దేశాలు ఉన్నాయి. వాటిలో భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, ఇండోనేషియా, రష్యా చైనా, అర్జెంటీనా, జపాన్, దక్షిణ కొరియా, బ్రెజిల్, మెక్సికో, కెనడా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, టర్కీ, ఇటలీ, దక్షిణాఫ్రికా, సౌదీ అరేబియా ఉన్నాయి. ఆఫ్రికా యూనియన్, ఐరోపా యూనియన్ పూర్తి సభ్యత్వం గల సంస్థలు, ఐరాసతో సహా కొన్ని శాశ్వత ఆహ్వానితుల జాబితా ఉన్నాయి. పశ్చిమ దేశాల్లో ఆర్థిక సమస్యలు తలెత్తినపుడు ఒక పరిష్కార మార్గంగా ఈ కూటమి ఏర్పాటుకు 1999లో జి-7 దేశాల కూటమి ఆలోచన చేసింది. 2008లో ధనిక దేశాల్లో తీవ్ర సంక్షోభం తలెత్తినప్పుడు ప్రతి ఏటా శిఖరాగ్ర సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు.



ఎం. కోటేశ్వరరావు
8331013288

ఈ కూటమిలో ఇప్పటి వరకు ఆహ్వానితురాలిగా ఉన్న ఆఫ్రికా యూనియన్‌కు పూర్తి సభ్యత్వ హోదా కల్పిస్తూ ఢిల్లీ సభ ఆమోదం తెలిపింది. దీనికి కారకులం తామంటే తామని మన దేశంతో పాటు రష్యా, చైనాలు కూడా ప్రకటించుకున్నాయి. ఈ చర్య ద్వారా పేద దేశాల గొంతుక వినిపించేందుకు అవకాశం వచ్చిందన్నది స్పష్టం. సభ్యత్వం ఇచ్చిన ఖ్యాతిని ఎవరి ఖాతాలో వేసుకోవటం అన్నది ముఖ్యం కాదు. వాటికి తోడ్పడుతున్నది ఎవరు అన్నదే గీటురాయి. దాన్ని పరిశీలించినప్పుడు ఇటీవలి కాలంలో ఆఫ్రికా ఖండంలో రష్యా, చైనా సాయంతో పాటు వాటి పలుకుబడి కూడా పెరుగుతోందన్నది అందరికీ తెలిసిందే. న్యూఢిల్లీలో సభ జరిగిన తీరుతెన్నులు, పర్యవసానాలు, ఫలితాల గురించి సమీక్షలు వెలువడుతున్నాయి. తీసుకున్న నిర్ణయాలపై నవంబరు నెలలో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష జరుపుతారు. ఆమోదించాల్సిన తీర్మానాలు, నిర్ణయాల మీద ఏకాభిప్రాయం సాధించే బాధ్యత ఆతిథ్య దేశం కలిగి ఉంటుంది. అందుకు అనుగుణంగానే దాన్ని మన దేశం కూడా నిర్వహించింది. ఐరాస తీర్మానాలు, పారిస్ ఒప్పందాల వంటి వాటినే అంగీకరించకుండా, అమలు జరపకుండా తలాయిస్తున్న దేశాలు ఈ కూటమిలో ఉన్నాయి. నిర్ణయాలను స్వచ్ఛందంగా అమలు జరపటం తప్ప విధికాదు. కొన్ని స్పందనలు, కొన్ని అభిప్రాయాలకు భిన్నంగా దేశాలు వ్యవహరిస్తున్న తీరుతెన్నుల గురించి స్థూలంగా చూద్దాం...ఈ సమా వేశాలను తన రాజకీయ ప్రయోజనాలకు నరేంద్రమోడీ ఉపయోగించుకుంటున్నారనే అభిప్రాయం మనదేశంలో ఇప్పటికే ఉంది. సభ జరిగిన తీరు మీద బీజేపీ, నరేంద్రమోడీ మద్దతుదారుల స్పందన కూడా దానికి అనుగుణంగానే ఉంది.

పశ్చిమాసియాలో ప్రముఖ మీడియా సంస్థ "అల్ జజీరా"లో రాసిన ఒక విశ్లేషణ ఇలా ప్రారంభమైంది... "నరేంద్ర మోడీ మోము, భారత దౌత్య మహత్తు (లేదా వివేకం) ప్రదర్శితమైంది. కానీ భారత భిన్నత్వ ప్రదర్శనకు అవకాశాన్ని నిరాకరించారు. భారత్ 140కోట్ల జనాభా ఉన్న దేశం. కానీ సమావేశ రోజుల్లో రాజధాని నగరంలో ఎక్కడ చూసినా కేవలం ఒక ముఖమే కనిపించింది. జి-20 కూటమి నేతలకు ఆతిథ్యం ఇస్తున్న ప్రధాని నరేంద్రమోడీదే అది. కేవలం విమానాశ్రయం వద్దనే కాదు, సభకోసం ఇటీవల జరిపిన నిర్మాణం వరకు చూస్తే ప్రతి రోడ్డు, కొన్ని చోట్ల ప్రతి కొన్ని అడుగులకు, ఎక్కువ చోట్ల రెండుకార్ల పొడవునా ఒక వ్యక్తి ప్రదర్శన మాత్రమే కనిపించింది. దౌత్య ఆడంబర ప్రదర్శనలో మోడీ హీరో కాగా మధ్య ఢిల్లీలో సభ నిర్వహణ ప్రాంతానికి సమీపంలోని విదేశీ రాయబార కార్యాలయాలు, హోటళ్ల వద్ద సంచరించే కోతులను భయపెట్టేందుకు వాటి బొమ్మలతో కూడిన భారీ కటౌట్లను కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. సభ జరిగిన చోట వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో పోటీ చేసే బీజేపీ ప్రధాన ప్రతీకగా ఉన్న మోడీ బొమ్మలు ఎక్కువగా కనిపించాయి. ప్రగతి మైదాన్ గా పిలుస్తున్న ప్రాంతంలో కొత్త సభా భవనాన్ని నిర్మించి దానికి భారత మండపం అని పేరు పెట్టారు. దీంతో లౌకిక ముద్ర నుంచి దూరంగా జరిగినట్లయింది. హిందూ దేవాలయాల్లో ముందు వసారాలను మండపం అని పిలుస్తారు." ఈ విశ్లేషణలో వీటితో పాటు మరికొన్ని అంశాలను కూడా ప్రస్తావించారు.

శిఖరాగ్ర సభ ఒక రోజు ముందే సంయుక్త ప్రకటనను ఆమోదించింది. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్ అని దానిలో పిలుపునిచ్చారు. ఈ సుభాషితంతో ఎవరికీ ఇబ్బంది లేదు, అభినందనీయమే. దానికి కట్టుబడి ఉన్నది ఎవరన్నదే ప్రశ్న. ఇది యుద్ధాలకు తగిన యుగం కాదు అన్నది ప్రకటనలోని ఒక అంశం. ఈ కూటమి ఉనికిలోకి వచ్చిన తరువాతనే ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌ల మీద ఈ కూటమిలోని దేశాలు దురాక్రమణలకు పాల్పడిన చరిత్ర, అనేక దేశాల మీద దాడులకు ఉగ్రవాదులను, కిరాయి మూకలను ఉసిగొల్పుతున్న తీరు తెలిసిందే. ఉక్రెయిన్ సంక్షోభాన్ని ఎగదోసిందీ, రష్యా ప్రాదేశిక భద్రత మీద ఎలాంటి హామీ ఇవ్వకుండా ఆయుధాలను సరిహద్దుల్లోకి చేర్చటం ప్రారంభించిన తరువాతే పుతిన్ సైనిక చర్యకు పాల్పడినదాన్ని ప్రపంచం చూసింది. దాన్ని పరిష్కరించాల్సిన పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌కు తమ ఆయుధ సంపత్తిని అందిస్తూ ప్రోత్సహిస్తూ మరోవైపు సుద్దులు చెప్పటం హాస్యాస్పదం. తైవాన్ ప్రాంతం చైనా అంతర్భాగమని ఐరాస గుర్తించింది. దాన్ని విలీనం చేసుకొనే హక్కు చైనాకు ఉంది. దానికి తగిన సమయం రాలేదంటూ తైవాన్‌కు ఆయుధాలు ఇస్తూ చైనా మీద దాడికి ఉసిగొల్పుతున్న దేశాల నిజాయితీ ఏమిటన్నది ప్రశ్న. దక్షిణ చైనా సముద్రంలోని అంతర్జాతీయ జలాల్లో చైనా ఇంతవరకు ఏ దేశ నౌకనూ అడ్డుకున్న దాఖలా లేదు.

న్యూఢిల్లీ ప్రకటనలో పేర్కొన్న లక్ష్యానికి భిన్నంగా ప్రపంచంలో పరిణామాలు జరుగుతున్నాయి. అణ్వాయుధాల వినియోగం గురించి ప్రకటన హెచ్చరించింది. కానీ తానుగా వాటిని వినియోగించబోనని ప్రకటించేందుకు ఇంతవరకు అమెరికా అంగీకరించలేదు. అణ్వాయుధాలను మోసుకుపోయే ఆధునిక క్షిపణులు, విమానాలను రోజు రోజుకూ మెరుగు పరుస్తోంది. ఐరాస నిబంధనావళి ప్రకారం ఏ దేశమూ బలప్రయోగం చేయకూడదని పేర్కొన్నది. దీని మీద కూటమి దేశాలు రాజీపడినట్లు ఉక్రెయిన్ మండిపడింది. ఉక్రెయిన్ ప్రాదేశిక సమగ్రతకు కట్టుబడతామని రష్యా కూడా అంగీకరిం చిందని అందుకే దిగొచ్చి సంతకం చేసిందని కొందరు పశ్చిమ దేశాల వారు వక్రీకరించారు. వాస్తవానికి పశ్చిమ దేశాల వలలో చిక్కుకొని నాటోలో



> శిఖరాగ్ర సభ ఒక రోజు ముందే సంయుక్త ప్రకటనను ఆమోదించింది. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్ అని దానిలో పిలుపునిచ్చారు. ఈ సుభాషితంతో ఎవరికీ ఇబ్బంది లేదు, అభినందనీయమే. దానికి కట్టుబడి ఉన్నది ఎవరన్నదే ప్రశ్న. ఇది యుద్ధాలకు తగిన యుగం కాదు అన్నది ప్రకటనలోని ఒక అంశం. ఈ కూటమి ఉనికిలోకి వచ్చిన తరువాతనే ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌ల మీద ఈ కూటమిలోని దేశాలు దురాక్రమణలకు పాల్పడిన చరిత్ర. అనేక దేశాల మీద దాడులకు ఉగ్రవాదులను, కిరాయి మూకలను ఉసిగొల్పుతున్న తీరు తెలిసిందే.

చేరి తమ ప్రాదేశిక భద్రతకు ముప్పు తలపెట్టినందున ఉక్రెయిన్‌ను దారికి తెచ్చేందుకు సైనిక చర్య జరుపుతున్నాం తప్ప దాన్ని ఆక్రమించుకొనే లక్ష్యం లేదని రష్యా ప్రారంభం నుంచీ చెబుతున్నది. రష్యా, ఉక్రెయిన్ల నుంచి ఆహారం, ధాన్యాలు, ఎరువుల సరఫరాను పునరుద్ధరించాలని, ఎగుమతి దిగుమతులను అడ్డుకోరాదని, అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కూడా జి-21 కూటమి కోరింది. టర్కీ మధ్యవర్తిత్వంలో కుదిరిన ఒప్పందాన్ని పశ్చిమ దేశాలు ఉల్లంఘించి తమను దెబ్బతీస్తున్న కారణంగానే ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు రష్యా ప్రకటించింది. ఈ కారణంగా అనేక పేద దేశాలు అధిక ధరలకు ఇతర దేశాల నుంచి ఆహారాన్ని దిగుమతులు చేసుకోవాల్సిన పరిస్థితికి పశ్చిమ దేశాలే కారణం. రైతులు విదేశాలకు సైతం ఎగుమతులు చేసుకొని లబ్దిపొందవచ్చంటూ మూడు సాగు చట్టాలను రైతుల మీద రుద్దినపుడు కబుర్లు చెప్పిన నరేంద్రమోడీ జి-20 అధ్యక్ష స్థానంలో ఉన్నప్పుడే గోధుమలు, బియ్యం, పంచదార, ఉల్లి ఎగుమతులను కూడా నిషేధించిన సంగతి తెలిసిందే.

ఢిల్లీ సమావేశానికి షీ జిన్‌పింగ్ హాజరు కాకపోవటం గురించి మీడియాలో అనేక కథనాలు వచ్చాయి. గతంలో జరిగిన ఇలాంటి శిఖరాగ్ర సమావేశాలకు కొన్ని దేశాల నేతలు రాకపోవటం తెలిసిందే. కానీ జిన్‌పింగ్ రాలేదంటే దాని వెనుక బలమైన కారణాలేమీ లేవంటే ఎవరూ నమ్మరు, తప్పకుండా ఉండి ఉంటాయి. చతుష్టయ కూటమి(క్వాడ్) అమెరికా, భారత్, జపాన్, ఆస్ట్రేలియా కూటమి తనకు వ్యతిరేకమే అని చైనా భావిస్తున్నది. ఈ కూటమి నేతలను వచ్చే రిపబ్లిక్ దినోత్సవ అతిథులుగా పిలవాలని మన ప్రభుత్వం భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఢిల్లీలోని ఓ గదిలో చైనా ప్రధాని ఉండగా మరొక పక్క గదిలో జో బైడెన్-నరేంద్రమోడీ సమావేశమై క్వాడ్ పటిష్టత గురించి, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛా నౌకారవాణా గురించి చర్చలు జరిపారు. ఇవి చైనాను రెచ్చగొట్టేవే అన్నది స్పష్టం. వీటికంటే ముందే చైనా రూపొందించిన ప్రపంచపటంలో మన భూభాగాలను కొన్నింటిని మినహాయించటం, దాని మీద వివాదం చెలరేగిన సంగతీ తెలిసిందే. గతేడాది ఇండోనేషియా నగరమైన బాలిలో జరిగిన సమావేశ ప్రకటనలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను ఖండిస్తూ చేర్చిన పేరా వివాదాస్పదమైంది. రాజీమార్గంగా చివరకు ఎక్కువ మంది సభ్యులు ఖండించారని, పరిస్థితి మీద ఇతరులు భిన్నమైన వైఖరులను వెల్లడించారని పేర్కొన్నారు. మొత్తం మీద ఖండన దానిలో కనిపించింది. ఆ సమావేశంలో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడిన ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ కూటమిని జి-20 బదులు జి-19 అని సంబోధించటం (రష్యాను గుర్తించకుండా) కూడా రచ్చకు దారి తీసింది. సమావేశం జరుగుతుండగా పోలాండ్‌లో క్షిపణి పేలుడు జరిగింది. వాస్తవాలు నిర్ధారించుకోకుండానే దానికి రష్యా కారణమని ఆరోపించటం, సభలో ఉన్న జి-7, నాటో కూటమి దేశాల నేతలు అక్కడే విడిగా సమావేశం కావటం, వాటన్నింటికంటే ముందే రష్యా ప్రతినిధి వర్గ నేత లావరోవ్‌తో ఫొటో దిగేందుకు అనేక మంది నేతలు తిరస్కరించటంతో అసలు బాలిలో పాల్గొన్నవారి కుటుంబ చిత్రమే లేకుండా పోయింది. తరువాత జరిగిన అనేక పరిణామాలు చైనా, రష్యాలతో అమెరికా, ఐరోపా పశ్చిమ దేశాల సంబంధాలు మరింతగా దిగజారాయే తప్ప మెరుగుపడలేదు. బాలిలో షీ జిన్‌పింగ్-జో బైడెన్ భేటీ జరిగింది, సంబంధాలను, మాటామంతిని పునరుద్ధరించుకోవాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటన వెలువడింది. కానీ ఆ వెంటనే అమెరికా పార్లమెంటు స్పీకర్ నానీ పెలోసీ చైనా అభ్యంతరాలను ఖాతరు చేయకుండా పంతంతో తైవాన్ వెళ్లటం తెలిసిందే. తరువాత అమెరికా సర్కార్ మరింతగా మిలిటరీ సాయాన్ని ప్రకటించింది. ఈ పూర్వరంగంలో వెళ్లకపోవటమే మంచిదని షీ జిన్‌పింగ్, పుతిన్ భావించి ఉండాలి. సంయుక్త ప్రకటనలో ఉక్రెయిన్ సంక్షోభానికి సంబంధించి బాలి ప్రకటనలో ఉన్న పదజాలానికి భిన్నంగా రష్యా పేరు లేకుండా యుద్ధం కారణంగా జనం పడుతున్న ఇబ్బందుల గురించి మాత్రమే పేర్కొన్నారు. ఇది పశ్చిమ దేశాలకు ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు. బాలిలో మాదిరి ఖండిస్తే చైనా, రష్యా అంగీకరించకపోతే అసలు ప్రకటనే వెలువడి ఉండేది కాదు. అది జరిగితే తాము బలపరుస్తున్న నరేంద్రమోడీ ప్రతిష్టకు భంగమని భావించి పశ్చిమ దేశాలు అయిష్టంగానే రష్యా మిలిటరీ చర్య ప్రస్తావన లేకుండా అంగీకరించినట్లు కనిపిస్తోంది.




## ఒకేతీరు

ముగిసిన జి20 సదస్సు
మురిసే ప్రభుల మనస్సు

ఓట్ల పాట్లే ఈ తపస్సు
పొరులకు చీకటే ఉషస్సు

ఢిల్లీ వీధులకు పరదాలు
నేతల ముంగిట్లో సరదాలు

పేదల గుండెల్లో గుబులు
ప్రశ్నిస్తే అర దండాలు

ప్రజాస్వామ్యమంటారు
నెత్తిన మంట పెడతారు

ఓట్లు గుంజి నంజుకుంటారు
నాడు నేడు ఒకే తీరు

మార్పులేదు చేర్పులేదు
మాటల మూటలే హెూరు

ముందు నుయ్యి వెనుక గొయ్యి
కండ్లు తెరచి ఓటు వెయ్యి

- ఎన్. నాగేశ్వరరావు
సెల్: 8688553470

బిజినెస్

## రూ.7600కే అంతర్జాతీయ విమానయానం

- స్కూట్ ఎయిర్‌లైన్స్ డిస్కౌంట్
- హైదరాబాద్ నుంచి రాయితీ



**న్యూఢిల్లీ:** అతి చౌక ధరలో అంతర్జాతీయ విమానయానం అందిస్తోన్నట్లు సింగపూర్ ఎయిర్‌లైన్స్ (ఎస్‌ఐఎ) అనుబంధ సంస్థ స్కూట్ వెల్లడించింది. ప్రారంభ ధర రూ.7600 నుంచే పలు దేశాలకు ప్రయాణం చేయవచ్చని పేర్కొంది. ఈ టికెట్ల అమ్మకాలు సెప్టెంబర్ 18 నాటితో ముగుస్తాయని తెలిపింది. 38 గమ్యస్థానాలకు డిస్కౌంట్ ప్రయాణాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొంది. హైదరాబాద్, విశాఖపట్నం నుంచి కౌలాలంపూర్, జకార్తా, బాలి, సింగపూర్, హనోయి, సిడ్నీ, మెల్‌బోర్న్, పెర్త్ నగరాలకు రూ.8,990 నుంచి రూ.15,900 ఛార్జ్‌తో ప్రయాణం చేయవచ్చని తెలిపింది. సింగపూర్‌కు రూ.8,900తోనే ప్రయాణం చేయడానికి వీలు కల్పిస్తోన్నట్లు పేర్కొంది. దేశంలోని ఇతర ముఖ్య నగరాల నుంచి కూడా ఆఫర్లను అందిస్తుంది. ఆగస్ట్ 2024లోపు ఎంపిక చేసిన తేదీల్లో మాత్రమే ప్రయాణించడానికి వీలుంటుందని తెలిపింది.

## భారత్‌లో తయారైన ఐఫోన్లు వస్తోన్నాయి...



**న్యూఢిల్లీ :** ఆపిల్ కంపెనీ భారత్‌లో తొలిసారి తయారు చేసిన ఐఫోన్లను విడుదల చేయనుంది. ఐఫోన్ 15ను సెప్టెంబర్ 12 రాత్రి ఆవిష్కరించింది. ఇతర దేశాలతో పాటు భారత్‌లోనూ ఈ ఫోన్ అమ్మకాలను ప్రారంభించనుందని సమాచారం. గత నెలలో దక్షిణ తమిళనాడులోని ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ ఫ్యాక్టరీలో ఐఫోన్ 15 ఉత్పత్తిని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ముంబయిలో తొలిసారి తన అధికారిక రిటైల్ స్టోర్‌ను కూడా ఆపిల్ ప్రారంభించింది. ఐఫోన్ 15 ధర రూ.90వేల లోపు ఉండొచ్చని అంచనా.

## 6.83 శాతానికి రిటైల్ ద్రవ్యోల్బణం



**న్యూఢిల్లీ :** ప్రస్తుత ఏడాది ఆగస్ట్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 6.83 శాతంగా నమోదయ్యింది. ఇంతక్రితం జులైలో ఇది 7.4 శాతంగా చోటు చేసుకుంది. గడిచిన నెలలో ఆహారోత్పత్తుల ద్రవ్యోల్బణం సూచీ 9.94 శాతానికి తగ్గిందని ప్రభుత్వ గణంకాలు తెలిపాయి. 2023 జులైలో 11.51 శాతంగా చోటు చేసుకుంది. స్థూలంగా గ్రామీణ, పట్టణ ద్రవ్యోల్బణ సూచీలు వరుసగా 7.02 శాతం, 6.59 శాతంగా చోటు చేసుకున్నాయి. క్రితం జులైలో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 7.4 శాతానికి ఎగిసి.. 15 మాసాల గరిష్ట స్థాయి వద్ద చోటు చేసుకుంది. ముఖ్యంగా కూరగాయలు, ఆహారోత్పత్తుల ధరలు ఎగిసిపడ్డాయి. టమాట ధరలకు అడ్డూ, అదుపు లేకుండా పోయిన విషయం తెలిసిందే.

## పూర్తి రిఫండ్‌తో హోటల్ బుకింగ్ రద్దు : క్లియర్‌ట్రిప్

**న్యూఢిల్లీ :** ముందుగా బుకింగ్ చేసుకున్న హోటల్‌ను కారణం లేకుండా ఎప్పుడైనా రద్దు చేసుకునే సౌలభ్యాన్ని కల్పిస్తోన్నట్లు ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన క్లియంట్రిప్ తెలిపింది. వినియోగదారులకు ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా చెక్ ఇన్ చేయడానికి ముందు ఎప్పుడైనా వారి బుకింగ్‌లను రద్దు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామని పేర్కొంది. ఒక్కో బుకింగ్‌కు రూ.25,000 వరకు పూర్తి రీఫండ్‌లను పొందవచ్చని క్లియర్‌ట్రిప్ సిఇఒ అయ్యప్పన్ ఆర్ పేర్కొన్నారు. ఇది తమ వినియోగదారులకు, 3 లక్షలకు పైగా హోటల్ భాగస్వాములకు బుకింగ్ అనుభవంలో కొత్త శకానికి నాంది పలికనుందని తెలిపారు.

## డీజిల్ వాహనాలపై అదనపు జిఎస్‌టి..!

**న్యూఢిల్లీ :** దేశంలో డీజిల్ ఇంధనం వాహనాలపై కేంద్ర ప్రభుత్వం అదనంగా 10 శాతం జిఎస్‌టి విధించనుందని వార్తలు వచ్చాయి. డీజిల్ వాహనాలను తగ్గించి.. కాలుష్యాన్ని తగ్గించాలనే యోచిస్తోందని ఊహాగానాలు వెల్లువెత్తాయి. ఈ పరిణామంతో స్టాక్ మార్కెట్‌లో వాహన, చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్లు ఒత్తిడికి గురైయ్యాయి. కాగా దీనిపై స్పందించిన రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ.. ప్రభుత్వం డీజిల్ వాహనాలపై ఎలాంటి అదనపు పన్ను వేసే యోచనలో లేదని స్పష్టతనిచ్చారు. అలాంటి ప్రతిపాదనేది తమ వద్ద లేదన్నారు.

## వేడుకగా హైబిజ్ టివి బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ ప్రదానం



**హైదరాబాద్ :** 2023 వివిధ వ్యాపార రంగాల్లో సేవలు అందిస్తున్న ఎంతో మంది వ్యక్తులను, సంస్థలను గుర్తించి హైబిజ్ టివి మొదటి ఎడిషన్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2023ను ప్రదానం చేసింది. హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మభూషణ్ అవార్డు గ్రహీత కెఐ వరప్రసాద్ రెడ్డి, శాంతా బయోటెక్ ఛైర్మన్, టిఎస్ఐఐసి వైస్ ఛైర్మన్ నర్సింహా రెడ్డి హాజరయ్యారు. లెజెండ్స్ కేటగిరీలో భారతీ సిమెంట్స్‌కు చెందిన ఎం రవీందర్ రెడ్డి, బ్రాండ్ ఇండియా ఫార్మా యొక్క క్రూసేడర్ అండ్ ప్రపంచ ప్యాకేజింగ్ యొక్క గ్లోబల్ అంబాసిడర్ చక్రవర్తి ఎవిపిఎస్, మానేపల్లి జ్యువెలర్స్ మానేపల్లి రామారావు, ఆర్క్ గ్రూప్ గుమ్మి రామ్ రెడ్డి తదితరులకు అవార్డులు దక్కాయి. "వ్యాపారం అనేది సంపదను పెంచుకోవడం మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని వరప్రసాద్ రెడ్డి అన్నారు. ఎన్ని అవరోధాలు వచ్చినప్పటికీ, వాటిని ఎదుర్కొని నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైబిజ్‌టివి ఎండి ఎం రాజ్‌గోపాల్ పాల్గొని.. అవార్డు గ్రహీతలను ప్రశంసించారు.

## పారిశ్రామికోత్పత్తి 5.7 శాతం వృద్ధి

**న్యూఢిల్లీ :** ప్రస్తుత ఏడాది ఆగస్టులో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) 5.7 శాతానికి పెరిగిందని కేంద్ర గణంకాల శాఖ వెల్లడించింది. ఇంతక్రితం జూన్‌లో ఇది 3.7 శాతంగా చోటు చేసుకుంది. 2022 జులైలో 2.2 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. ఇదే నెలలో గనుల రంగం మైనస్ 3.3 శాతానికి పడిపోగా.. గడిచిన జులైలో ఏకంగా 10.7 శాతం వృద్ధిని కనబర్చింది. తయారీ రంగం 3.1 శాతం నుంచి 4.6 శాతానికి చేరింది.

## 17న టెడ్‌ఎక్స్ ఇగ్నైట్ సదస్సు

**హైదరాబాద్ :** టెడ్ఎక్స్ హైదరాబాద్ తన 9వ ఎడిషన్‌ను సెప్టెంబర్ 17న నిర్వహించనున్నట్లు తెలిపింది. ఫైనాన్సియల్ డిస్ట్రిక్‌లోని ప్రధాన్ కన్వెన్షన్స్‌లో ఈ ఇగ్నైట్ సదస్సు జరగనుందని నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. నిపుణులైన 12 మంది స్పీకర్లు హాజరు కానున్నారని పేర్కొన్నారు. వివిధ రంగాలలో సానుకూల మార్పును ప్రేరేపించటం తాము లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకర్షణీయమైన చర్చలు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, హాజరైనవారు స్పీకర్‌లతో చర్చించటం, అర్థవంతమైన సంబంధాలు, సహకారాన్ని పెంపొందించే అవకాశాలుంటాయని పేర్కొన్నారు.

# తూర్పు లిబియాలో వరదల బీభత్సం

## 10 వేల మంది గల్లంతు?

- విధ్వంసానికి గురైన తీర ప్రాంత నగరం డెర్నా



**కైరో :** తూర్పు లిబియాలో సంభవించిన భయంకరమైన వరదల్లో దాదాపు 10వేల మంది గల్లంతైనట్లు తెలుస్తోంది. పెద్ద ఎత్తున విధ్వంసం చోటు చేసుకుంది. తీర ప్రాంత నగరంలోని శిథిలాల గుట్టల్లో నుండి వందలాది మృత దేహాలను వెలికి తీయడంలో సహాయక బృందాలు నిమగ్నమయ్యాయి. డెర్నా నగరంలోనే దాదాపు 2వేల మంది మరణించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మధ్యధరా సముద్రంలో వచ్చిన తుపానుతో తూర్పు లిబియాలోని పలు పట్టణాల్లో ఆకస్మిక వరదలు సంభవించాయి. తీర ప్రాత నగరమైన డెర్నాలో తీవ్ర విధ్వంసం చోటు చేసుకుంది. భారీగా కురిసిన వర్షాలతో వరదలు తలెత్తాయి. పలుచోట్ల డ్యామ్‌లకు గండ్లు పడ్డాయి. అనేక పల్లపు ప్రాంతాలు నీటమునిగాయి. ఒక్కసారిగా సంభవించిన వరదల్లో 10వేల మంది వరకు ఆచూకీ తెలియకుండా పోయారని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సమాఖ్య అధికారులు తెలిపారు. రాబోయే రోజుల్లో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం వుందని తెలిపారు. ఎగువున వున్న రెండు డ్యామ్‌లకు గండి పడడంతో ఒక్కసారిగా నీటి ప్రవాహం ముంచెత్తిందని, అప్పుడే చాలామంది కొట్టుకుపోయి వుంటారని భయపడుతున్నట్లు తూర్పు లిబియా ప్రధాని ఒసామా హమద్ తెలిపారు. తమ దేశ సామర్ధ్యానికి మించిన స్థాయిలో డెర్నాలో విధ్వంసం చోటు చేసుకుందన్నారు. డెర్నాను డిజాస్టర్ జోన్‌గా అధికారులు ప్రకటించారు. సముద్రంలోకి పెద్ద ఎత్తున మృతదేహాలు కొట్టుకుపోయి వుంటాయని అనుమానిస్తున్నట్లు ఆరోగ్య మంత్రి తెలిపారు. ఆ నగరంలో చోటు చేసుకున్న విధ్వంసం దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

# ప్రత్యేక రైల్లో మాస్కో చేరుకున్న కిమ్

## పుతిన్‌తో భేటీ ?



**మాస్కో, ప్యాంగాంగ్ :** ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ మంగళవారం రష్యా చేరుకున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో, కిమ్ సమావేశమవుతారని భావిస్తున్నారు. అయితే ఎప్పుడు, ఎక్కడ జరిగేది వివరాలు తెలియరాలేదు. కోవిడ్ తర్వాత కిమ్ మొదటి విదేశీ పర్యటన ఇదే. ఆదివారం మధ్యాహ్నం ప్యాంగాంగ్‌లో బయలుదేరిన కిమ్ వ్యక్తిగత రైలు మంగళవారం మధ్యాహ్నం మాస్కో చేరుకుందని ఉత్తర కొరియా అధికార వార్తా సంస్థ కెసిఎన్ఎ తెలిపింది. కిమ్ వెంట ఉత్తర కొరియా పాలక పార్టీ, ప్రభుత్వం, మిలటరీకి చెందిన పలువురు సభ్యులు, అధికారులు వున్నారు. దశాబ్దాలుగా ఉత్తరకొరియా, రష్యా మధ్య సంక్లిష్టమైన సంబంధాలు నెలకొన్నప్పటికీ ఉక్రెయిన్ యుద్ధం ఒక రకంగా రెండు దేశాలను దగ్గర చేసిందని చెప్పవచ్చు. ఉత్తర కొరియా నుండి రష్యాకు ఆయుధ సరఫరాలపై ఒప్పందం కుదిరే అవకాశం వుంది. దీనిపై పుతిన్, కిమ్ చర్చలు జరపనున్నారు. మరోపక్క క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ కూడా కిమ్ రాకను ధృవీకరించారు. సోవియట్ డిజైన్లతో రూపొందిన రాకెట్లు, శతఘ్ని గుళ్ల లక్షలాదిగా ఉత్తర కొరియా వద్ద వున్నాయి. వాటిని రష్యా సైన్యానికి అందచేసినట్లైతే ప్రోత్సాహకరంగా వుంటుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. గూఢచర్య ఉపగ్రహాలు, అణు శీర్షాలను మోసుకెళ్ళగల బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గాములును సముపార్జించుకోవాలని ఉత్తర కొరియా భావిస్తోంది. విదేశీ సాయం లేకుండా అటువంటి సామర్ధ్యాలను సమకూర్చుకోవడం ఉత్తరకొరియాకు పెద్ద సమస్యగానే వుంది. అయితే రష్యా ఇటువంటి సున్నితమైన సాంకేతికతలను ఇవ్వజూపడానికి అంగీకరిస్తుందా లేదా అనేది స్పష్టం కాలేదు.

# ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## డీహెచ్‌కు టీయుఎంహెచ్‌ఇయూ వినతి



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ- సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. సెప్టెంబర్ ఒకటి నుంచి సమ్మెలో ఉన్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి ఫసియొద్దీన్ నాయకత్వంలో ప్రతినిధులు రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావుకు వినతిపత్రం అందదజేశారు.

ఎన్‌హెచ్‌ఎం పరిధిలోని యూపీహెచ్‌సీ, యూసీహెచ్సీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పారామెడికల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఇది వరకే ప్రభుత్వం దృష్టికి తెచ్చినట్టు వారు గుర్తుచేశారు. ఎన్‌హెచ్‌ఎం పరిధిలో 17 వేల మంది పని చేస్తుండగా వారిలో అత్యధికులకు పీఆర్సీ ప్రకారం జీతభత్యాలు చెల్లించడం లేదని తెలిపారు. గతంలో జీవో నెంబర్ 510 ద్వారా దాదాపు 10 వేల మంది వరకు డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులు, ఏఎన్ఎంలు తదితరులకు బేసిక్ ప్రకారం వేతనాలు నిర్ణయించి చెల్లిస్తున్నారని తెలిపారు. ఇందులో కొన్ని క్యాటగిరీలకు పర్మినెంట్ ఉద్యోగుల బేసిక్ కన్నా తక్కువ చెల్లిస్తున్నారని తెలిపారు. మిగిలిన దాదాపు 7 వేల మందికి కనీస బేసిక్ కాకుండా అతితక్కువ వేతనాలు చెల్లిస్తున్నారనీ, వీరందరికీ కనీస వేతనం, డీఏ, హెచ్ఆర్ఏ తదితర అలవెన్సులు నిర్ణయించి అమలు చేయాలని కోరారు.

ప్రభుత్వ పీఆర్సీ ప్రకారం కనీస వేతనాలు అమలు కాకుండా తక్కువ వేతనాలు పొందుతున్న క్యాడర్లలో అర్బన్ హెల్త్ సెంటర్లలో పని చేస్తున్న పారామెడికల్ సిబ్బంది, అకౌంటెంట్స్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు, పబ్లిక్ హెల్త్ మేనేజర్ (కమ్యూనిటీ ఆర్గనైజర్లు), సపోర్టింగ్ స్టాఫ్‌లోని మెడికల్ అసిస్టెంట్లు, వాచ్‌మెన్, స్వీపర్లు, బస్తీ దవాఖానాల్లో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు, సపోర్టింగ్ స్టాఫ్ తదితరులున్నారని తెలిపారు. వీరందరికి క్యాడర్ల వారీగా వైద్యారోగ్యశాఖలోని పర్మినెంట్ ఉద్యోగుల బేసిక్, అలవెన్సులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి - సమాన వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

17 వేల మంది ఉద్యోగులను పర్మినెంట్ చేయాలనీ, 510 జీవో అమలు కాని క్యాడర్లకు బేసిక్, డీఏ, హెచ్ఆర్ఏ తదితరాలను కలిపి గ్రాస్ శాలరీ నిర్ణయించాలనీ, హెచ్ఆర్ పాలసీని రూపొందించాలని డిమాండ్ చేశారు. మెడికల్ ఇన్సూరెన్స్, యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ రాష్ట్ర నాయకులు ఎండీ సాదుల్లా, వందన, ఝాన్సీ వెంకటేష్, ఆనంద్ తదితరులున్నారు.

# తెలంగాణలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు

## దేశంలో జమిలి ఎన్నికలు అసాధ్యం : మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్

**నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో**

తెలంగాణలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు అన్నారు. దేశంలో జమిలి ఎన్నికలు సాధ్యం కాదని చెప్పారు. ఒకవేళ కేంద్రంతో పాటు, బీజేపీ అధికారం లో ఉన్న 15 రాష్ట్రాల్లో ముందస్తుకు పోయినా... దాదాపు 19 రాష్ట్రాల్లో మాత్రమే ఎన్నికలు జరుగుతాయ న్నారు. మంగళవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడి యాతో మాట్లాడారు. తాను జైలుకు వెళ్ళడానికి టీడీపీ, కాంగ్రెస్ లే కార ణంగానే జగన్ అని భావించారన్నా రు. అందుకే చంద్రబాబును జైలుకు పంపే ప్రయత్నం చేశారని పేర్కొన్నా రు. అయితే చంద్రబాబు ను జైలుకు పంపడం నెత్తి మీద పాలు పోసినట్టైందన్నారు. చంద్రబాబు పై పెట్టిన కేసు నిలవదని, రానున్న ఎన్నికల్లో టీడీపీ 151 స్థానాల్లో గెలవడం ఖాయమన్నారు.



## రైతు వ్యతిరేక ప్రభుత్వాలపై పోరు

- అస్సాం ఎస్ కె ఎం సమావేశంలో హన్నన్ మొల్లా

**నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో**

రైతు వ్యతిరేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరుకు సిద్ధం కావాలని ఎఐకెఎస్ నేత హన్నన్ మొల్లా పిలుపు ఇచ్చారు. కనీస మద్దతు ధర, రుణమాఫీ, పంటల బీమా వంటి సమస్యలు రైతులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మంగళవారం అస్సాంలోని గౌహతిలో ప్రగ్జ్యోతి కల్చరల్ ఆడిటోరియంలో రాష్ట్ర ఎస్ కె ఎం కన్వెన్షన్ జరిగింది. రాష్ట్రంలోని 10 రైతు సంఘాలు సంయుక్తంగా ఈ కన్వెన్షన్ ను నిర్వహించాయి. వెయ్యి మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు.

రాష్ట్రంలోనే అతిపెద్ద ఉమ్మడి కిసాన్ సదస్సు జరిగింది. 10 మంది సభ్యులతో అధ్యక్ష వర్గం ఏర్పాటు చేశారు. బాలేంద్ర సైకియా ప్రధాన తీర్మానం చేశారు. ఎస్ కె ఎం సెంటర్ తరపున హన్నన్ మొల్లా కీలక ప్రసంగం చేశారు. ఎఐకెఎస్ (అజయ్ కుమార్) నేత అతుల్ కుమార్ అంజన్, ఎఐకెఎం నేత సుదామ ప్రసాద్ తో పాటు వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ మద్దతు తెలిపారు. రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు హాజరై పోరాటానికి ఎస్ కె ఎం నిర్ణయాలను అస్సాంలో అమలుకు ఆమోదించారు.

## ఇమ్రాన్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

**ఇస్లామాబాద్:** పంజాబ్ ప్రావిన్స్‌లోని అటాక్ జైల్లో సిఫర్ కేసు విచారించడాన్ని సవాలు చేస్తూ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ వేసిన పిటిషన్‌పై తీర్పును పాక్ కోర్టు మంగళవారం రిజర్వ్ చేసుకుంది. తోషఖానా అవినీతి కేసులో దోషిగా నిర్ధారణ అయిన తర్వాత ఆగస్టు 5నుండి ఇమ్రాన్ జైల్లోనే వున్నారు. అయితే ఆయన జైలుశిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు ఆగస్టు 29న నిలుపుచేసింది. కానీ సిఫర్ కేసులో ఆయన ఇంకా జైల్లోనే వున్నారు. ఈ కేసులో రిమాండ్‌ను ప్రత్యేక కోర్టు సెప్టెంబరు 13వరకు పొడిగించింది. అధికార రహస్యాల చట్టాన్ని ఉల్లంఘించారంటూ ఇమ్రాన్‌పై అభియోగాలు నమోదయ్యాయి. అయితే సిఫర్ కేసు విచారణ జరుగుతున్న వేదికను మార్చడం వెనుక దురుద్దేశం వుందంటూ ఇమ్రాన్ తరపు న్యాయవాది ఆరోపించారు. ఇమ్రాన్‌ను జైల్లోనే వుంచాలనే తలంపుతోనే ఇలా విచారణా వేదికను మార్చినట్లు కనిపిస్తోందని అన్నారు. అధికార రహస్యాల చట్టం ఉల్లంఘన కింద నమోదైన కేసు విచారణ ప్రత్యేక కోర్టులో జరగాలని ఆయన చెప్పారు. ఏ చట్టం, నిబంధనల కింద ఇలా విచారణా వేదికను జైల్లోకి మార్చారో చెప్పాలని ఆయన కోరారు.

## 104 ఉద్యోగుల సమ్మె నోటీస్ సెప్టెంబర్ 25 తర్వాత ఎప్పుడైనా ...

- ఆరోగ్య,కుటుంబ సంక్షేమ కమిషనర్‌కు అందజేత :టీయుఎంహెచ్ఇయూ

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

104 ఎఫ్‌డీహెచ్ఎస్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ-సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఆ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదానాయక్, రాష్ట్ర కార్యదర్శులు వి.విజయవర్ధన్ రాజు, ఎండీ ఫసియొద్దీన్ నాయకత్వంలో ప్రతినిధులు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్, నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్‌కు సమ్మె నోటీస్ ను అందజేశారు. రాష్ట్రంలో 2008 నుంచి డీఎస్సీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పాయి ంట్ పద్ధతిలో నియమితులైన 1,350 మంది 104 ఉద్యోగులు నియ మితులై ప్రభుత్వాధీనంలోనే పని చేస్తున్నారని తెలిపారు. వీరిలో డ్రైవర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులు, సెక్యూరిటీ గార్డులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏఎన్ఎంలు గత 15 ఏండ్లుగా ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా, చాలీచాలని వేతనాలతో సేవలందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

2021 అక్టోబర్ 29 నుంచి వాహనాలను పూర్తిగా నిలిపేసిన ప్రభుత్వం వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆస్పత్రులు, టి.హబ్ సెంటర్లలో రీ-డిప్లై చేసిందని గుర్తుచేశారు. కరోనా మూడు వేవ్‌లలో వారు సేవలందించారని తెలిపారు. వారికి రెగ్యులరైజేషన్‌కు అర్హతలు ఉన్నప్పటికీ రెగ్యులర్ చేయడం లేదనీ, జీవో నెంబర్ 60 ప్రకారం ఉద్యోగులకు స్లాబ్‌ల పద్ధతిన వేతనాలు చెల్లించడంతో తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ప్రభుత్వాధీనంలోనే పని చేస్తున్నప్పటికీ ఏజెన్సీల ద్వారా చెల్లించడంతో సకాలంలో వేతనాలు అందడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 25 తర్వాత ఎప్పుడైనా సమ్మె చేస్తామని తెలిపారు. 104 ఎఫ్‌డీహెచ్ఎస్ ఉద్యోగులకు వేతనాలను చెల్లించడంలో ఏజెన్సీ విధానాన్ని రద్దు చేయాలనీ, ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా చెల్లించాలని, సమాన పనికి - సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులను క్రమబద్ధీక రించాలనీ, 104 ఏఎన్ఎంలను రెండో ఏఎన్ఎంలుగా గుర్తించి రెగ్యులర్ చేయాలనీ, ఉద్యోగులు ఇచ్చిన ఆప్షన్ ప్రకారం సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. హెల్త్ కార్డు లేదా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలనీ, 35 క్యాజువల్ లీవులు, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు అమలుచేయాలనీ, డేటా ఎంట్రీ ఆపరేటర్లను కంప్యూటర్ ఆపరేటర్లుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. సమ్మె నోటీస్ అందజేసిన వారిలో మహబూబ్ నగర్ జిల్లా నాయకులు సుభాష్ చందర్, వి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చిలీ విప్లవాన్ని కాలరాసి అర్ధశతాబ్దం

ప్రపంచ గమనం

చిలీలో అమెరికా దన్నుతో జనరల్ అగస్టో పినొచెట్ నాయకత్వంలో సైనిక తిరుగుబాటు జరిగి అర్ధ శతాబ్దం అయింది. 20వ శతాబ్దం ద్వితియార్ధంలో అత్యంత కిరాతకంగా పాలించిన ప్రభుత్వాలలో పినొచెట్ ప్రభుత్వం ఒకటి. 1973 సెప్టెంబర్ 11వతేదీనాడు చిలీ సైనిక దళాలకు చెందిన మూడు విభాగాలు, మిలిటరీ పోలీస్ దేశాన్ని తమ నియంత్రణలోకి తీసుకున్నామని, ప్రజలచేత ఎన్నుకోబడిన పాపులర్ యూనిటీ నాయకుడు, అధ్యక్షుడు సాల్వడార్ అల్లెండే నిరాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సైన్యం, వైమానిక దళం అధ్యక్ష భవనాన్ని ముట్టడించి యుద్ధ విమానాలతోను, ట్యాంకులతోను బాంబుల వర్షం కురిపించారు. రాజీనామా చేయటానికి నిరాకరించిన అల్లెండే ఆ ఘర్షణలో మరణించాడు. అదే రోజు సైన్యం వేలాదిమంది కార్మికులను, యువతీ యువకులను కాన్సెన్ట్రేషన్ క్యాంపులో కుక్కి, హింసించటం జరిగింది. అలా సైన్యం చేత హింసింపబడిన వారిలో అనేకమంది హత్యకు గురైయ్యారు. అలా హత్యకు గురైనవారిలో ప్రముఖ చిలియన్ ఉపాధ్యాయుడు, నాటకకర్త, కవి, గాయకుడు, మ్యూనిస్టు విక్టర్ లిడియో జరా మార్టినెజ్ కూడా ఉన్నాడు. మార్టినెజ్ 1973 సెప్టెంబర్ 16వ తేదీనాడు హత్యగావించబడ్డాడు. తన హత్యగావించబడటానికి ముందు ఫాసిజం ఇంత భయానకంగా ఉంటుందా అని ఆయన ఆశ్చర్యపోయాడు. అమెరికా గూఢచార సంస్థ సిఐఏ, అమెరికా మిలిటరీ ఇంటెల్లిజెన్స్ నిర్దేశంతో కార్మికుల, రైతుల, ఇతర ప్రజాస్వామిక శక్తులకు చెందిన సంస్థలన్నింటినీ నాశనం చేశారు. ప్రతిఘటించటానికి ఎటువంటి ఆయుధాలుగానీ, శిక్షణగానీ, రాజకీయ నాయకత్వం లేని నాయకులను, క్రియాశీలంగావున్న కార్మికులను హత్య చేశారు. పినొచెట్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కాలంలో 'చికాగో బోయ్స్' గా పిలువబడిన 'ఫ్రీ మార్కెట్' ఆర్థికవేత్త మిల్టన్ ఫ్రీడ్మన్ టీం ఆదేశాలను పాటించింది. చిలీలో అల్లెండే జాతీయం చేసిన రాగి పరిశ్రమను దాదాపు మూడింట రెండువంతులు అమ్మి వేయటం జరిగింది. అలానే ప్రభుత్వ నియంత్రణలోని బ్యాంకింగ్, టెలిఫోన్, మెటల్ వర్క్స్, ఇతర కంపెనీలను ప్రయివేటీకరించటం జరిగింది. కార్మికుల చేతుల్లోవున్న పరిశ్రమలను, భూములను ప్రయివేటు యజమానులకు స్వాధీనం చేశారు. నీటిని, పెన్షన్లను, ఆరోగ్య సంరక్షణను, విద్యను, రవాణాను, వసతులను, ఇతర రంగాలను ప్రయివేటీకరించటం జరిగింది. పన్నులను, నియంత్రణలను నామమాత్రంచేసి దేశాన్ని బహుళజాతి కంపెనీలకు, స్థానిక సంపన్న వర్గాలకు ఒక ఆట స్థలంగా మార్చారు.

పినొచెట్ నాయకత్వంలో చిలీలో ఫాసిస్టు టెర్రర్ రెండు దశాబ్దాలపాటు సాగింది. అనేక వేలమంది రాజకీయ ప్రత్యర్థులు హత్యకు గురికావటమో లేక అదృశ్యం అవటమే జరిగింది. 30000మందిని భయంకరంగా హింసించారు. చిలీలో జరిగిన సైనిక తిరుగుబాటు ప్రభావం యావత్ లాటిన్ అమెరికా పైన పడింది. అమెరికన్ సామ్రాజ్యవాదం దన్నుతో అనేక దేశాల్లో సైనిక తిరుగుబాట్లు జరిగాయి. 1964లో బ్రాజిల్‌లోను, 1971లోబొలీవియాలోను, 1973 లో ఉరుగ్వేలోను సైనికతిరుగుబాట్లు జరిగాయి. బ్రెజిల్ లోని సైనిక ప్రభుత్వాన్ని ఉపయోగించి అమెరికా చిలీలోని అల్లెండే ప్రభుత్వాన్ని కూలదోసింది. చిలీలో సైనిక తిరుగుబాటు తరువాత యావత్ దక్షిణ అమెరికా ఖండంలో ప్రతీఘాత విప్లవ శక్తులను సిఐఏ సమీకరించి అణచివేతలను, రాజకీయ హత్యలను కొనసాగేలా చేసింది. అదే క్రమంలో 1976లో అర్జంటీనాలో సైన్యం అధికారంలోకివచ్చి ఫాసిస్టు పాలన సాగించింది.

1973లో చిలీలో అమెరికా దన్నుతో ప్రజలచేత ఎన్నుకోబడిన ఒక ప్రభుత్వాన్ని సైనిక తిరుగుబాటు చేసి కూలదోయటం అనివార్యం ఎందుకు అయిందనే ప్రశ్న ప్రగతిశీల ప్రజానీకాన్ని ఎంతోకాలం వేధించింది. 1970లో ప్రగతిశీల శక్తుల కలయికతో అల్లెండే నాయకత్వంలో చిలీలో వామపక్ష ప్రభుత్వం ఏర్పడింది. చిలీలో పాత రాజ్య చట్రంలోనే విప్లవ ప్రక్రియ కొనసాగుతుందని అల్లెండే ప్రకటించాడు. చిలీలో సైనిక దళాలు, మిలిటరీ పోలీస్ 'యూనిఫాం లోవున్న ప్రజలు' అని, కార్మిక సంఘాలవలే వీరు కూడా 'విప్లవ ప్రక్రియకు గట్టి పునాది' అని కూడా ఆయన ప్రకటించాడు. కార్మికులను, ఇతర ప్రగతిశీల శక్తులను సాయుధం చేయకుండా అల్లెండే అనేక జాతీయాకరణలను, సంస్కరణలను చేశాడు. దానితో చిలీలోని బూర్జువా వర్గం అమెరికాతో కుమ్మక్కయి అల్లెండే ప్రభుత్వాన్ని కూలదోయటానికి, కార్మిక వర్గాన్ని అణచివేయటానికి ప్రణాళికలు రచించింది. 1973 జూన్‌లో సైన్యంలోని ఒక వర్గం అధ్యక్ష భవనంపైకి ట్యాంకులను పంపి తిరుగుబాటు చేయటానికి ప్రయత్నించి విఫలమైంది. దానితో అల్లెండే ప్రభుత్వం సైన్యానికి రాయితీలను ఇవ్వటం మొదలెట్టింది. పినొచెట్ ను సైన్యాధ్యక్షుడిని చేయటమే కాకుండా ఆయన్నుఅల్లెండే తన మంత్రివర్గంలోకి కూడా తీసుకున్నాడు. అలా అల్లెండే ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదం కుట్రపూరితంగా సైన్యాన్ని తిరుగుబాటుకు సన్నద్ధం చేస్తున్న స్థితిలో కూడా కార్మిక వర్గాన్ని, ఇతర ప్రగతిశీల శక్తులను సాయుధం చేయకపోవటం ఆత్మహత్యా సదృశంగా మారింది. ఒక విప్లవ పార్టీకి ప్రాతినిధ్యం వహించకపోవటం, నిశ్చయాత్మకమైన విప్లవ నాయకత్వం లేకపోవటంవల్లనే చిలీలో అల్లెండే ప్రభుత్వం ఓటమి పాలయింది. అయినప్పటికీ చిలీ ప్రజల అసమాన త్యాగాలు, వారు చిందించిన రక్తం ప్రపంచ వ్యాప్తంగా విప్లవకర శక్తులకు పాఠాలుగా మారి, వెలుగు దివ్వెలయ్యాయి.



# జర్నలిస్టుల రైల్వే పాస్ పునరుద్ధరణకు కృషి

- ఇండ్ల స్థలాల విషయంలోనూ సర్కారు సానుకూలం : హెచ్‌యూజే ప్రతినిధులతో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

జర్నలిస్టు రైల్వేపాసుల పునరుద్ధరణకు తనవంతు కృషి చేస్తానని చేవెళ్ళ ఎంపీ డాక్టర్ జి.రంజిత్‌రెడ్డి అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలోనూ, రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని వెల్లడించారు. మంగళవారం తన నివాసంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే) ప్రతినిధి బృందం ఆయన్ను కలిసింది. ఈ సందర్భంగా పలు అంశాలను వారు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. కొవిడ్ కాలం నుంచి జర్నలిస్టులకు రాయితీ పాసులను రైల్వేశాఖ ఆపేసిందనీ, ఇప్పటికీ పాస్‌లు పునరుద్ధరించలేదనీ వివరించారు. ఎంపి స్పందిస్తూ, పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర రైల్వేమంత్రి అశ్వనీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. పాత్రికేయుల రైల్వే పాసులు పునరుద్ధరించాలంటూ లేఖ కూడా రాస్తానని తెలిపారు. అన్ని జిల్లాల్లో జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్లస్థలాలు ఇస్తుందని,గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జర్నలిస్టులకూ ఇండ్ల స్థలాల విషయంలో సీఎం కేసీఆర్ సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఎంపీ కలిసిన వారిలో హెచ్‌యూజే ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్, ట్రెజరర్ బట్టిపాటి రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్లు సాగర్, వనపర్తి, బయ్యా దామోదర్, రమేష్ తదితరులు ఉన్నారు.

# మంత్రి సబితా ఇంద్రారెడ్డికి షాక్

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

మంత్రి సబితా ఇంద్రారెడ్డికి షాక్ తగిలింది. మహేశ్వరం మండల ఎంపీపీ రఘుమారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో హస్తం గూటికి చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇదిలా ఉండగా విజయభేరి సభ విజయవంతం చేయడం కోసం అసెంబ్లీ కోఆర్డినేటర్లను టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ నియమిచారు.

# మ్యానిఫెస్టోకు సూచనలు, సలహాలు ఇవ్వండి : దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక శాస్త్రీమైన మ్యానిఫెస్టోను రూపొందించబోతున్నదని టీపీసీసీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. అందుకు సూచనలు, సలహాలు ఇవ్వాలని ప్రజలను కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మ్యానిఫెస్టో కమిటీ సమావేశమైంది. అనంతరం మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. మ్యానిఫెస్టో ఏ విధంగా ఉండాలనే అంశంపై చర్చించినట్టు తెలిపారు. వాగ్దానాలకే పరిమితం కాకుండా మ్యానిఫెస్టో ఉండాలని భావిస్తున్నట్టు తెలిపారు. సోనియా ఇచ్చిన తెలంగాణలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని చెప్పారు. అది ప్రజల జీవితాల్లో మార్పు వచ్చేలా ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజలందరి ఆకాంక్షలమేరకు ఉంటుందని చెప్పారు.

# ఒకరు రమ్మంటున్నారు...ఇంకొకరు వద్దంటున్నారు

- మొన్న కృష్ణయాదవ్.. నేడు చికోటి ప్రవీణ్
- చేరికలపై బీజేపీ వింత పోకడ
- నేతల మధ్య ఆధిపత్య పోరే కారణం?





(ఫైల్)

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

చింత చచ్చినా పులుపు చావదన్నట్టుగా బీజేపీ గ్రాఫ్ పడిపోతున్నా ఆధిపత్య పోరు మాత్రం అట్లాగే కొనసాగుతున్నది. మొన్నటిదాకా బండి గ్రూపు వర్సెస్ ఈటల గ్రూపు అన్నట్టు ఉండగా..నేడు అది కాస్తా ఈటల వర్సెస్ కిషన్‌రెడ్డిగా మారింది. పార్టీలోకి ఒకరు రండి బాబూ..రండి అని ఆహ్వానిస్తుండగా..మరొకరు ఛల్‌ర బై ఛల్ అని అడ్డుపుల్ల వేస్తున్నారు. ఎన్నికల వేళ చేరికలకు అన్ని పార్టీలు మొగ్గుచూపుతుండగా బీజేపీ వచ్చిన వారికి వెనక్కి తిప్పిపంపుతున్నది. దీంతో ఆ పార్టీలో చేరాలనుకునే వారు కూడా ఈ వింత పరిస్థితిని చూసి వెనకడుగు వేస్తున్నారు. కృష్ణయాదవ్, చికోటి ప్రవీణ్ చేరుతారనే వార్తలే దీనికి ప్రత్యక్ష ఉదాహరణలు. ఈ విషయంలో పార్టీ అగ్రనేతల తీరుపై క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల మాజీ మంత్రి కృష్ణయాదవ్ బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపారు. ఈటల రాజేందర్ ఆయన చేరిక కోసం చాలా కసరత్తు చేశారు. ఆయన చేరిక కూడా దాదాపు ఫైనల్ అయిపోయింది. రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతారనే ప్రకటన కూడా వచ్చింది. ఇంతలోనే ఆయన చేరిక ఆగిపోయింది. ఆయన చేరికకు కిషన్‌రెడ్డినే అడ్డుపుల్ల వేశారనే ప్రచారం జోరుగా సాగుతున్నది. ఒకవేళ కృష్ణయాదవ్ పార్టీలో చేరితే ఆయన చేతుల్లో అంబర్‌పేట నియోజకవర్గాన్ని అప్పనంగా పెట్టాలి. ఇది కిషన్‌రెడ్డికి సుతారమూ ఇష్టం లేదని వినికిడి. ఆ నియోజకవర్గం నుంచి తానుగానీ, తన భార్యనుగానీ రంగంలోకి దింపాలని ఆయన భావించడమే దీనికి కారణం అని తెలుస్తున్నది. తాజాగా చికోటి ప్రవీణ్‌కుమార్ బీజేపీలో చేరేందుకు అన్ని సన్నాహాలు చేసుకున్నారు. పలు పత్రికల్లో ప్రకటనలు కూడా ఇచ్చుకున్నారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరబోతున్నారనే ప్రకటనా వెలువడింది. తన అనుచరగణంతో కర్మన్‌ఘాట్ నుంచి నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరకున్న చికోటి ప్రవీణ్‌కు వింత అనుభవం ఎదురైంది. పార్టీలో చేరేందుకు రమ్మని పిలిచిన లీడర్లు ఎవ్వరూ అందుబాటులో లేకపోవడంతో ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చేరిక కోసం ముందే డేట్లు ఫిక్స్ చేసిన సీనియర్ నేతలు ఎందుకు అందుబాటులో లేరని గుస్సా అయ్యారు. జాతీయ స్థాయి బీజేపీ నేతలతో చర్చించి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని చికోటి తెలిపారు. సీనియర్ నేతలు అందుబాటులో లేకపోవడంతో చేరికకు బ్రేక్ పడిందని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డికి సన్నిహితంగా ఉండే ఓ నేత ఈ చేరికకు అడ్డుపుల్ల వేశారని ప్రచారం జరుగుతున్నది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విషయంలోనూ ఇలాగే జరిగింది. ఈటల రాజేందర్ స్వయంగా ఆయన ఇంటికెళ్లి సంప్రదింపులు, బుజ్జగింపులు చేసి వచ్చారు. ఆయనా కాస్త మెత్తపడ్డారు. కానీ, ఇంతలోనే ఏం జరిగిందో ఏమోగానీ పార్టీ నుంచి సస్పెండ్ అయిన వ్యక్తి ఇంటికి ఎలా వెళ్తావు? అంటూ రాష్ట్ర, జాతీయ నాయకత్వాలు ఆయనపై గుస్సా అయ్యాయి. దీనంతటికీ కిషన్‌రెడ్డినే కారణమనే ప్రచారమూ అప్పట్లో జోరుగా సాగింది. మొత్తంగా ఇప్పుడు ఈటల వర్సెస్ కిషన్‌రెడ్డి అన్నట్టుగా పరిస్థితి తయారైందనీ, ఈ ఆధిపత్య పోరు ఎటువైపు దారితీస్తుందో అని పార్టీ శ్రేణులు ఆందోళనలో పడ్డాయి.

# విచ్చలవిడిగా తెలంగాణ ఫార్మసీ ఎన్నికల నామినేషన్ ఫారమ్స్..!

- రిటర్నింగ్ అధికారి సంతకం లేకండానే అందజేత
- ఎవరికి పడితే వారికి.. ఎన్ని అంటే అన్ని పంపిణీ
- ఫార్మసీ ఎన్నికలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ వివాదాలకు కేరాఫ్‌గా మారుతోంది. పది రోజుల కిందటి వరకు రిజిస్ట్రేషన్, రెన్యువల్‌కు చేతివాటం ప్రదర్శించిన కొందరు కౌన్సిల్ ఉద్యోగులు.. ఇప్పుడు కౌన్సిల్ ఎన్నికల నామినేషన్ పత్రాలను విచ్చలవిడిగా పంపిణీ చేస్తున్నారు. ఇలాంటి చర్యలు కౌన్సిల్ ఎన్నికలపై ఎఫెక్ట్ పడే ఛాన్స్ ఉంటుంది.

త్వరలో తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ కౌన్సిల్‌లో దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 55వేల మంది ఫార్మసిస్టులు రిజిస్ట్రేషన్ చేసుకుని ఉన్నారు. వీరంతా ఈ ఎన్నికల్లో వారి ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోనున్నారు. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడింది. ఈ నెల 4వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నామినేషన్ ఫారాలను జారీ చేశారు. కౌన్సిల్‌లో పని చేసే కొందరు ఉద్యోగులు ఒక్కో ఫార్మసిస్టుకు ఎన్ని ఫారాలు అడిగితే అన్ని ఇచ్చేస్తున్నారు. ఫారాలు అందజేసే సమయంలో వారు ఫార్మసిస్టులా..? కారా..? వారి రిజిస్ట్రేషన్, రెన్యువల్ అప్‌డేట్ అయ్యి ఉందా..? లేదా..? రిజిస్ట్రేషన్ నెంబర్ ఎంత..? అనే వివరాలను చెక్ చేయడం లేదు. బాగా తెలిసిన వారికైతే ఎన్ని అడిగితే అన్ని ఫారాలు ఇచ్చేస్తున్నారు. ఇక ఏమైనా తప్పుగా రాస్తే మరోటి ఇస్తామని చెబుతున్నారు. దాంతోపాటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంతకం లేకుండానే నామినేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్నారు.

**సమస్యలు ఎదురయ్యే అవకాశం**

తెలంగాణ ఫార్మసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఫార్మసిస్టులు ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. చివరి రోజు మంగళవారం మధ్యాహ్నం వరకు దాదాపు 170 మంది వరకు నామినేషన్ పత్రాలను రిజిస్ట్రార్‌కు అందజేశారు. కాగా ఇష్టానుసారంగా నామినేషన్ ఫారమ్స్ అందజేస్తే సమస్యలు ఎదురయ్యే అవకాశం లేకపోలేదు. ఉదాహరణకు మధు (పేరు మార్చాం) అనే వ్యక్తి తన పేరు మీద ఒక ఫారం తీసుకున్నాడు అనుకోండి. అతను తన పేరు, వివరాలు, రిజిస్ట్రేషన్ నెంబర్‌తో ఫారం నింపి అందజేస్తాడు. అపోనెంట్ క్యాండిడెట్ మధు (పేరు మార్చాం) పేరు మీద ఫారం తీసుకుని నింపి అందజేసే అకాశం లేకపోలేదు. ఇలా చేస్తే స్క్రూట్నీ సమయంలో ఇద్దరి ఫారాలు రిజెక్ట్ అవుతాయి. దీని వల్ల ఒరిజినల్ (మధు) ఫార్మసిస్టుకు అన్యాయం జరిగే ప్రమాదం ఉంది. స్క్రూట్నీలో తిరస్కరణకు అవకాశం కూడా ఉంటుంది. నామినేషన్ ఫారంను ఎవరైనా తప్పుగా నింపినా, లేక ఏదైనా లెటర్ కానీ, పేరు కానీ సరిగా నమోదు చేయకపోయినా రిటర్నింగ్ అధికారి సంతకం లేకపోవడంతో కౌన్సిల్‌లో పని చేసే ఉద్యోగుల సహాయంతో మరో ఫారం నింపి ఇచ్చే అవకాశం ఉంటుంది. రిటర్నింగ్ అధికారి సంతకం లేకపోవడం, ఫారం మీద నెంబర్ మెన్షన్ లేకపోవడం వల్ల డూబ్లికేట్‌గాళ్లు, అపోనెంట్ క్యాండిడెట్స్ మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడే ప్రమాదం కూడా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఫార్మసిస్టులు కోరుతున్నారు.

**నిబంధనలు పాటిస్తున్నాం**

**బి.యోగానందం, రిజిస్ట్రార్, తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్**

ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నాం. ఫారం సబ్‌మిట్ చేసిన తర్వాత పరిశీలన చేసి నెంబర్ వేస్తున్నాం. స్క్రూట్నీ మా పరిధిలో ఉండదు. సికింద్రాబాద్‌లోని ఆయుష్ కార్యాలయంలో జరుగుతుంది.

ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ఆ వ్యవహారాన్ని చూసుకుంటారు. నామినేషన్ల స్వీకరణ వరకు మాత్రమే కౌన్సిల్‌కు సంబంధం.


# జి 20 సదస్సు ప్రచార ఆర్భాటమే

- ప్రపంచ నేతగా చెప్పుకునేందుకు మోడీ తాపత్రయం
- సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట కార్యచరణ కరువు
- భారత్ ద్వారా దక్షిణ ధృవ దేశాలను కట్టడి చేసేందుకు అమెరికా కుట్ర : ఎస్‌వికె వెబినార్‌లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఆర్.అరుణ్ కుమార్



**హైదరాబాద్ :** దేశ రాజధాని ఢిల్లీలో రూ.4100 కోట్లు ఖర్చు చేసి అట్టహాసంగా నిర్వహించిన జి20 సదస్సు ప్రచార ఆర్భాటం తప్ప ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు చూపలేకపోయిందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఆర్ అరుణ్ కుమార్ అన్నారు. ప్రపంచ స్థాయి నాయకుడిగా ప్రధాని మోడీ తనకు తానుగా చెప్పుకునేలా జి20 సదస్సు ఏర్పాట్లు, నిర్వహణ ఉందని చెప్పారు. సదస్సుకు ఆతిథ్యం ఇచ్చిన ఢిల్లీలో అడుగడుగునా మోడీ కనిపిస్తున్నాడు..కానీ వాస్తవ పరిస్థితులను కనపడకుండా చేశారని విదేశీ మీడియాలో కథనాలు వచ్చాయని చెప్పారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'జి20 సమావేశం సాధించిందేమిటి..?' అంశంపై మంగళవారం నిర్వహించిన వెబినార్‌లో అరుణ్ కుమార్ మాట్లాడారు.

జి20 సదస్సు ఉమ్మడి ప్రకటనపై ప్రపంచ దేశాలు ఆశక్తిగా ఎదురుచూస్తున్న సందర్భంలో..ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన భారత ప్రధాని మోడీ తొలిరోజే అది ప్రకటించి సమావేశాన్ని నీరుకార్చారని అన్నారు. గతేడాది ఇండోనేషియాలో జరిగిన జి20 సదస్సు డిక్లరేషన్‌కు భిన్నంగా ఈసారి ప్రకటన రావడం వెనక అమెరికా ఒత్తిడి ఉందని చెప్పారు. ఉక్రెయిన్‌పై తీసుకున్న వైఖరిని సౌదీ అరేబియా, కెనడా,నెదర్లాండ్స్ జపాన్, అనేక దేశాలు తప్పుబట్టాయని గుర్తుచేశారు. ఉక్రెయిన్ బలహీనపడుతోందని తెలిసి ఆదేశానికి సహాయం చేసే దేశాల ప్రజల్లో కూడా అసహనం పెరుగుతోందనీ, అందుకనే ఆయా దేశాల్లో పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరుగుతున్నాయన్నారు.



ఇప్పటికిప్పుడు ఉక్రెయిన్ ఓటమిని అంగీకరిస్తే అమెరికా సామ్రాజ్యవాదానికి ముప్పు వాటిల్లుతుందనీ, అందులో నుంచి క్రమంగా బైట పడేందుకు ఆదేశం అన్వేషణ చేస్తోందన్నారు. ఉక్రెయిన్ విషయంలో పశ్చిమ దేశాల వైఖరిలో కూడా మార్పు వస్తుందన్నారు. రష్యా, చైనా దేశాల మిత్రత్వం బలంగా మారడంతో పాటు ఈరెండు దేశాలకు ప్రపంచ దేశాలు మద్దతుగా నిలబడటాన్ని అమెరికా జీర్ణించుకోలేకపోతుందని చెప్పారు. రష్యా యుద్ధం సాకుగా చూపి ఇతర దేశాలను తమ వైపు తిప్పుకోవాలనుకున్న అమెరికా పన్నాగం పారలేదన్నారు. అమెరికా మద్దతిచ్చే దేశాల సంఖ్య తగ్గుతోందని తెలిపారు. చైనాను కట్టడి చేసేందుకు తీసుకున్న విధానల పట్ల అమెరికాపై వ్యతిరేకత తీవ్రంగా పెరుగుతోందని వివరించారు.

రష్యా చైనా దేశాలు ప్రధాన భాగస్వామిగా ఏర్పడ్డ బ్రిక్స్.. ప్రదాన వాణిజ్య కూటమిగా అవతరించడం అమెరికాకు మింగుడుపడటం లేదన్నారు. దీన్ని కట్టడి చేసేలా ఢిల్లీ డిక్లరేషన్‌లో కొన్ని మార్పులు చేశారన్నారు. జి20 సదస్సు నిర్ణయాలను అమలు చేసేందుకు ప్రత్యేక యంత్రాగం లేదు కానీ బ్రిక్స్ నిర్ణయాలను అమలుచేసేందుకు ప్రత్యామ్నాయాలను సిద్ధం చేసిందని పేర్కొన్నారు. లైంగిక అసమానతలు తగ్గించాలి, అవినీతిని అరికట్టాలి, ప్రజా ఆరోగ్యం, మత విశ్వాసాలను కాపాడతాం, పర్యావరణ పరిరక్షణ వంటి పలు కీలక అంశాలపై డిక్లరేషన్ చేశారు కానీ వాటిని అమలు చేసే ఫోరమ్ లేకపోవడం ప్రధాన అవరోధంగా మారిందన్నారు. ఎస్‌వికె మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయ్‌కుమార్ వెబినార్‌ను సమన్వయం చేశారు.

ఆటలు

# ఇక రయ్ రయ్ లేదు?

## ఆతిథ్య అవకాశం కోల్పోయిన హైదరాబాద్

**నవతెలంగాణ-హైదరాబాద్**

ఫార్మాలా వన్ రేసు కిక్కును తెలుగు రేసింగ్ ప్రియులకు అందించిన హైదరాబాద్ ఈ ప్రీ.. మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి రావటం లేదు!. 2024 ఫార్ములా-ఈ రేసు షెడ్యూల్ విడుదలైనా.. అందులో హైదరాబాద్ ఈ ప్రీకి చోటు దక్కలేదు. హైదరాబాద్ ఈ రేసు కమర్షియల్‌గా కాసుల వర్షం కురిపించినా.. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగాల్సిన రేసు కష్టమేనని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. బెర్లిన్ వరుసగా పదో సీజన్‌లో ఈ రేసుకు ఆతిథ్యం ఇవ్వనుండగా.. ఫిబ్రవరి 10, 24న జరగాల్సిన రేసులపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఫార్ములా ఈ వర్గాలు తెలిపాయి.

**అందుకు చాలా కారణాలు!**

ప్రపంచవ్యాప్తంగా పది విశ్వ నగరాల్లో ఫార్ములా ఈ రేసు నిర్వహిస్తున్నారు. ఓవరాల్‌గా 17 రేసులు ఉంటాయి. రానున్న అక్టోబర్ 23-27న టెస్టు రన్‌తో మొదలు కానున్న ఫార్ములా-ఈ రేసు.. జనవరి 13న మెక్సికో సిటీలో తొలి రేసుతో షురూ కానుంది. సౌదీ అరేబియా జనవరి 26, 27న ఈ రేసుకు ఆతిథ్యం ఇవ్వనుండగా.. మూడో రేసుకు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వాలి. కానీ తాజాగా ప్రకటించిన షెడ్యూల్‌లో హైదరాబాద్ ఈ ప్రీకి చోటు దక్కలేదు. ' 2024 ఫార్ములా-ఈ రేసు హైదరాబాద్‌కు రావటం లేదు. ప్రస్తుతానికి, హైదరాబాద్‌లో రేసు లేదని చెప్పవచ్చు. ఈ ఏడాది భారత్‌లో ఫార్ములా-ఈ రేసు జరిగే అవకాశాలు అత్యంత స్వల్పం. హైదరాబాద్ రేసుకు షెడ్యూల్ చోటు దక్కపోవడానికి పలు కారణాలు ఉన్నాయి. ప్రత్యేకించి ఓ కారణం చూపలేం. ట్రాక్ పరంగా ఎటువంటి లోపాలు లేవు. హైదరాబాద్ స్ట్రీట్ సర్క్యూట్ ట్రాక్ అంతర్జాతీయ ప్రమాణాలను అందుకుంది. కానీ ఫార్ములా-ఈ వంటి మెగా ఈవెంట్ నిర్వహణకు ఎంతో అనుభవం, నిపుణత అవసరం. త్వరలోనే హైదరాబాద్ తిరిగి ఆతిథ్య హక్కులు దక్కించుకుంటుందని ఆశిస్తున్నాను. తొలి రేసును హైదరాబాద్ గొప్పగా నిర్వహించింది. కానీ నిలకడగా ప్రపంచ స్థాయి రేసులు నిర్వహించటం అతి పెద్ద సవాల్ అని భారత మోటార్ స్పోర్ట్స్ క్లబ్స్ సమాఖ్య (ఎఫ్ఎంఎస్‌సీఐ) ప్రతినిధి ఒకరు తెలిపారు.



ప్రాక్టీస్ రేసు ముంగిట ట్రాక్‌పైకి దూసుకొచ్చిన సాధారణ వాహనాలు (ఫైల్)



హైదరాబాద్ స్ట్రీట్ సర్క్యూట్ రేసు గొప్ప విజయం సాధించింది. కమర్షియల్‌గా నిర్వాహకులకు లాభాల పంట పండించింది. హైదరాబాద్ ట్రాక్‌పై అత్యుత్తమ టైమింగ్ సైతం నమోదైంది. కానీ నిర్వహణ పరంగా పలు లోపాలు సుస్పష్టం. తొలి రోజు రేసు ముంగిట.. రేసింగ్ ట్రాక్‌పైకి సాధారణ వాహనాలు అనూహ్యంగా దూసుకొచ్చాయి. దీంతో ప్రాక్టీస్ రేసు ఓ గంట ఆలస్యమైంది. ప్రేక్షకులకు పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణలో పలు సమస్యలను పట్టించుకోలేదు. అంతర్జాతీయ ఈవెంట్లలో అభిమానులకు అందించే సౌకర్యాలు, సదుపాయాలకు పెద్ద పీట వేస్తారు. కానీ హైదరాబాద్ ఈ రేసులో అది లోపించింది. ఇదిలా ఉండగా, ఈ ఏడాది సైతం ఫార్ములా-ఈ రేసుకు హైదరాబాద్ ఆతిథ్యం వహిస్తుందనే ఆశాభావం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సీఎస్ అరవింద్ కుమార్ అన్నారు. ' రానున్న అక్టోబర్‌లో అంతర్జాతీయ ఆటోమొబైల్ సమాఖ్య (ఎఫ్ఐఏ) సమావేశం కానుంది. ఆ సమావేశంలో హైదరాబాద్ ఈ రేసుపై సరైన నిర్ణయం తీసుకుంటారని' అరవింద్ కుమార్ అన్నారు.

# ఫైనల్లో భారత్!

- సూపర్4లో శ్రీలంకపై గెలుపు
- రాణించిన రోహిత్, కుల్దీప్ యాదవ్

**నవతెలంగాణ-కొలంబో**

ఆసియా కప్ ఫైనల్లోకి భారత్ ప్రవేశించింది!. సూపర్4లో వరుసగా పాకిస్థాన్, శ్రీలంకపై గెలుపొందిన టీమ్ ఇండియా.. మరో మ్యాచ్ ఉండగానే టైటిల్ పోరు బెర్త్ లాంఛనం చేసుకుంది. మంగళవారం జరిగిన భారత్, శ్రీలంక సూపర్ 4 స్వల్ప స్కోర్ల థ్రిల్లర్‌లో రోహిత్‌సేన 41 పరుగుల తేడాతో గెలుపొందింది. 214 పరుగుల ఛేదనలో శ్రీలంక 172 పరుగులకే కుప్పకూలింది. చివర్లో వెల్లాలాగే (42 నాటౌట్) పోరాడినా..లంకకు ఓటమి తప్పలేదు. స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ (4/43), రవీంద్ర జడేజా (2/33) సహా జశ్‌ప్రీత్ బుమ్రా (2/30) రాణించారు. అంతకుముందు, తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 49.1 ఓవర్లలోనే 213 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ రోహిత్ శర్మ (53, 48 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో మెరువగా..కెఎల్ రాహుల్ (39, 44 బంతుల్లో 2 ఫోర్లు), ఇషాన్ కిషన్ (33, 61 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) సమోచిత ఇన్నింగ్స్‌లతో రాణించారు. విరాట్ కోహ్లి (3), హార్దిక్ పాండ్య (5), రవీంద్ర జడేజా (4) నిరాశపరిచారు. శ్రీలంక స్పిన్నర్లు దునిత్ వెల్లాలాగే (5/40), చరిత్ అసలంక (4/18) తొమ్మిది వికెట్లతో భారత్ పతనాన్ని శాసించారు.

**రోహిత్ మెరిసినా.. :** టాస్ నెగ్గిన భారత్.. తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. సోమవారం పాకిస్థాన్‌కు కుప్పకూల్చిన బౌలర్లకు కాసింత విరామం అందించేందుకు రోహిత్ ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఓపెనర్లు రోహిత్ శర్మ (53), శుభ్‌మన్ గిల్ (19) గత మ్యాచ్ జోరు కొనసాగించారు. గిల్ ఆరంభంలో దూకుడుగా ఆడాడు.




దీంతో తొలి వికెట్‌కు ఓపెనర్లు 80 పరుగులు జోడించారు. పవర్‌ప్లే అనంతరం బంతి స్పిన్నర్లు అందుకోగా.. భారత ఇన్నింగ్స్ అక్కడ్నుంచి అనూహ్యంగా మారింది!. గిల్, విరాట్ కోహ్లి (3)లను అవుట్ చేసిన లెఫ్టార్మ్ స్పిన్నర్ దునిత్ వెల్లాలాగే.. టీమ్ ఇండియాను ఒత్తిడిలో పడేశాడు. వెల్లాలాగేకు చరిత అసలంక సైతం తోడవటంతో భారత బ్యాటర్ల పరుగుల వేట కష్టమైంది. వెల్లాలాగే ఐదు వికెట్లతో మెరవగా.. అసలంక నాలుగు వికెట్ల మాయజాలం ప్రదర్శించాడు. అర్ధ సెంచరీ అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మ నిష్క్రమించినా.. మిడిల్ ఆర్డర్‌లో ఇషాన్ కిషన్ (33), కెఎల్ రాహుల్ (39) ఆదుకున్నారు. లోయర్ ఆర్డర్‌లో అక్షర్ పటేల్ (26, 36 బంతుల్లో 1 సిక్స్) మెరుపులతో భారత్ 200 ప్లస్ పరుగులు సాధించింది.

# రొట్టె...పప్పు... ఇక అందని ద్రాక్షేనా ?

- మోడీ అనాలోచిత నిర్ణయాలతో అనర్థాలు
- అమ్మకు అన్నం పెట్టదు కానీ పిన్నమ్మకు బంగారు గాజులట
- అమెరికా రైతులపై వరాల జల్లులు
- స్వదేశీ రైతులకేమో మొండిచేయి





**న్యూఢిల్లీ :** పప్పులకు, మోడీ ప్రభుత్వానికి మధ్య విచిత్రమైన బంధం ఏదో ఉన్నట్లు కన్పిస్తోంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే పప్పుల ధరలకు సంబంధించిన ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది. మళ్లీ ఇప్పుడు...తొమ్మిది సంవత్సరాలు దాటిన తర్వాత మన దేశం మరోసారి పప్పులు, ఆహార ధరల ద్రవ్యోల్బణ సంక్షోభాన్ని ఎదుర్కోవడం అనివార్యంగా కన్పిస్తోంది. మార్కెట్లలో పప్పుల ధరలు ఇప్పటికే పెరిగిపోతున్నాయి. దీంతో వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించేందుకు సిద్ధపడుతున్నారు. తమ వద్ద ఉన్న పప్పుల నిల్వలను గోదాములకు తరలించి నిల్వ చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వమేమో 2015 నాటి సంక్షోభం తిరిగి పునరావృతం కాకుండా నివారించడానికి ఎగుమతి-దిగుమతులపై ఆంక్షలు విధించడం, కస్టమ్స్ సుంకాలు వంటి చర్యలకు సిద్ధపడుతోంది. ఎర్ర కందిపప్పు, కందిపప్పు, శనగపప్పు ధరలకు సంబంధించి ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఆదేశాలు సానుకూలతకు బదులుగా ప్రతికూల ఫలితాన్ని ఇవ్వడంతో ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది. గత వారం వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు లేఖలు రాసింది. స్టాకిస్టులు తమ వద్ద నిల్వ ఉన్న ఎర్ర కందిపప్పు, కందిపప్పు, శనగపప్పు వివరాలను ప్రభుత్వ పోర్టల్‌లో ప్రకటించేలా చూడాలని అందులో సూచించారు. ఇటీవలి కాలంలో కందిపప్పు ధరలు 25% పెరగడంతో ప్రభుత్వం దిగుమతులకు అనుమతి ఇచ్చింది. దిగుమతిదారులు సైతం తమ వద్ద ఉన్న పప్పుల నిల్వలను ప్రకటించాలంటూ ప్రభుత్వం మరో ఆదేశాన్ని జారీ చేసింది. దిగుమతులపై ఆంక్షలు సడలించడంతో అనేకమంది వ్యాపారులు విదేశాల నుండి పెద్ద ఎత్తున పప్పులు కొనుగోలు చేసి, నిల్వ చేయడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కొద్ది నెలల క్రితం ప్రభుత్వం పప్పులపై దిగుమతి సుంకాన్ని తగ్గించింది. అయితే దీనివల్ల వినియోగ దారులు కానీ, రైతులు కానీ ఏ మాత్రం ప్రయోజనం పొందలేదు. ఎందుకంటే దిగుమతిదారులు, విదేశీ వ్యాపారులు, బడా నిల్వదారులు అప్పటికే తమ గోదాముల్లో భారీగా నిల్వలు దింపేశారు. ప్రభుత్వ చర్యలు ప్రశంసనీయంగానే ఉన్నప్పటికీ అవి పప్పుల ధరల ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి సరిపోలేదు.

**బైడెన్ మెప్పు కోసం...**

జీ-20 సదస్సు నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను ప్రసన్నం చేసుకునేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కొన్ని పప్పులపై దిగుమతి సుంకాన్ని 20-30% వరకూ తగ్గించింది. మరే దేశానికీ ఈ వెసులుబాటు ఇవ్వలేదు. భారత్‌కు పప్పులు పెద్ద ఎత్తున సరఫరా చేస్తున్న దేశాలలో అమెరికా ఒకటి. కృత్రిమ కొరత కారణంగా నాసిరకం పప్పుల ఎగుమతులకు డిమాండ్ ఏర్పడడానికి ప్రభుత్వ చర్య దోహదపడింది. మరోవైపు బైడెన్‌తో సంబంధాలు బలపడ్డాయి. అమెరికా నుండి పప్పులతో పాటు ద్వితీయ శ్రేణి ఆయుధాలను పొందేందుకు మోడీకి అవకాశం లభించింది. దేశీయ ఉత్పత్తిదారుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి బైడెన్, మోడీ, కార్పొరేట్ సంస్థలకు లబ్ది చేకూర్చడమే దీని వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.

**ప్రభుత్వమే కారణం**

పరిస్థితి చేయిదాటి పోవడానికి కేంద్ర ప్రభుత్వమే కారణమని చెప్పక తప్పదు. ప్రచురణకు నోచుకోని ఆదాయపన్ను శాఖ నివేదిక ప్రకారం పప్పుల ధరలను పెంచేలా వ్యాపారులకు అవకాశం ఇచ్చింది ప్రభుత్వమే. పైగా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనికితోడు వ్యవసాయ చట్టాలలో భాగంగా నిత్యావసరాల చట్టాన్ని రద్దు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించింది. ఈ వ్యవహారంపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తనకు తానుగా విచారణ చేపట్టినప్పటికీ 'తగిన ఆధారాలు లభించలేద'న్న కారణంతో నిలిపివేసింది. ప్రభుత్వానికే చెందిన ఆదాయపన్ను శాఖేమో సర్కారును తప్పు పడితే, మరో సంస్థ సీసీఐ మాత్రం ఆధారాలు దొరకలేదని తప్పించుకుంది. ఒకే సమస్యపై అధ్యయనం చేసిన రెండు ప్రభుత్వ శాఖలు వేర్వేరు అభిప్రాయాలకు రావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. 2015లో పప్పుల ధరలను తారుమారు చేసి, అధిక లాభాలు గడించిన నిల్వదారులు, విదేశీ కార్పొరేషన్లపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు ఆ వ్యక్తులే చట్టాలలోని లోపాలను గమనించి, భారతీయుల ఆకలి కేకల నుండి లాభాలు దండుకునేందుకు కుటిల యత్నాలు చేస్తున్నారు.

**రైతుల మొర వినేదెవరు?**

పప్పులపై లాభదాయకమైన కనీస మద్దతు ధరను ప్రకటించాలని దేశంలోని రైతులు పదే పదే కోరుతున్నప్పటికీ ప్రభుత్వానికి చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా ఉంటోంది. చమురు గింజలు, పప్పులకు సంబంధించి బీజేపీ అనుబంధ భారతీయ కిసాన్ సంఘ్ సైతం పలుమార్లు ప్రభుత్వానికి లేఖలు రాసింది. అయినప్పటికీ ప్రభుత్వం మాత్రం అమెరికా రైతులకే ప్రాధాన్యత ఇస్తోంది. మోడీ ప్రభుత్వం మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పటి నుండీ పప్పుల దిగుమతులు పెరుగుతూనే ఉన్నాయి. అయినప్పటికీ దేశంలోని రైతుల గోడు వినే నాథుడే కరువయ్యాడు. ఇప్పటికే ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయికి చేరింది. ఊహించిన దాని కంటే ఆహార భద్రత మరింత ఆందోళన కలిగించే విషయంగా మారుతోంది. ఇప్పటికే కూరగాయల ధరలకు సంబంధించిన ద్రవ్యోల్బణం పెరగడంతో రైతులు, వినియోగదారులు ఆందోళనలో పడిపోయారు. ఇప్పుడు పప్పుల సరఫరా వ్యవహారాన్ని ప్రభుత్వం సరిగా నిర్వహించలేకపోతే, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయలేకపోతే ప్రజల ఆహారంలో ముఖ్య భాగమైన 'దాల్...రోటీ' అందని ద్రాక్షగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# ఆలయ నిర్మాణానికి రూ.25వేలు విరాళం



**నవతెలంగాణ- చైతన్యపురి**

మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్, ఎన్టీఆర్ నగర్ ఫేజ్ -2లోని నల్ల పోచమ్మ దేవాలయ నిర్మాణానికి రూ. 25,000 విలువ గల చెక్కును రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, హరి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటల పోటీల్లో గురుకుల విద్యార్థులు విజేతలు




**నవతెలంగాణ - నాగోల్**

జోనల్ స్థాయి కబడ్డీ, స్కూల్ గేమ్స్‌లో నాగోలు డివిజన్‌లోని ఆనంద నగర్‌లో ఉన్న తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థినులు విజేతలుగా నిలిచారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ వి.అరుణ మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఫెడరేషన్ వారు, ఎస్ఎస్‌కే కే ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్14 విభాగంలో కబడ్డీ ఆటల పోటీల్లో ప్రథమ బహుమతి, అండర్ 17 విభాగంలో ద్వితీయ బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థినులను పీఈటీ సల్మా, ప్రిన్సిపల్, పాఠశాల బృందం అభినందించారు.

# రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వెంటనే చేపట్టాలి

- కమిషనర్ రోనాల్డ్ రోస్



**నవతెలంగాణ - సిటీబ్యూరో**

నగరంలో రవాణా వ్యవస్థను మెరుగు పరచడానికి చేపట్టిన రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వెంటనే చేపట్టాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ రైల్వే అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఫలక్‌నుమా, శాస్త్రి పురం ఆర్.ఓ.బి, యాకుత్ పురలోని ఆర్.యు.బీ. రైల్వేకు సంభందించిన పనులు ఇంకా చేపట్టక పోవడం మూలంగా ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందనీ కమిషనర్ తెలిపారు. ఈ విషయంలో రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులు కోరారు. ఈ విషయం రైల్వే ఉన్నాధికారులతో తాను కూడా మాట్లాడుతానని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఫలక్‌నుమా, శాస్త్రి పురం ఆర్.ఓ.బీలను, మస్జీద్ కిరణం నుండి మూసీ రివర్ వరకు, మజీద్ అలీ మజీద్ నుండి వయా దూద్ బౌలి మీదుగా హుస్సేన్ అలాం వరకు టిప్పు సుల్తాన్ వజీర్ అలి మజీద్ నుండి పురాణ హవేలీ గేట్ వరకు శాస్త్రి పురం నుండి వయా వట్టేపల్లి మీదుగా ఫలక్‌నుమా బస్ డిపో వరకు చేపట్టనున్న రోడ్డు వెడల్పు పనులను ఎమ్మెల్సీ మహమ్మద్ అహ్మద్ తో కలిసి మంగళవారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ప్రాసెస్ లో ఉన్నందున మిగిలిన భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ వెంట ప్రాజెక్టు సి.ఇ దేవానంద్, ఎస్.సి రవీందర్ రాజు, సిసిపి రాజేంద్ర ప్రసాద్ నాయక్, కార్పొరేటర్లు సయ్యద్ సోహెల్ ఖాద్రీ, మహమ్మద్ వాసియోద్దిన్, ఎస్.ఆర్.డి.పి ప్రాజెక్ట్ ఇంజనీర్ లు తదితరులు పాల్గొన్నారు.

# షీ టీంతో మహిళలకు భద్రత, భరోసా




- ఎల్బీనగర్ షీ టీం ఇన్‌చార్జి నరసింహ

**నవతెలంగాణ- నాగోల్**

ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు..పాఠశాల, కళాశాలల్లో వేధింపులకు గురవుతున్న మహిళా ఉద్యోగులు, బాలికలకు షీ టీం భద్రత కల్పిస్తూ భరోసా ఇస్తుందని ఎల్బీనగర్ షీ టీం ఇన్‌చార్జి నరసింహ అన్నారు. నాగోలులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం ఇన్‌చార్జి నరసింహ ఆధ్వర్యంలో షీ టీం సభ్యులు మంగళవారం సైబర్ క్రైమ్ నేరాలు, మానవ అక్రమ రవాణాలు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలలపై వేధింపులు, లోన్ ఆప్, గుడ్, బాడ్ టచ్‌లపై ఎల్ఈడీ స్ర్కీన్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ మహిళలు, బాలికలు ఆకతాయిల నుండి వేధింపులకు గురి కాకుండా మద్దతుగా నిలుస్తూ భరోసా ఇస్తామన్నారు. మీ మీ ప్రాంతాలు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఎలాంటి అనుమానం కలిగిన వెంటనే 100కు డయల్ చేయాలని సూచించారు.

# పేదల సంక్షేమానికి రాష్ట్ర సర్కార్ పెద్దపీట : మంత్రి



**నవతెలంగాణ- బడంగ్ పేట్**

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసినట్టు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ రెవెన్యూ పరిధిలో ఉన్న హార్డ్ వేర్ పార్క్ సమస్యను పరిష్కరించాలని జేఏసీ చైర్మన్ రామేశ్వర్ రావు కోరారు. ఈ విషయమై జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో కన్వీనర్ దార సత్యంతో కలిసి ఆయన మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్స్ పంపిణీ చేయడం, అదే విధంగా సొంత ప్లాట్ ఉన్న లబ్దిదారులకు ఇంటి నిర్మాణం కోసం రూ.3లక్షల నిధులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న హార్డ్ వేర్ పార్కు సమస్యను పరిష్కారం చేసి, బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వైస్ చైర్మన్ కే.శ్రీరాం రెడ్డి, కళ్లెం చంద్రారెడ్డి, కుమార్ గౌడ్, ముద్దం వెంకట్ రెడ్డి, ఏల్బల దయాకర్ రెడ్డి, మర్రి తిరుపతి రెడ్డి, నవీన్ యాదవ్ తదతరులు ఉన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం)



**నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్**

పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ, తట్టిఅన్నారం గ్రామ రెవెన్యూ సర్వే నెం.127లోని ప్రభుత్వ భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలంటూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి నర్సింహ మాట్లాడుతూ తట్టిఅన్నారం గ్రామ రెవెన్యూ సర్వే నెం.127 లోని ప్రభుత్వ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ప్లాట్‌లు చేసి అక్రమంగా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. అక్రమాలకు గురైన భూమిని తక్షణమే సర్వే చేసి, హద్దు రాళ్ళను ఏర్పాటు చేసి, పరిరక్షించాలని తహసీల్దార్‌ను కోరారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ప్రభాకర్, శివకుమార్, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, నాయకులు సర్వయ్య, మునీందర్ రెడ్డి, శివ, రవి, మల్లయ్య పాల్గొన్నారు.

# ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి




- దక్షిణ, తూర్పు మండలం డీసీపీ రూపేష్

**నవతెలంగాణ - సంతోష్ నగర్**

గణేష్, మీలాద్ ఉన్ బీ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని దక్షిణ, తూర్పు మండలం డీసీపీ రూపేష్ అన్నారు. మలక్‌పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎలిట్టే ఫంక్షన్ హాల్లో సౌత్ ఈస్ట్ జోన్ పీస్ మండల కో ఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలు, మీలాద్ ఉన్ బీ పండుగలను ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. కమిటీ సభ్యులు హిందూ, ముస్లింలు అన్నదమ్ములుగా ఐక్యతతో ముందుండాలని కోరారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా.. సంబంధిత పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గణేష్ మండపం వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. అనంతరం డీసీపీ, అడిషనల్ డీసీపీ, ఆల్ జోన్ జనరల్ సెక్రెటరీ కిషన్ శర్మ, సౌత్ ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ ఖాజా ఘజిఉద్దీన్, జనరల్ సెక్రెటరీ సౌత్ ఈస్ట్ జోన్ ప్రమోద్ కుమార్, సంపత్ కుమార్, నారాయణరెడ్డి, ఎండీ ఆఫీస్ ముజాఫర్ హుస్సేన్, నారాయణరెడ్డిలకు కమిటీ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దుర్గా భవాని నగర్ ఉపాధ్యక్షుడు ఆకుతోట వెంకట్, మారుతి నగర్ అధ్యక్షుడు మణికొండ రమేష్ కుమార్, ఉపాధ్యక్షుడు సుధాకర్, అడ్వైజర్ రఘునందన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, నవీన్ కుమార్, రత్నమాచారి, పి.కుమార్, రమేష్ రెడ్డి, ఐఎస్ సదన్, మాదన్నపేట్, సంతోష్ నగర్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, ఎండి సలీం ఖజా, ఓల్డ్ మలక్ పేట్ రాజశేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మీడియా ఇంచార్జి జర్నలిస్ట్ సింగ్, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, డీఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నా కోసం కష్టపడండి.. మీ కోసం పనిచేస్తా

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి





**నవతెలంగాణ - మీర్ పేట్**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మూడు నెలలు నా కోసం కష్టపడండి.. మీ కోసం ఐదేళ్ల పనిచేస్తానని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలో మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌తో మన ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. ఈ నెల 16న పాలమూరు ప్రాజెక్ట్ ప్రారంభానికి పెద్ద ఎత్తున తరలివెళ్లాలని సూచించారు. వలసలు పోతున్న జిల్లాగా ఉన్న పాలమూరు నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో ముందుకు వెళుతుందన్నారు. కాళేశ్వరం లాగే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి, దక్షిణ తెలంగాణకు కృష్ణ జలాలు అందించబోతున్నట్లు చెప్పారు. వికారాబాద్ జిల్లాలోని 4 నియోజకవర్గాలు, చేవెళ్ల, షాద్ నగర్‌తో పాటు మహేశ్వరం, ఇబ్రహీం పట్నం నియోజకవర్గాలకు ఈ ప్రాజెక్ట్‌తో ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 17న కృష్ణా నది జలాలను తీసుకువచ్చి, జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న గ్రామ దేవతలు పాదాలు కడగాలని తెలిపారు. గ్రామ గ్రామన పండుగ వాతావరణంలో సంబరాలు, ర్యాలీలు నిర్వహించి.. పవిత్ర జలాలతో మన ప్రాంతాల్లో ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు.

దేశంలో ఎక్కడాలేని విధంగా కుల, మతాల కతీతంగా పేదలకు పారదర్శకంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయిస్తుంటే.. ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజల్లో కనుమరుగువుతామని అనవసర విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియా ద్వారా బీజేపీ వాళ్ళ ఫెక్ వాట్సాప్ యూనివర్సిటీ అబద్ధాల ప్రచారాన్ని సోషల్ మీడియా వాళ్ళతో పాటు ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. నియోజక వర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే కళ్లుండి చూడలేని, చేవులతో వినలేని నాయకులు.. పసలేని వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఒక లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యంగా మూడు నెలలు అహర్నిశలు పనిచేయాలని కార్యకర్తలు, నాయకులను కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్, రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, బేర బాలక్రిష్ణ, మీర్ పేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షుడు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## సీఎం కేసీఆర్‌తోనే
# ఆర్యవైశ్యులకు గుర్తింపు



- ఉప్పల శ్రీనివాస్ గుప్త

**నవతెలంగాణ- నాగోల్**

సీఎం కేసీఆర్ తోనే ఆర్యవైశ్యులకు గుర్తింపు, గౌరవం దక్కిందని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. హైదరాబాద్ లోని కర్మన్ ఘాట్ శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మంగళవారం వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి 102 ఏ రీజియన్ డి డివీఎస్ రీజియన్ కాన్ఫరెన్స్, వినయ విష్ణు సేవా మహెూత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాలకు చెందిన వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ టీం సభ్యుల ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమాలు, నిర్వహించిన సామాజిక సేవల ఫోటో గ్యాలరీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. ఆర్యవైశ్య కులానికి చెందిన వారిని గతంలో ఏ ముఖ్యమంత్రి పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ఆర్యవైశ్యులకు ఎంతో ప్రాముఖ్యతను ఇచ్చారని కొనియాడారు.ఆర్యవైశ్యులకు 75 ఏండ్ల చరిత్రలో జరగని న్యాయం.. ఈ 9 ఏండ్ల కాలంలో జరిగిందని అన్నారు. ముఖ్యంగా ఆర్యవైశ్యులకు నలుగురికి స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ పదవులు, 11 మందికి మున్సిపల్ చైర్మన్ పదవులు, ఒకరికి ఎమ్మెల్సీ, ఒకరికి ఎమ్మెల్యే పదవులు, రవీందర్ గుప్తాకు తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా కూడా అవకాశం దక్కిందని వివరించారు. ఈ కార్యక్రమంలో లివియన్‌ఎల్‌కోసిజి రీజియన్ చైర్ పర్సన్ వినయ సంతోష, రీజియన్ ఫస్ట్ పర్సన్ డి.విష్ణు, వాసవీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేరా మిట్టి.. మేరా దేశ్‌లో లక్ష్మణ్



**నవతెలంగాణ - నాగోల్**

మేరా మిట్టి.. మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగోలు డివిజన్‌లోని సాయినగర్‌లో బీజేపీ నాయకులు చేపట్టిన మట్టి సేకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన యోధులను స్మరించుకునేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. తొమ్మిదేండ్ల నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ ఖ్యాతి పొందిందని అన్నారు. అనంతరం నాగోల్ డివిజన్‌లో సేకరించిన మట్టిని అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి లక్ష్మణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ రవీందర్ గౌడ్, నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, గడ్డి అన్నారం కార్పొరేటర్ ప్రేమ్ చందర్ రెడ్డి, ఓబీసీ నాయకులు చింతల సురేంద్రనాథ్ యాదవ్, నాయకులు వినోద్ రెడ్డి, డప్పు రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డబుల్ ఇండ్లు
# ఇవ్వకపోతే ప్రతాపం చూపిస్తాం



**ఎరుకల సంఘం హెచ్చరిక**

**నవతెలంగాణ - హయత్‌నగర్**

ఎల్బీనగర్‌లో అర్హులైన ఎరుకల కులస్తులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వకపోతే..వచ్చే ఎన్నికల్లో తమ ప్రతాపం చూపిస్తామని ఎరుకల సంఘం అధ్యక్షుడు జగన్నాథం గంగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రెండు వారాలుగా డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం నాగోల్ డివిజన్ పరిధిలోని నాంచారమ్మ బస్తీలో గంగయ్య ఆధ్వర్యంలో నిరసన దీక్ష కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం ఎరుకల కుల వృత్తిలో ఉన్న వస్తువులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి యుతంగా నిరసన దీక్ష చేస్తుంటే ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. స్థానికులకు డబుల్ ఇండ్లు ఇచ్చే వరకూ తమ ఉద్యమం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాపమ్మ, అంజి, విజయ్, నాగమ్మ, కుమారి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుంగిన రోడ్డుకు మరమ్మతులు చేయాలి



- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**నవతెలంగాణ-హయత్ నగర్**

హయత్ నగర్‌లో కృంగిన రోడ్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హయత్ నగర్ నుంచి తొర్రూర్‌కు పోయే రహదారిపై మొన్న అర్ధరాత్రి పెద్ద గుంత ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కృంగిన రోడ్డు కింద కొన్ని వాటర్ పైప్ లైన్స్ ధ్వంసం అయ్యాయని అన్నారు. వెంటనే పైప్ లైన్ మరమ్మతులు చేపట్టాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. అలాగే కృంగిన రోడ్డు ప్రదేశంలో ఒక ఛాంబర్ నిర్మించాలని సూచించారు. పనులు వెంటనే ప్రారంభించి..రాకపోకలు సవ్యంగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజల ప్రాణాలకు శాపంగా మారిన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ : కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి**

ప్రజల ప్రాణాలకు రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థలు శాపంగా మారాయని కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అన్నారు. మొన్న రాత్రి హయత్ నగర్‌లో కృంగిన తొర్రూర్ పాత రోడ్‌ను మంగళవారం మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ సామ రంగా రెడ్డిలతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ నగరంలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల ప్రాణాల పట్ల కనీస బాధ్యత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడో నిర్మించిన ట్రంక్ లైన్ల మ్యాన్ హెూల్స్..జలమండలి అధికారుల నిర్లక్ష్యం వలన సంవత్సరానికి ఒకసారి కూడా మెయింటెనెన్స్ లేకపోవడంతో ఎక్కడో మ్యాన్ హెూల్స్ ధ్వంసమై మురుగు నీరు దిగువకు వెళ్లకుండా డివిజన్ లోని పద్మావతి కాలనీలో మ్యాన్ హెూల్స్ పొంగుతున్నాయని చెప్పారు. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులకు తెలిపినప్పటికీ సమస్యను పరిశీలించకుండా.. కేవలం నామమాత్రంగా మ్యాన్ హెూల్స్ శుభ్రం చేసి వెళ్లిపోయారని ఆరోపించారు. ఆ సమస్యను పరిశీలించి ఉంటే నేడు ఈ పరిస్థితి వచ్చేది కాదని ఆగ్రహం



వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, ప్రధాన కార్యదర్శులు సంఘీ అశోక్, గోవిందా చారి తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజా పోరాటాలలో కీలక పాత్ర ఎర్ర జెండాలదే'



**నవతెలంగాణ- అబ్దుల్లాపూర్ మెట్**

ప్రజా పోరాటాలలో ప్రధాన భూమిక పోషించిన చరిత్ర ఎర్ర జెండా పార్టీలదే అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్రా చారి, కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు అన్నారు. పెద్ద అంబర్ పేట మున్సిపల్ కుంట్లూర్‌లోని రావి నారాయణ రెడ్డి కాలనీలో మంగళవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరగని పోరాట చరిత్ర తెలంగాణ సాయుధ రైతాంగ ప్రజా పోరాటమని, మరో స్వాతంత్ర సంగ్రామం అని గుర్తు చేశారు. ఈ పోరాటంలో ప్రధాన భూమిక పోషించిన చరిత్ర ఎర్రజెండా పార్టీలదని, చరిత్రను వక్రీకరించి మతాల మధ్య జరిగిన పోరాటంగా మతోన్మాద పార్టీలు సృష్టిస్తే సహించబోమని హెచ్చరించారు. సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన ప్రధాన నాయకులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూమ్ మోహినుద్దీన్‌లు అని గుర్తుచేశారు. అందుకే మొదటగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామెడి శేఖర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బతి లక్ష్మణ్, ప్రజా నాట్య మండల జిల్లా కార్యదర్శి వేణుగోపాల చారి, సైదులు ముదిరాజ్, వట్టి నవనీత, నారాయణ రెడ్డి, సక్ర నాయక్, నారాయణ, నిరంజన్, భూక్యా కాంతి ఆవుల యాదగిరి, పొన్నాల శ్రీకాంత్, పెళ్లూరి రాఘవేంద్ర, మంద శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫతే నగర్ ఎస్టీపీని సందర్శించిన ఎండీ దానకిశోర్



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ఫతేనగర్ ఎస్టీపీ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఎండీ దానకిశోర్ అధికారులను ఆదేశించారు. జలమండలి ఎస్టీపీ ప్రాజెక్టులోని ప్యాకేజీ - 3లో భాగంగా నిర్మిస్తున్న ఈ ఎస్టీపీని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ నెలాఖరుకి పూర్తి చేసేందుకు అనుసరించాల్సిన విధానాలు, తీసుకోవాల్సిన చర్యలపై నిర్మాణ సంస్థల ఉన్నత స్థాయి ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ 133 ఎంఎల్డీల సామర్థ్యం కలిగిన ఎస్టీపీని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనులు పూర్తిచేయాలని సూచించారు. దీనికి సంబంధించిన సివిల్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, యంత్రాల బిగింపు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మరోవైపు అంతర్గత రహదారులు, సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. విద్యుత్తు సరఫరా కోసం ట్రాన్స్ ఫార్మర్, కేబులింగ్ పనుల్నీ తొందరగా పూర్తి చేయనున్నారన్నారు. సుందరీకరణ కోసం గార్డెనింగ్, ల్యాండ్ స్కేప్ పనులు చేపట్టాలన్నారు. పనులు జరిగే ప్రదేశంలో కార్మికుల రక్షణకు కచ్చితమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, ఎస్టీపీ సీజీఎం రఘు, జీఎం, ఇతర అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం చేపట్టాలని వినతి



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడలో నూతన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం కోసం కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు HMWSB వాటర్ వర్క్స్ DGM సతీష్ కుమార్‌ను మంగళవారం కలిశారు. డ్రయినేజీ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే బేతి శుభాష్‌రెడ్డి మంజూరు చేసిన ప్రొసిడింగ్ పత్రాన్ని ఆయకు అందజేశారు. పెండింగ్‌లోని అండర్ గ్రౌండ్ డ్రయినేజీ లైన్ పనులను విడతల వారీగా పూర్తి చేస్తామని సతీశ్‌కుమార్ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు. కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే, డీజీలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పనగట్ల చక్రపాణి, చిత్తుల కిషోర్, బాలనర్సింహా, బ్రహ్మాచారి, నర్సింగ్ రావు, గణేష్, చల్లా సూరి, రాజు, నాగరాజు, వినోద్ చారి,మణి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ భవానీ నగర్ కాలనీలో భూగర్భ డ్రయినేజీ మరమ్మత్తు పనులను కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట వాటర్ వర్క్స్ అధికారులు డీజీఎం సతీష్, మేనేజర్ సందీప్, స్థానిక కాలనీ వాసులు ఉన్నారు. నవతెలంగాణ-కాప్రా

## బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వేతనాలు చెల్లింపు



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో గణితం ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ ఆయా రత్నమ్మలకు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మంగళవారం జీతాలు చెల్లించారు. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్ ఉన్నారు.

## అంకితభావంతో పనిచేస్తేనే సంస్థ అభివృద్ధి



- ఆర్టీసీ సికింద్రాబాద్ డివిజనల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ బి.కృపాకర్‌రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

ఆర్టీసీ ఉద్యోగులు అంకితభావంతో పనిచేయటంతోనే సంస్థ అభివృద్ధి చెంది లాభాల బాటలోకి వచ్చిందని ఆర్టీసీ సికింద్రాబాద్ డివిజనల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ బి. కృపాకర్‌రెడ్డి తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో అధిక లాభాలు తీసుకువచ్చిన కండక్టర్లు, డ్రైవర్‌లకు ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ శ్యాంసన్ జోసెఫ్, ఘట్‌కేసర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కృష్ణంరాజు, డిపో మేనేజర్ కే.కవితలతో కలిసి ఆర్టీసీ ప్రగతి చక్ర అవార్డుతో పాటు క్యాష్ అవార్డును మంగళవారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఆర్టీసీ ఎండీగా సజ్జనార్ బాధ్యతలు చేపట్టిన నుంచి ఆర్టీసీ సంస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చి ఆక్యుపెన్సీ రేటు పెరిగిందన్నారు. దీంతో సంస్థ ఆదాయాన్ని పెంచడంతోపాటు ప్రయాణికులకు వినూత్న సేవలు అందించేందుకు చేసిన కృషి ఫలించిందన్నారు. చెంగిచెర్ల డిపోలో అధిక ఆదాయాన్ని తీసుకురావటంలో డిపో మేనేజర్ కవిత, సిబ్బంది, ఉద్యోగులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. రాచకొండ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ శ్యాంసన్ జోసెఫ్ మాట్లాడుతూ అన్ని సంస్థలలోకెల్లా ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్‌లు మెలకువలతో ప్రమాద రహితంగా విధులు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కృష్ణంరాజు, చెంగిచెర్ల డిపో మేనేజర్ కే.కవిత, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనంద రావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్), సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిండెంట్ (పర్సనల్) సత్యన్, డిప్యూటీ సూపరిండెంట్ (ఫైనాన్స్) అశోక్‌కుమార్, సూపర్ వైజర్లు, సిబ్బంది, ఉద్యోగులు ఉన్నారు.


## బస్తీ సమస్యలపై రాగిడి లక్ష్మారెడ్డి పర్యటన



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ గాంధీనగర్ బస్తీలోని సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకర్గ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి మంగళవారం పర్యటించారు. బస్తీలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. గాంధీనగరస్‌లో అధ్వానంగా మారిన డ్రయినేజీ, రోడ్లు, మంచినీటి సరఫరా లాంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గాంధీ నగర్ వాసులు రాగిడి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను వారు హెచ్చరించారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీసెల్ చైర్మెన్ పత్తికుమార్, సందీప్‌గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి వంజరి సంతోష్, రామలింగం, కిరణ్, సాయి, నవీన్, నవీన్ యాదవ్, సంజీవ నాయుడు, ఎన్. మల్లేష్, ప్రభాకర్, సుధాకర్, బాలకృష్ణ, విజయేందర్, ఎయిమ్స్ చైర్మెన్ షబ్బీర్ అలీ, మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి సాయిబాబా, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సాల్మన్ బాబు, ఉప్పల్ అసెంబ్లీ ఎస్సీసెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, పాల్గొన్నారు.

## ఏఎస్‌రావు నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొత్త అంజిరెడ్డి



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా భవానీ నగర్ కాలనీకి చెందిన కొత్త అంజిరెడ్డిని నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్, ఉప్పల్ బీ బ్లాక్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్‌లో పార్టీ పటిష్ఠతకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కొత్త అంజిరెడ్డిని రెండోసారి డివిజన్ అధ్యక్షుడిగా నియమించడంతో కాంగ్రెస్ నాయకులు పెద్ది శ్రీనివాస్ గుప్తా,సందీప్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడీలకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం



నవతెలంగాణ-ఘట్కేసర్- సిటీబ్యూరో

అంగన్వాడీలకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.మంగళవారం ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్స్ అండ్ వెల్పర్స్ జాయింట్ యాక్షన్ ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందన్నారు. ఎన్ని సమ్మెలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. మంత్రి మల్లారెడ్డి కార్మిక శాఖ మంత్రి అయ్యుండి అంగన్వాడీల సమస్యలు పట్టించుకోరా అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాల్లో అంగన్వాడీ ఉద్యోగులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో తెలుసుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఔషపూర్ సర్పంచ్ కావేరీ మచ్చేందర్‌రెడ్డి, ఎంపీటీసీ శోభా దామోదర్‌రెడ్డి, వార్డ్ మెంబర్ మల్లేష్, సినీ సర్టిఫికేషన్ నెంబర్ మైపాల్‌రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, సీఐటీయూ కార్యదర్శి సబిత, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం కృషి

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి
- మహిళల కోసం ప్రత్యేక క్లీనిక్‌లు
- జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-కీసర-సిటీబ్యూరో

మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. దమ్మాయిగూడలోని బస్తీ దవాఖానాలో జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్‌తో కలిసి ఆరోగ్య మహిళా క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..మహిళల ఆరోగ్యం కోసం సీఎం కేసీఆర్, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు 'ఆరోగ్య మహిళ' ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్నారు. ప్రత్యేక క్లీనిక్స్ ద్వారా ఇప్పటికే మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆరోగ్య సంరక్షణ కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 8వ తేదీన ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించిందన్నారు. ప్రతి మంగళవారం మహిళా వైద్య సిబ్బంది ఆరోగ్య మహిళా క్లినిక్‌లో మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలు చేస్తారని తెలిపారు. అయోడిన్ సమస్య, ఫోలిక్ యాసిడ్, ఐరన్‌లోపంతో పాటు, విటమిన్ బీ12, విటమిన్ డి పరీక్షలు చేసి మందులు అందజేస్తారని పేర్కొన్నారు. నెలసరి సమస్యలపై పరీక్షలు చేసి వైద్యం, సంతాన సమస్యలపై పరీక్షలు చేసి అవగాహన కలిగిస్తారని చెప్పారు. అవసరమైన వారికి అల్ట్రాసౌండ్ పరీక్షలు, సెక్స్ సంబంధిత అంటు వ్యాధుల పరీక్షలు చేసి అవగాహన కల్పించి వైద్యం చేస్తారని పేర్కొన్నారు. బరువు నియంత్రణ, యోగా, వ్యాయామం వంటి వాటిపై అవగాహన కలిగించి ఆరోగ్య రక్షణా చర్యలు సూచిస్తారని తెలిపారు. అనంతరం రాజీవ్ గృహ కల్ప కాలనీలో ఎస్‌పీసీ సంస్థ ద్వారా మహిళలకు 30 కుట్టు మిషన్లు ఉచితంగా మంత్రి మల్లారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో దమ్మాయిగూడ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజ మల్లయ్య, ఎస్‌పీసీ సంస్థ డైరెక్టర్ రాజిరెడ్డి, సత్యనారాయణ, కృష్టారెడ్డి, కీసర మండల వైద్యాధికారి డాక్టర్ సరిత, కౌన్సిలర్లు రామారం శ్రీహరి గౌడ్, నాను నాయక్, నాగయిపల్లి సుజాత, కొత్త హేమలత, మంగల్ పురి వెంకటేష్ , సంపన్ బోల్ స్వప్న, వసుపతి రమేష్ గౌడ్, మాదిరెడ్డి నరసింహారెడ్డి, మోర మౌనిక కో ఆప్షన్ సభ్యులు, షేక్ షాదుల్ , బి.ఆర్.ఎస్ నాయకులు వసుపతి శ్రీకాంత్ గౌడ్, మోర నరహరి రెడ్డి ,కొత్త శ్రీనివాస్ గౌడ్, కొత్త భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో.. ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-కాప్రా

హైదరాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. మంగళవారం కాప్రా సర్కిల్‌లో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో విద్యార్థులపై ర్యాగింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్య తీసుకోవాలన్నారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు గురవుతున్నామని అనేకసార్లు గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌కు తెలిపినా ర్యాగింగ్‌పై నిర్లక్ష్యం వహించడం సరికాదని మండిపడ్డారు. గతంలో వరంగల్ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్‌తో మృతి చెందిన ఘటన గుర్తు లేదా? అని ప్రశ్నించారు. ర్యాగింగ్‌పై పోలీసులు కఠినంగా వ్యవహరించాలన్నారు. చట్టాలు ఉన్నవారికి చుట్టాలుగా మారుతున్నాయని వాపోయారు. పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ర్యాగింగ్‌తో తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని పేర్కొన్నారు. యాంటీ ర్యాగింగ్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ర్యాగింగ్ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతి కళాశాలలో అవగాహనా సదస్సులు పెట్టాలన్నారు. కార్యక్రమంలో కాప్రా మండల అధ్యక్షుడు శ్యామ్, మండల కార్యదర్శి అరుణ్, ఉపాధ్యక్షులు నిఖిల్,అనిల్, రవి, సహాయకార్యదర్శి రాకేష్, బాలాజీ, కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి
- సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-కీసర

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మధుర నగర్ కాలనీలో మున్సిపల్ రూ.15 లక్షలతో వ్యయంతో చేపట్టే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాగారం మున్సిపాలిటీలో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్, బండారి మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్ చింతల సరిత రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బలరాం



నవతెలంగాణ-బోడుప్పల్

బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడిగా పీర్జాదిగూడ నగర పాలక సంస్థకు చెందిన కర్రె బలరాం నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర కార్మిక మంత్రి చామకూర మల్లారెడ్డి ఆయన నివాసంలో బలరాంకు నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించనందుకు ధన్యవాదాలు తెలిపారు. పదవీ రావడానికి సహకరించిన పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్యామల సాయిలు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా తెలంగాణే కేసీఆర్ అభిమతం

- మేయర్ మేకల కావ్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఆరోగ్య మహిళా తెలంగాణే సీఎం కేసీఆర్ అభిమతమని, బీఆర్ఎస్ హయాంలోనే పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందని మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కార్పొరేషన్‌లోని అంబేద్కర్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'ఆరోగ్యమహిళా' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మేయర్ కావ్య మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి మంగళవారం రోజున మహిళకు ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలతో పాటు మందులు అందజేస్తుందన్నారు. మహిళల భద్రత కోసం గతంలో ఏ ప్రభుత్వమూ పట్టించుకోలేదని పేర్కొన్నారు. కేసీఆర్ ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని తీసుకురావడంతో ప్రతి ఆడబిడ్డ సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఏకే మురుగేష్, నాగరాణివెంకటేష్ గౌడ్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్లు శుష్మ హరినాథ్, శైలేష్, ఆరోగ్య విస్తరణ అధికారి షౌకత్‌అలీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతి



నవతెలంగాణ-ఉప్పల్

అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఐద్వా ఆధ్వర్యంలో ఉప్పల్ ఏ ఎస్‌ఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా మేడ్చల్ జిల్లా కార్యదర్శి వినోద మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులలో చేర్పులు మార్పులు కార్యాలయంలోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రేషన్ కార్డులలో 18 నిత్యావసర సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఒక రేషన్ బియ్యం మాత్రమే సరఫరా చేస్తుందని తెలిపారు. మిగతా నిత్యావసర సరుకులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. సుగుణ ధనలక్ష్మి, సఫియా సుల్తానా, మంగ పాల్గొన్నారు.

## అభివృద్ధిలో కాలనీవాసులు భాగస్వామ్యం అభినందనీయం

- డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్



నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రగతి పనుల్లో కాలనీవాసుల భాగస్వామ్యం అభినందనీయమని, మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో జవహర్ నగర్ అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతుందని డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కార్పొరేషన్‌లోని 8వ డివిజన్ సాయిగణేష్ కాలనీలో కాలనీవాసుల సొంత నిధులు, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ సహకారంతో భూగర్భ డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..ప్రతి డివిజన్‌లో డ్రయినేజీ, సీసీరోడ్లతో అందమైన నగరంలా మారుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో శ్రీమన్నారాయణ, మల్లారెడ్డి, భాస్కర్, వసంత, భారతి, సుజాత, కాలనీవాసులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

- బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరు



నవతెలంగాణ-ఉప్పల్

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి అని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రామంతాపూర్ స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల గ్రాడ్యుయేషన్ ఫ్రెషర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. భవిష్యత్తులో మీకు అండగా ఉంటానని తెలిపారు. అనంతరం అనంతరం కళాశాల చైర్మెన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు. భవిష్యత్తులో విద్యార్థులకు అవసరమైన విద్య సేవలను అందించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సురేశ్ గౌడ్, ప్రిన్సిపాల్ విజయ లక్ష్మీ అబ్బాస్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు బీజేపీ చిరకాల ద్రోహి : ఎమ్మార్పీఎస్




నవతెలంగాణ-ఉప్పల్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని చెబుతూ ఆచరణలో మోసం చేస్తున్న బీజేపీ మాదిగలకు చిరకాల ద్రోహిగా మిగిలిపోతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఈనెల 18 జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదించాలని మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఉప్పల్‌లోని అంబేద్కర్ సర్కిల్‌లో నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ.. 'బీజేపీ మాటలు కోటలు దాటుతాయి, ఆచరణ మాత్రం అడుగు కూడా ముందుకు పడదు' అని అన్నారు. సాక్షాత్తు ప్రధానమంత్రి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చినా నెరవేర్చడం లేదన్నారు. బీజేపీ చరిత్రలో ఏదైనా ఒక అంశానికి 30 ఏళ్లుగా మద్దతుగా ఉన్నదంటే అది కేవలం వర్గీకరణకు మాత్రమే అన్నారు. 30ఏండ్లుగా మద్దతు పలికిన బీజేపీ అధికారంలోకి రాగానే వర్గీకరణను పట్టించుకోవడం లేదన్నారు. త్రిబుల్ తలాక్, 370 ఆర్టికల్ రద్దు, ఈబీసీ రిజర్వేషన్ బిల్లు, ఢిల్లీ పరిపాలన బిల్లు వంటి ఎన్నో అంశాల మీద పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించుకున్న బీజేపీ ఎస్సీ వర్గీకరణను మాత్రం విస్మరించిందన్నారు. వర్గీకరణ చేయకపోతే దక్షిణ భారతదేశంలో ఉన్న కోట్లాది మంది మాదిగలు బీజేపీకి శాశ్వతంగా దూరమవుతారన్నారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు తీసుకొచ్చి ఇచ్చిన మాటను బీజేపీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి యడవెల్లి యాదయ్య మాదిగ, సీనియర్ నాయకులు తోకట నరేష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బండారి సాయి, బంగిరిగాళ్ల నవీన్, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకుడు త్రినేత్ర , రోహిత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీఎం గ్రాండ్ హోటల్‌కు టైమ్స్ అవార్డు



నవతెలంగాణ-బోడుప్పల్

వినియోగదారుల మన్ననలతో అతికొద్ది కాలంలోనే అందరికీ చేరువైన ఎస్వీఎం గ్రాండ్ హోటల్ కు టైమ్స్ ఆఫ్ ఇండియా ఐకానిక్ అవార్డు రావడం ఆనందంగా ఉందని ఎస్వీఎం గ్రాండ్ హోటల్స్ చైర్మెన్ మేక వరప్రసాద్ అన్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా, టైమ్స్ హాస్పిటాలిటీ, ఆధ్వర్యంలో జరిగిన టైమ్స్ ఐకానిక్ అవార్డ్స్ కార్యక్రమంలో, బెస్ట్ 3 స్టార్ హోటల్స్ చైన్, ఐకానిక్ బాంక్వేట్, బాంక్వేట్ హాల్స్, అవార్డులను హోటల్ ఎస్వీఎం గ్రాండ్‌కు లభించాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ సినీనటి ఈషా రెబ్బ చేతుల మీదుగా ఈ అవార్డులు అందుకున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | సెప్టెంబర్ 13, 2023 | www.navatelangana.com

## శ్రీనివాసనగర్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ- నేరేడ్ మెట్

అల్వాల్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో మంగళవారం కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె, కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై డీసి శ్రీనివాసరెడ్డితో కలిసి చర్చించారు. ముఖ్యంగా డ్రయినేజీ అంతర్గత రోడ్లు, ముఖ్యంగా పార్క్ స్థలం పరి రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, హరినాథ్, సునీల్ రెడ్డి, సతీష్ కుమార్, మధు, ఏసీపీ సయుద్దిన్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు

## ఉపాధ్యాయులను సన్మానించిన కోలా వెంకటేష్



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న పలువురు ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా నార్త్ సిటీ ప్రిన్సిపల్ వెంకటేష్ ,కోల రవీందర్ , ప్రయివేటు పాఠశాలల మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, ప్రవీణ్ రెడ్డిలతో కలిసి మంగళవారం సన్మానించారు. సూరారం నార్త్ సిటీ స్కూల్ యజమాన్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు సూరారం విలేజ్ , సూరారం కాలనీ , దూలపల్లి, శివాలయం నగర్ ఉపాధ్యాయులకు ఈ సన్మానం జరిగింది.

# వినాయక నిమజ్జనం ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి
- భాగ్యనగర్ ఉత్సవ కమిటీ, అధికారులతో నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జనోత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని, ఈ విషయంలో అధికారులు సమన్వయంతో పకడ్బందీ ప్రణాళిక ప్రకారం వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, మల్కాజిగిరి డీసీపీ గిరిధర్, భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి జిల్లా వ్యాప్తంగా 17 చెరువులు ఉండగా అందులో గ్రేటర్ హైదరాబాద్ (జీహెచ్ఎంసీ) పరిధిలో 11 చెరువులు ఉన్నాయని, జీహెచ్ఎంసీ పరిధిలోకి రాని ఆరు చెరువులు ఉన్నట్టు తెలిపారు. వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవటంతోపాటు నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సైతం సిద్ధం చేసుకుని అందుకు అవసరమైన రూట్లలో రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారులు సర్టిఫై చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత ఉండేలా ఏర్పాట్లు చూడాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాల్లో గతంలో కంటే అధిక సంఖ్యలో గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని జిల్లా మత్స్య శాఖ అధికారికి అదనపు కలెక్టర్ సూచించారు. గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మెడికల్, లైటింగ్ వంటి సౌకర్యాలు ఉండేలా చూడాలని తెలిపారు. గణేష్ నవరాత్రులను ముగించి నిమజ్జనం చేసే సందర్భంలో అగ్ని మాపకశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. వినాయక నిమజ్జన స్థలాల వద్ద భారీ క్రేన్లు ఏర్పాటు చేయాలని, నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్‌శాఖ అధికారులు ఇప్పటి నుంచే అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రతి నిమజ్జన స్థలం వద్ద అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, పవర్ జేనరేటర్లను ముందు జాగ్రత్తగా అందుబాటులో ఉంచడంతో పాటు వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం చేసే ప్రదేశాల్లో అవసరం మేరకు వైద్య శిబిరాలను, ఫస్ట్ ఎయిడ్ కిట్లతో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో శానిటేషన్‌ను చూడాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా ఇప్పటి నుంచే అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేసి ప్రజలకు ఇబ్బందుల్లేకుండా పోలీసులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు పలు సమస్యలను అదనపు కలెక్టర్ దష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ఉత్సవాలను కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి ప్రశాంతంగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, మల్కాజిగిరి డీసీపీ గిరిధర్, భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు, తహశీల్దార్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఇంతటి వాడిని చేసిన గ్రామానికి..
# ఎంత చేసినా తక్కువే



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ - కూకట్ పల్లి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ మంగళవారం కూకట్‌పల్లి డివిజన్‌లోని కూకట్ పల్లి గ్రామం, యాదవ బస్తీ, కుమ్మరి బస్తీ మొదలగు ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు, ఈ సందర్భంగా తన సొంత నిధులతో విద్యార్థులకు బ్యాగ్ కిట్లు అందిస్తున్న నేపథ్యంలో కూకట్ పల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందించారు. కూకట్ పల్లిలో జరిగిన అభివద్ధి కి మహిళలు పెద్ద ఎత్తున నిరాజనాలు పలికారు. యాదవ బస్తీలో పొట్టేళ్ళు, దున్నలతో వారి సంప్రదాయాని కనుగుణంగా ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూకట్ పల్లి గ్రామం తనను ఇంతటి వాడిని చేసిందని.. ఈ గ్రామానికి ఎంత చేసినా తక్కువే అని అన్నారు. ఇప్పటికే కూకట్‌పల్లిలోని మౌలిక సదుపాయాలు కల్పించామని, భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులు ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**మూసాపేట్ లో కాంగ్రెస్ పార్టీకి షాక్**

మూసాపేట్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కర్క స్వామికర్క సాయి ప్రసాద్‌లు ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్‌ల సమక్షంలో బీఆర్ ఎస్ కండువా కప్పుకున్నారు. అభివృద్ధి, సంక్షేమంలో కేసీ ఆర్ ప్రభుత్వం అద్భుతంగా పని చేస్తుందని, దానికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్,జెల్ల రాము, పాతపల్లి కృష్ణ, జెల్ల సురేష్,బొమ్మర్తి మల్లేష్, పి.శివ శంకర్, బి.విజయ్, నరేష్, టింకు, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారామే ప్రథమ కర్తవ్యం



- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను తన నివాసం వద్ద కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఎమ్మెల్యేను కలిసిన దుండిగల్ పెద్దమ్మతల్లీ ఆలయం ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు..**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ గ్రామం పెద్దమ్మ తల్లీ ఆలయం ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మెన్ మన్నే రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను వారి నివాసం వద్ద కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ కుత్బులాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వివేకానంద్ పేరును ప్రకటించినందుకు ఘనంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు పెద్దమ్మ తల్లీ ఆలయానికి వెళ్లే మార్గంలో రోడ్డు సదుపాయం కల్పించి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వారి సమస్యకు వ్యయ ప్రణాళికలు సిద్ధంచేసి త్వరతగతిన పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముదిరాజ్ కమిటీ చైర్మెన్ పి.లక్ష్మణ్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ జి నాగ రాజు, వైస్ ప్రెసిడెంట్ యూ కష్ణ, సీ.ఎచ్ లక్ష్మణ్ ముదిరాజ్, పి సత్యనారాయణ, కె. నర్సింగ్ రావు, సీ.ఎచ్ మల్లేష్, డి.కష్ణ, డి.నాగరాజు, పి.బిక్షపతి, పి.మల్లేష్, ఆర్. జీతయ్య, ఎస్.వెంకటేష్, డి.వెంకటేష్, డి.మహేష్, టి.రాజు, పి.శ్రీశైలం, పండగ శ్రీశైలం, సి ఎచ్. సురేష్, పి.శివరాజ్, సి.జనార్ధన్, పి.ఆనందస్వామి, పి.వెంకటేష్, ఆలయ ముదిరాజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో రోడ్ల అభివద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతలు తప్పనిసరిగా పాటించాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలో భాగంగా అన్ని ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. మంగళవారం మస్జీద్ గల్లీలో రూ.18 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ జీహెచ్ఎంసీ ఏఈ రషీద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం స్థానిక ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు సహకారంతో ప్రతి కాలనీలో నాణ్యమైన రోడ్డు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్లను సాధ్యమైనంత త్వరగా మన్నికతో నిర్మించాలని కాంట్రాక్టర్‌కు కార్పొరేటర్ ఆదేశించారు. డివిజన్ పరిధిలో రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నయని రోడ్డు పనులకు స్థానికులు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా, నాయకులు బాలకృష్ణ, ఎం సుధాకర్ రెడ్డి, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ సోఫీ, స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెను ఉధృతం చేస్తాం

- సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు



నవతెలంగాణ -నేరేడ్‌మెట్

అంగన్ వాడి సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు హెచ్చరించారు. గత రెండు రోజులుగా మల్కాజిగిరి మండల కేంద్రం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద శాంతియుత నిరవధిక సమ్మె చేప డుతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా అంగన్ వాడి ఉద్యోగులు, టీచర్స్ , హెల్పర్స్ సమస్యలు తమ న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్నారని, నేటితో అంగన్ వాడిలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన గడువు ముగిసిందని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి వాగ్దానం, హామీలు ఇవ్వలేదని ఇదే పరిస్థితి కనుక కొనసాగితే రాబోయే కాలంలో సమ్మెను మరింత ఉధతం చేస్తామని తెలిపారు.

అంగన్ వాడిల నిరవధిక సమ్మెకు మద్దతుగా ఐద్వా మల్కాజిగిరి మండల కమిటీ తమ సంఘీ భావం తెలిపింది. ఈ సందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి పి. మంగ మాట్లాడుతూ అంగన్ వాడి టీచర్స్, హెల్పర్స్ న్యాయమైన డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలన్నారు. కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని, ఈఎస్ఐ , పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అవసరమైతే తాము ప్రత్యక్షంగా కార్యచరణ లోకి దిగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్స్ శోభా రాణి ,ఆశాలత, మీనాక్షి ,భాగ్యరేఖ, సరిత, పి.రేణుక , సంధ్య రాణి ,శాలిని ,ఆలియా , రేణుక , భాగ్యలక్ష్మి, రమ తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ వసంత పూరి కాలనీలో యుజీడీ, సీసీ రోడ్డు రూ. 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే పనులను మంగళవారం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఏఈ శ్రీకాంత్, వాటర్ వర్స్ మేనేజర్ వేణుగోపాల్ నాయుడు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీ కాంత్, డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి, నవీన్ యాదవ్, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు,శంకర్ రావు, నాగేష్, బ్రమ్మ య్య, నర్సింగ్ రావు, ఉపేందర్, కిషోర్, కాలనీ వాసులు ముత్తు శ్రీనివాస్,వెంకట స్వామి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా సమస్యలు పరిష్కారం : కార్పొరేటర్ జగన్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నెలకొని ఉన్న ప్రజా సమస్యలు దశల వారీగా పరిష్కరిస్తానని కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని మైసమ్మ నగర్, అంజయ్య నగర్ ప్రాంతాలలో ఆయా బస్తి ప్రజలతో కలిసి సమస్యలపై పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాజకీయాల కతీతంగా, సంక్షేమ సంఘాల, స్థానికుల సహాయ సహకారాలతో పరిష్కరించడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కోట్లాది రూపాయలు వెచ్చించి మౌలిక వసతులు కల్పిస్తూ గ్రేటర్ లోనే జగద్గిరి గుట్టను ఆదర్శ డివిజన్‌గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ పనులు పరిశీలన



నవతెలంగాణ-మల్కాజిగిరి

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని న్యూ వెంకటేశ్వర్ నగర్‌లో రూ. 30 లక్షల వ్యయంతో కొనసాగుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ దివ్యజ్యోతి, పార్టీ సీనియర్ నాయకులు, మేకల రాము యాదవ్, ఇన్‌స్పెక్టర్ నరేందర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వంశీ రామరాజు కళా సేవా రంగాలలో రాజు



నవతెలంగాణ-కల్చరల్

వంశీ సంస్థల అధినేత గా ఏభై ఏండ్లకు పైగా పలు సాంస్కృతిక కళా కార్యక్రమాలు నిర్వహించటం తో పాటు వే గ్నేశ అంగవికలుర అనాధ బాలల ఆశ్రమం స్థాపించి వారికి విద్యాబుద్ధులు నేర్పుతున్న వంశీ రామరాజు కళా సేవా రంగాల రాజు అని పలువురు ప్రముఖులు కొనియాడారు. శ్రీ త్యాగరాయ గాన సభలో వెగ్నేశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శైలజ సుంకరపల్లి నిర్వహణలో వంశీ రామరాజు 74 వ జన్మ దినం సందర్భంగా రామరాజు, డాక్టర్ తెన్నేటి సుధ దంపతులకు ఆదర్శ దంపతుల పురస్కారం ప్రదానం జరిగింది. పలువురు గాయనీ గాయకులు విదేశాలలో స్థిరపడిన రవి కొండబోలు, వేన్నం మురళి,ప్రసాద్ తోటకూర దర్శకుడు రేలంగి నరసింహారావు, నిర్మాత రామ సత్యనారాయణ సాంస్కృతిక సంస్థల ప్రముఖులు జాతీయ వాయిద్య కళా కారులు సంఘం అధ్యక్షుడు చిన్నారావు తదితరులు పాల్గొని రామరాజు దంపతులను జీవన సాఫల్య పురస్కారం తో సత్కరించారు

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ మండల కన్వీనర్ లింగస్వామి



నవతెలంగాణ-దుండిగల్

రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారి కుటుంబ స్థితి గతులు మారుస్తామని తెలిపిన సాక్షాత్తు ముఖ్యమంత్రి వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమయ్యారని, ఇప్పటికే పలుమార్లు అధికారులకు ప్రజా ప్రతినిధులకు తెలియపరిచినప్పటికీ శూన్యమని ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని లేనిచో పోరాటం మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ. దుండిగల్ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి అన్నారు. దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలోని మున్సిపల్ కార్మికుల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం సీఐటీయూ మండల కన్వీనర్ బూడిగే లింగస్వామి నేతృత్వంలో ఎమ్మెల్యే కె.పి వివేకానంద నివాసం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడేందుకు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా మున్సిపల్ కార్మికులు సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వారిని గుర్తించి పర్మినెంట్ చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో భాగంగా మున్సిపల్ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని కార్మికులందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్మికులకు వర్తింపజేయాలని.. ప్రమాదాల్లో మరణించిన మున్సిపల్ కార్మికులకు రూ. 25 లక్షల ఇన్సూరెన్స్, దహన సంస్కారాలకు రూ. 30 వేల ఇవ్వాలని కోరారు. వయసు మీరిన కార్మికులను తొలగిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్‌గా రూ. పది లక్షలు, వారసులు లేని వారికి 15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివారాలు, పండుగ సెలవులు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలన్నీ పరిష్కారిస్తానని తెలిపారు. తక్షణమే మున్సిపల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వివిధ అంశాలను చర్చించి కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తానని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులుసత్యం, నరసింహ, సురేందర్ , ఎల్లయ్య, పెంటేశ్, కాంతారావు, బిక్షపతి, మధు, సుశీల , అమృత, బాలమణి, వసంత, యాదమ్మ, శాంతి, స్వరూప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ సమస్యలపై ఏఐటియూసీ , సీఐటీయూ అధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు సందర్భంగా ఏఐటియూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ సిఐటియు జిల్లా నాయకులు వెంకటరాజ్యం మాట్లాడుతూ కార్మికుల జీతం వెయ్యి రూపాయలు పెంచుతము అని మేడే సాక్షిగా చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ ఐదు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఇంకా అమలు పరచడం లేదని అని గుర్తు చేశారు. వెంటనే వారికి ఏరియాస్ ఇవ్వలనీ డిమాండ్ చేశారు .అలాగే కార్మికులకు ప్రతి నెల జీతం 7వ తేదీ వరకు ఇవ్వవలసి ఉండగా ఆ జీతం వచ్చే వరకు నెల గడుస్తుంది అని అన్నారు. అలాగే ప్రతి కార్మికునికి కనీసం 3 నెలలకు ఒక సారి హెల్త్ చెకప్ చేయించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నాయకులు అశి. యాదయ్య, జితయ్య, నర్సమ్మ, బాగ్యమ్మ యాదమ్మ పుషమ్మా, లక్ష్మి, కృష్ణ, రాములు, నాగయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల పట్ల సర్కారు నిర్లక్ష్యం దుర్మార్గం

- సీఐటీయూ నగర కార్యదర్శి వెంకటేష్
- అంగన్‌వాడీ ఉద్యోగులతో ర్యాలీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమని సీఐటీయూ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎం. వెంకటేష్ విమర్శించారు. అంగన్‌వాడీ ఉద్యోగుల రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా హైదరాబాద్ జిల్లా అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం గోల్కొండ క్రాస్ రోడ్‌లో అంగన్‌వాడీ ఉద్యోగులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ అంగన్ వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రాడ్యూటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. వారి న్యాయమైన డిమాండ్ల కోసం చట్టబద్ధంగా సమ్మె చేస్తుంటే.. ప్రభుత్వం సమస్యలకు పరిష్కారం చూపకుండా అంగన్ వాడీలను భయభ్రాంత్రులకు గురిచేయడం సిగ్గుచేట న్నారు. వారిపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం జేఏసీతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు.అంగన్‌వాడీ యూనియన్ నగర నాయకులు టి. మహేందర్, ఈశ్వరి, నర్సమ్మ అనిత, వనిత, అనురాధ, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు వరాలు కురిపించిన మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మినీ అంగన్‌వాడీలను ప్రధాన అంగన్ వాడీలుగా మారుస్తూ ఉత్త ర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా మంగళవారం రాష్ట్ర గిరిజన స్త్రీశిక్ష సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్‌లోని శిశు సంక్షేమ శాఖ కార్యా లయంలో అంగన్‌వాడీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంగన్వాడీ టీచర్లతో మాట్లాడి వారికి హామీ ఇచ్చారు. అదేవిధంగా అంగన్వాడీ టీచర్లను వర్క ర్లకు రిటైర్మెంట్ వయసు 65 పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రూ.1లక్ష రూపాయలు, హెల్పర్‌లకు రూ.50 వేలతో పాటు ఆసరా పెన్షన్లకు కూడా అర్హత కలిగింగించినట్లు తెలిపారు.

## మర్రి లక్ష్మణ్‌రెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డికి ఆస్ట్రేలియా మంత్రి ఎ.న్వర్ ఏర్డోగాన్ ఘన సన్మానం చేశారు. మర్రి లక్ష్మణ్‌రెడ్డి విద్య, క్రీడా రంగానికి చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ సన్మానం చేసినట్టు ఆస్ట్రేలియా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, రామ్ కట్టెల, డైరెక్టర్ ఆఫ్ ఎక్సెల్ గ్లోబల్ సర్వీసెస్, ఆస్ట్రేలియా తెలుగు కమ్యూనిటీ ప్రతి నిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఆర్‌ఐటీ కాలేజీ సెక్రెటరీ మర్రి రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీనివాస రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మర్రి లక్ష్మణ్‌రెడ్డి క్రీడలు, విద్యా రంగానికి చేసిన ఎనలేని సేవలకు గుర్తింపుగా నేడు ఈ సన్మానం అందుకున్నారు అని తెలిపారు. ఇది తనకు ఎంతో ఆనందాన్ని కలిగిసుతఉందని చెప్పారు.

# ప్రజల ఆరోగ్యానికి పభుత్వం పెద్దపీట

- బస్తీ దవాఖానాలు ప్రారంభించిన మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్
- హాజరైన కంటోన్మెంట్ అభ్యర్థి లాస్య నందిత,
- బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాజశేఖర్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాసు



నవ తెలంగాణ-కంటోన్మెంట్

ప్రజల ఆరోగ్యానికి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత కార్పొరేషన్, చైర్మన్లుఎర్రోళ్ల శ్రీనివాస్, గజ్జల నగేష్‌లతో కలిసి బస్తీ దవాఖా నాలను ప్రారంభించారు. మొదటవార్డ్ సంజీవయ్య కాలనీలో బస్తీ దవాఖానను, ఏడో వార్డులోని తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన మహిళా ఆరోగ్య కేంద్రాన్ని, రెండోవార్డ్‌లోని చంద్రబాబునాయుడు నగర్‌లో బస్తీ దవాఖానా, అలాగే మూడో వార్డు అన్నా నగర్ యుపీహెచ్‌సీ కేంద్రం ఇలా పలు కాలనీల్లో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కంటోన్మెంట్‌లోని పలు సమస్యలపై దృష్టి సారించి బస్తీదావాఖనాలు ఏర్పాటు చేసినట్లు , స్థానికులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ రాష్ట్రంలో చేయలేని సంక్షేమ పథకాలను ప్రజల కోసం ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంటరీ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాజశేఖర్ రెడ్డి. మాజీ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

విద్యుత్ కార్మికుల సమస్యల సాధన కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి, జీటీఎస్ టెంపుల్ వద్ద గల టీఎస్ జెన్కో ప్రధాన కార్యాలయం వద్ద రిలేనిరాహార దీక్షను సోమ వారం ప్రారంభించినట్లు సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు రాపర్తి అశోక్, జే బసవరాజ్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కోశాధి కారి బసవరాజ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులు రాత్రి, పగలు పనిచేస్తూ కరెంటు స్తంభాలపైన పిట్టల్లా రాలిపోతున్న కూడా, 24 గంటల కరెంటు రాష్ట్రంలో ఈరోజు వస్తుందంటే విద్యుత్ కార్మికుల శ్రమ ఫలితమేనని, విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ అసమెన్ గ్యాంగ్, పీస్‌రేట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆర్టిజన్స్ అందరినీ అర్హతలు సర్వీసును బట్టే జేఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్, సబ్ ఇంజనీర్లుగా కన్వర్షన్స్ ఇవ్వాలని, విధి నిర్వహణలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ప్రతి 33/11 కెవి సబ్‌స్టేషన్‌లో నాలుగవ ఆపరేటర్, వాచ్‌మేన్‌ను నియమించాలని, ట్రాన్స్‌కో సీబీడీ ఎస్ఎంజీ కార్మికులకు గతంలో ఇచ్చిన గ్రేడ్‌వన్ జీతం ఇవ్వాలని, బిల్ కలెక్టర్స్ మీటర్ రీడర్స్ ఎస్‌పిఎంలకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలన్నారు. ట్రాన్స్‌కో, జెన్కో డిస్కంలో ఉన్న సెక్యూరిటీ గార్డులందరినీ ఆర్టిజన్‌గా గుర్తించి, జీవో నెంబర్ 21 గెజిట్ చేసి రూ.24000 చెల్లించాలని, అర్హులైన వారందరికీ ప్రమోషన్స్, 2011 ఏరియర్స్ ఇవ్వాలని వారు కోరారు. విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల పోరాడుతామని తెలిపారు.

సమస్యల పరిష్కరం కోసం ఈనెల 15వ తేదీన చలోహైదరాబాద్ పార్క్ కార్యక్రమం తలపెట్టినట్లు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వెంకన్న, జి.మహేష్, సీహెచ్.శ్రవణ్ కుమార్, జి.రవీంద్రబాబు, ఆర్ లింగన్న , బి.బీరయ్య, నవీన్ కుమార్, దేవేందర్ రెడ్డి, బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్ యాదవ్‌కు సన్మానం



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కూరగాయల కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ కు ఇటీవల మరోసారి అధ్యక్షుడిగా తలసాని శంకర్‌యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల్ గ్రామాల చెందిన రైతులు మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం మార్కెట్‌కు నూతనంగా వచ్చిన సెక్రెటరీ కార్యదర్శి కూడా ఈ సందర్భంగా రైతులు సన్మానించారు. ఈ మేరకు రైతులు వారి సమ స్యలపై కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షులకు, మార్కెట్ కార్యదర్శి ఒక వినతి పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. మార్కెట్లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని, లోకల్ కూరగాయలు పండే సమయంలో వాటిని దిగుమతి చేసుకోవాలని, బెంగళూరు నుంచి వచ్చే కూరగాయలను బంద్‌పెట్టి ఈ ఏరియాలో పండించిన కూర గాయాలను తీసుకోవాలని కోరారు. ఉదయం పూట ట్రాఫిక్ సమస్య ఉంటుందని వాటిని పరిష్కరించాలని, అలాగే మూత్రశాలల సమస్య కూడా పరిష్కరించాలని రైతులు ప్రతిని ధులకు వివరించారు. కార్యక్రమంలో రైతు భూపతి రడ్డి అధ్యక్షతన, కేశంపల్లి, మామిడిపల్లి, రుద్రారం, చిన్నవెల్లి గుండారం, దేవరాపల్లి ప్రాంతానికిచెందినరైతులు పాల్గొని సన్మానించారు.

## దుర్గామాత ఆలయ వార్షికోత్సవం



నవతెలంగాణ-కంటోన్మెంట్

భవానినగర్‌లోని శ్రీ దుర్గ భవాని అమ్మవారి ఆలయ 11వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్ పాల్గొన్నారు. ఆలయ అర్చ కులు, వీరేశంశర్మ పర్యవేక్షణలో గణపతిపూజ, పుణ్యాహవాచనం, నవగ్రహారా ధన, 108 కలిశాలతో అమ్మవారికి అష్టోత్తర కలశాభిశేకం, సహస్ర పుష్పార్చన, దేవి హెూమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి పూజలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

## బీసీ మేధావులు ఐక్యత కోసం పాటుపడాలి

### ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

బీసీలందరూ ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని దీని కొరకు బీసీ మేధావులు అందరూ ఐక్యంగా అవగాహన కల్పించే అవసరం ఎంతైనా ఉందని రాజకీయ విశ్లేషకులు, సామాజికవేత్త,బీసీ నేత ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హాజరైన యోగేంద్ర యాదవ్ మాట్లాడుతూ కులగణన సామాజికంగా, విద్యా పరంగా, ఆర్థికంగా అంతరాలు వెలుగులోకి వస్తాయన్నారు. 2010లోనే కుల గణనపై లోక్‌సభలో చర్చలు జరిగాయని, నాడు బీజేపీ దానికి మద్దతు పలికిందని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఓసీల లెక్కలు సైతం చేయాలన్నారు. యూపీ లాంటి రాష్ట్రంలో దళితులపై దూషణలు అగ్రవర్ణాలు అగ్రవర్ణాలు చేయడం లేదని, బీసీలే చేస్తున్నారని అన్నారు. ఎస్సీ నాయకత్వానికి బీసీలు మద్దతు పలికేందుకు ఎందుకు సిద్ధంగా లేరని, ఫలితంగా అగ్రవర్ణాలు రాజ్యాధికారం చేస్తున్నారని అన్నారు. బీసీలలోనే సరైన న్యాయకత్వం అవసరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల తదితర వెనుకబడిన వారు ఐక్యంగా ఉంటే లోక్సభలో 90 శాతం వారే ఉంటారని చెప్పారు.ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, పి. రామకృష్ణయ్య, కాటం నర్సింహా యాదవ్, సంగెం సూర్యారావు, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, షేక్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట: ఓయూ వీసీ



నవతెలంగాణ-ఓయు

ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా మరో తరగతి గదుల సముదాయం అందుబాటులోకి వచ్చిందని, డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆవరణలో రూ 7.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన తరగతి గదులు, సమావేశ గదులు సముదాయాన్ని రిజిస్ట్రార్ ఆచార్య పి.లక్ష్మీనారాయణతో కలిసి ఓయు వీసీ ప్రొ.రవిందర్‌లు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యాబోధనలో కొత్త ఒరవడులు, నూతన బోధనా పద్ధతులు, ఉపాధ్యాయశిక్షణ, పరిశోధన అత్యంత ముఖ్యమైనవని ఇందుకోసం మౌళికవసతుల అవసరం ఎంతో ఉందన్నారు. త్వరలోనే విద్యార్థుల వసతి గృహాలతో పాటు శతాబ్ది పైలాన్, పరిపాలనా భవనాలు అందుబా టులోకి వస్తాయని, నూతన భవనసముదాయం అందుబా టులోకి రావటం ఆనందంగా ఉందని, ఉపాధ్యాయ శిక్షణలో మరిన్ని మెరుగైన ఫలితాల దిశగా ఓయూ పనిచేస్తుందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి, సీనియర్ ఆచార్యులు టి. మృణాళిని అన్నారు. ప్రాథమిక, మాధ్యమిక బోధన పద్ధతులను మరింత ఆధునీకరించాలని, ఇందుకు అవసరమైన బోధనా పద్ధతులు, విద్యావిధానంపై విస్తృత పరిశోధనలు జరగాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్ ప్రొ. రవింద్రనాథ్, కె.మూర్తి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు, పరిశో ధకులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓయూలో రూ. 15 కోట్ల తో రెండు వసతి గృహాలు నిర్మాణం : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

టూరిజాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, త్వరలోనే ఉప్పల్ సమీపంలో నేషనల్ సైన్సు సెంటర్ ఏర్పాటు చేస్తామని హైదరాబాద్ సంగీత నాటక అకాడమీ ఏర్పాటు చేస్తున్నట్టు కేంద్ర సాంస్కృతిక పర్యటన శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి ఓయూ ఆర్ట్స్ కళాశాలకు కేంద్ర సాంస్కృతిక పర్యటక శాఖ రూ.12 కోట్లతో ఆర్ట్స్ కళాశాలకు ఏర్పాటు చేసిన డైనమిక్ లైట్ సిస్టాన్ని అయిన ప్రారంభించారు. ఓయూలో తన సొంత నిధులతో రూ.15 కోట్లతో ఒక గర్ల్స్, ఒక బోయెస్ వసతి గృహాలు నిర్మాణం చేస్తాను అని,హామీ ఇచ్చారు. వందేమాతరం నుండి తెలంగాణ ఉద్యమం వరకు ఓయూ ఆర్ట్స్ కళాశాల చరిత్రను ఈ లైట్ షో ద్వారా వివరిస్తూ దీని ఔన్నత్యాన్ని పెంపొందించనునట్లు చెప్పారు. హైదరాబాద్‌కు ఎవరు వచ్చిన ఓయూ ఆర్ట్స్ కళాశాల చూడాల్సిందేనని, ఈ లైట్ సిస్టమ్ ఓయూ కు ఎంతో పేరు ప్రఖ్యాతులు తెస్తోందన్నారు. చార్మినార్, గోల్కొండకు కూడా ఈ లైట్ సిస్టమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఓయు ఎంఎల్సిలు సురభి వాణి దేవి,ఎవియస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతరెడ్డి, ఓయూ వీసీ ప్రొ.రవీందర్, రిజిస్ట్రార్ ప్రో.లక్ష్మీ నారాయణ,మాజీ ఎమ్మెల్సీ రామచంద్రము అధ్యాపకులు విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అనంతరం ఉస్మానియాలో జరిగే లైటింగ్ ఓపెనింగ్ ప్రభుత్వ అధికారిక కార్యక్రమని, బీజేపీ ప్రోగ్రామ్ కాదని సదరు వ్యక్తులు బీజేపీ ఫ్లెక్సీలను ఉస్మానియా యూనివర్శిటీ బీఆర్ఎస్‌వి విద్యార్థి నాయకులు నాగేందర్‌రావు, బలెంల అవినాష్‌లు చించేశారు. అనంతరం వారిని పోలీసులు అరెస్టు చేశారు.

**ఓయూకు వచ్చే అర్హత లేదు**

ఓయూకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, రాకను నిరసిస్తూ రద్దు చేయాలని,ప్రొఫెసర్ రిక్రూట్మెంట్ చేయాలని ఆందోళన చేస్తున్న రీసెర్చ్ స్కాలర్ లనుఅరెస్ట్ చేసిన పోలీసులు అరెస్ట్ చేసి ఓయూ పిఎస్‌కు తరలించారు.



# రాజధాని లేని రాష్ట్రంగా మర్చావు : టీడీపీ నేతలు




నవతెలంగాణ-బంజారాహిల్స్

అక్రమ అరెస్టులతో అణిచివేతలు చేపట్టడం సాధ్యం కాదని టీడీపీ నాయకులు అరవింద్ యాదవ్, పుట్టా సుధాకర్‌యాదవ్ లు అన్నారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం తెలుగు యువ నాయ కులు తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి, టీటీడీ మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్, పుట్టా సేవాదళం అధ్యక్షులు జి,అరవింద్ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం దారుణ మన్నారు. అక్రమ అరెస్టులతో అణిచివేతలు చేపట్టడం సాధ్యం కాదని సీఎం జగన్ మోహన్ రెడ్డికి హితవు పలికారు. రాష్ట్రంలోని పాలన గడి తప్పిందన్నారు. విద్య, ఆరోగ్యం, నిరుద్యోగ్గపై చిత్తశుద్ధిని నిరూపించుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని, అక్రమాలు చేసి 16 నెలలు జైల్లో ఉండి ఎలాగైనా చంద్రబాబును జైల్లో పెట్టాలని చూడటం దుర్మార్గపు చర్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేర్వానంద రెడ్డి, అమర్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# పేద వర్గాలకు చేరిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు



### సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శికాంపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-ఓయూ

అట్టడుగు వర్గాల ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దళిత, బీసీ, మైనార్టీ బంధు వంటి పథకాలు నిజమైన పేద వర్గాల ప్రజలకు అందట్లేదని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. అడ్డగుట్టలోని శ్రామిక భవన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో వేలాదిమంది ఇండ్లు లేని నిరుపేద ప్రజలు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోగా తూతూ మంత్రంగా సర్వే చేసి కొద్దిమందికే కేటాయించి, మిగతా వారికి రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో దళిత, బీసీ, మైనార్టీ బంధు, డబల్ బెడ్ రూమ్ లు ఇప్పటివరకు ఎంతమందికి కేటాయించారని వాటి పూర్తి వివరాలు బహిర్గతపరచాలని డిమాండ్ చేశారు. పథకాల కేటాయింపులో స్పష్టమైన విధి విధానాలు లేకుండా పారదర్శకత పాటించకుండా పైరవికారులకు, టీఆర్ఎస్ నాయకులకే కేటాయిస్తున్నా రని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కొమరెల్లి బాబు, అడ్డగుట్ట తార్నాక కార్యదర్శులు పాకాల యాదగిరి,షేక్ లతీఫ్,రషీద్, శంకరయ్య, పాల్గొన్నారు.

# నోటరీ పత్రాల క్రమబద్దీకరణను ప్రజలు

### సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన పట్టణ ప్రాంత వ్యవసాయేతర భూముల రిజిస్టర్ కాని నోటరీ పత్రాల క్రమబద్దీకరణను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో 84 ప్రకారం దరఖాస్తుతో పాటు నోటరైజ్డ్ పత్రాలు, లింక్ పత్రాలు, ఆస్తిపన్ను, కరెంటు, నీళ్ల బిల్లు రసీదులుచ, ఇంకేదైనా వారి అధీనమునకు సంబంధించిన ఆధారాలు మీ-సేవ కేంద్రాల ద్వారా సమర్పించాలని తెలిపారు. 125 చదరపు గజాలకు ఎటువంటి స్టాంపు డ్యూటీ, అపరాధ రుసుము ఉండదని, 125 చదరపు గజాలకు మించిన స్థలాలకు దరఖాస్తు చేసిన తేదీ నాటికీ ఉన్న మార్కెట్ రేటు ప్రకారం స్టాంపు డ్యూటీ, అదనంగా 5 రూపాయల పెనాల్టీ విధించనున్నట్టు కలెక్టర్ పేర్కొన్నారు. దరఖాస్తులను అక్టోబర్ 31 వరకు సమర్పించాలని, లేనిచో తిరస్కరించను న్నట్టు చెప్పారు. 3వేల చదరపు గజాల లోపు స్థలం ఉన్న నోటరైజ్డ్ పత్రాలను మాత్రమే అంగీకరించనున్నట్టు తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖ ఈ పత్రాలను లింక్ డాకుమెంట్స్‌గా పరిగణిస్తుందని కలెక్టర్ తెలిపారు.

# మానికేశ్వర్ నగర్‌లో నోముల పాదయాత్ర



నవతెలంగాణ-ఓయు

ఈ నెల17న తుక్కుగూడాలో నిర్వహించనున్న కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు నోముల ప్రకాష్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలు, మల్లిఖార్జున ఖర్గే తదితర అగ్రనాయకులందరూ హాజరవుతారన్నార న్నారు. ఈ పాదయాత్రకు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి వెళ్లి ప్రజల ను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. పెద్ద ఎత్తున పాల్గొ న్న నాయకులు, కార్యకర్తలతో మానికేశ్వర్ నగర్ హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ప్రెసిడెంట్‌లు సురేష్ లాల్, జగ్గు, మనికేశ్వఈ నగర్ నాయకులు వేముల శ్రీనివాస్, లాజరస్, లింగయ్య, ఏసీ నర్సింహా పాల్గొన్నారు.

# భూ వివాదాలే... హత్యకు దారితీశాయి

- తన భూమిలో అడుగు పెడితే అంతు చూస్తానని బెదిరింపులు
- 6 కత్తులు, 5 సెల్‌ఫోన్లు, స్విఫ్ట్ కారు , రెండు బైకులు స్వాధీనం
- ఐదుగురు అరెస్ట్ ..రిమాండుకు తరలింపు
- కేసును చాకచక్యంగా చేధించిన మల్కాజిగిరి ఎస్ఓటీ, జవహర్ నగర్ పోలీసులు

నవతెలంగాణ-జవహర్‌నగర్

భూ వివాదాల విషయంలో రెండు వర్గాల మధ్య 2011 నుంచి ఘర్షణలు చోటుచేసుకుంటూ చివరకు ప్రాణాలు తీసిన ఘటన. జవహర్‌నగర్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ నెల 9న కారుతో ఢీకొట్టి, కత్తితో అతి దారుణంగా మెడ కోసిన ఘటన కలకలం రేపిన విషయం తెలిసింది. నిందితుల కోసం పోలీసులు 7ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు.జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ మల్కాజిగిరి ఎస్వోటీ ఇన్‌చార్జి డీసీపీ గిరిధర్ ఐపీఎస్ మీడియా సమవేశంలో వివరాలు వెల్లడించారు. జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని లక్ష్మినర్సింహాకాలనీలో మాజీ సైనికుడి వద్ద 10ఎకరాల స్థలాని పరమకుశం లక్ష్మణ్, శ్రీశైలం, మరో ఇద్దరు కలిసి తీసుకుని ప్లాట్లుగా చేసి విక్రయించారు. రెండు సంవత్సరాలు సజావుగా సాగిన భూ వివాదా లతో తగాదాలు చోటుచేసుకున్నాయి. ప్లాట్లలో గొడవల కారణంగా శ్రీశైలం కొడుకు చాట్ల వేణు భాగస్వామి అయిన పరమకుశం లక్ష్మణ్‌కు బెదిరింపులు చేస్తు అక్రమ కేసులు బనాయించాడు. పరమకుశం లక్ష్మణ్కు నా డబ్బులు పోయాయి... ప్లాట్లు పోయాయి అంటూ మదనపడేవాడు. భూమిలో కాలు పెడ తే చంపేస్తాని వేణు తీవ్రంగా బెదిరించాడు. దీంతో పరమకుశం లక్ష్మణ్ మరింత కక్ష పెంచుకొని వేణును అంతమొందిచాలని పథకం వేశాడు. 20 రోజుల నుంచి సుపారీ గ్యాంగ్తో మాట్లాడి వేణును చంపితే ఒక్కొకరికి 5లక్షలు, ప్లాట్లు ఇస్తానని అంగీకారం చేసుకున్నా డు. ఈ నెల 9న చాట్ల వేణు నోబుల్ స్కూల్ వద్ద సా యంత్రం బజ్జీలు తీసుకొని లక్ష్మినర్సింహస్వామికాలనీకి వెలుతుండగా లక్ష్మన్ కొడుకు పరమకుశం పవన్... వేణు కదలికలను గమనించి షిఫ్ట్ కరుతో బయలుదేరి చెన్నాపురం చెరువు వద్ద వేణు వెలుతున్న బైకు కారుతో ఢీకొట్టి, కత్తితో మెడను కోసి హత్య చేశారు. వేణు మరణించాడని నిర్ధారించుకున్న తర్వాత తండ్రి లక్ష్మణ్‌కు కొడుకు పవన్ ఫోన్ చేసి పరారయ్యారు. వేణును హత్య చేసేందుకు నిందితులు ఎర్రగడ్డలో 6కత్తులు, కరం పొడి కొన్నారు. హత్య కేసులో నిందితులైన పరమకుశం పవన్(26), పరమకుశం లక్ష్మణ్(54), శివరాత్రి సురేష్(23) అలియాస్ జంపు, గౌడి జగదీష్(26) అలియాస్ వికాస్, మల్లెబోయిన సాయికిరణ్(23)లను రాచకొండ డీసీపీ చౌహాన్ ఆదేశాల మేరకు ఎస్వోటీ, జవహర్ నగర్ పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టి నిందితులకు పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. కేసును చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నందుకు జవహర్ నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం, మల్కా జిగిరి ఎస్వోటీ సీఐ రాములు, ఎస్సైలు ఇద్రీస్ అలీ, అనిల్‌కుర్, అనిర్రెడ్డి, లక్ష్మణ్, ఎస్వోటీ ఇంఛార్జీ డీసీపీ గిరిధర్, కుషాయిగూడ ఏసీపీ వెంకట్రామిరెడ్డిలు అభినందించారు.



నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
బుధవారం | సెప్టెంబర్ 13, 2023 | www.navatelangana.com

## పంజాగుట్ట మెరిడియన్ బిర్యానీ సెంటర్ సీజ్

- ఐదుగురు అరెస్టు




**నవతెలంగాణ-బంజారాహిల్స్**

ఎక్స్‌ట్రా పెరుగు అడిగినందుకు హెూటల్ సిబ్బంది దాడి చేయడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సంచలనం రేపిన సంగతి తెలిసిందే. అయితే న్యాయస్థాం తుది తీర్పు వచ్చే వరకు ఈ బిర్యానీ సెంటర్ సీజ్ చేసినట్టు పంజాగుట్ట పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసుకుని సోమవారం ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు.

## విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



**నవతెలంగాణ-దుండిగల్**

దుండిగల్ మునిసిపాలిటీ డి.పోచంపల్లి 8వ వార్డులో మంగళవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ విగ్రహ ప్రతిష్టలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి దీవెనలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లపుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మునిసిపల్ జనరల్ సెక్రెటరీ కొల్తురు మల్లేష్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు క్రిష్ణ, లింగం గౌడ్, ఆనంద్, సాయి, రాజ్ కుమార్, ప్రశాంత్, రైలు, పవన్, శ్రీనివాస్, అశోక్, సురేందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 'విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'



**నవతెలంగాణ - ధూల్ పేట్**

విద్యుత్ కార్మికులు సమస్యల పరిష్కరించాలని సీఐటీయు నగర నాయకులు జి.విఠల్ సి.మల్లేష్ లు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి రిలే నిరాహర దీక్షలు రైతుబౌలి సబ్ స్టేషన్ వద్ద కార్మికులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ.. ఆర్టిజన్స్ కన్వెన్షన్ గోస రాష్ట్ర ప్రభుత్వం వినటానికి కూడా సిద్ధంగా లేదన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మాత్రం ఇటు విద్యుత్ శాఖ మంత్రి అటు ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడలేని విధంగా 23వేల మంది కాంటాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేశామని గొప్పలు చెప్పడం దారుణం అన్నారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో ఆన్మన్డ్ కార్మికులనే కొత్త వ్యవస్థ 2013 ఏడాదిలో పుట్టుకొచ్చిందన్నారు. సుమారు1690 మందితో ప్రారంభమైన ఈ రొటో వ్యవస్థ నేటికి 1535 మందికి చేరిందన్నారు. సుమారు 3500 మంది పీస్ రేట్ కార్మికులతో గత 20, 25 సంవత్సరాల నుంచి వెట్టి చాకిరి చేయించు కొంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. విద్యుత్ సంస్థ ఏ సంస్థలనైనా వేతనం ఒప్పందం జరిగితే వేతనాలు పెరుగుతాయని, యజమాన్యం ఎందుకు బాధ్యత తీసుకోలేదన్నారు. ఈ నిర్లక్ష్యానికి బలైంది 1600 మంది అన్ మెన్డ్ కార్మికులని, ఈ కార్మికుల ప్రాణాలను చాలా చులకన చేస్తున్నారన్నారు. 2013లో ప్రారంభమైన అన్ మెన్డ్ కార్మికుల వ్యవస్థ 2023 సం" వచ్చేసరికి సుమారు 56 మంది విద్యుత్ కార్మికులు ప్రమాదంలో ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. మరో 45 మంది వికలాం గులై పోయారని, కొంతమందికి చేతులు పోయాయని, కొంతమందికి నడలు విరిగిపో యాయని, చిన్న వయసులోనే మంచానికే పరిమి తమైన 20 ఏండ్ల రమేష్ ను చూడండని సూచించారు. కింది స్థాయి ఉద్యోగుల వేతనాలతో చెలగాటం ఆడుతున్న ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడం ఖాయమని హెచ్చరించారు. అందుకే ఈనెల 15వ తేదీన ఇందిరాపార్క్ వద్ద జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ యనైటెడ్ ఎలక్ట్రాసిటి ఎంప్లాయిస్ యూనియన్ మైదిపట్నం డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బేగంబజార్ డివిజన్ డీఈ కార్యాలయం ముందు..**

విద్యుత్ కార్మికులు సమస్యల పరిష్కరించాలని సీఐటీయు గోషామహల్ సీనియర్ నాయకులు పి నాగేశ్వర్, అధ్యక్షులు మున్నాలాల్ లు డిమాండ్ చేశారు. కార్మికులు సమస్యల పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా పిలుపుమేరకు రిలే నిరాహర



దీక్షలు తెలంగాణ స్టేట్ యనైటెడ్ ఎలక్ట్రాసిటి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బేగం బజార్ డివిజన్ డీఈ కార్యాలయం ముందు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ.. విద్యుత్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ యనైటెడ్ ఎలక్ట్రాసిటి ఎంప్లాయిస్ యూనియన్ బేగం బజార్ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి'



- ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నేతలు
- ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నేతల 'మహదీక్ష'

**నవతెలంగాణ-ధూల్ పేట**

కార్వాన్ నియోజకవర్గ పరిధిలోని జియాగూడ డివిజన్‌లో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నేతలు దీక్ష చేపట్టారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్దత కల్పించడానికి బీజేపీ నైతిక బాధ్యత వహించాలన్నారు. ఈనెల 18 నుంచి 22వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్దత కల్పించి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. మూడు దశాబ్దాల సుధీర్ఘమైన వర్గీకరణ పోరాటానికి బీజేపి న్యాయమైన ముగింపునివ్వాలని కోరారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని కోరారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కార్వాన్ నియోజకవర్గ ఇన్ చార్జి మిర్యాల నవీన్ కుమార్ మాదిగ కో ఇన్ చార్జి చంద్రమోహన్ మాదిగ అధ్యక్షతన 'మహాదీక్ష'ను చేపట్టగా ఈదీక్షకు ముఖ్య అతిథిగా ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ హైద్రాబాద్ జిల్లా ఇన్ చార్జి ఇనుముల నర్సయ్య మాదిగ హాజరై దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. ఈ దీక్షలో నేతలు, మన్యం, కంద్రు శ్రీనివాస్, గాజపాక, పోర్ల దాసు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి : సీఐ వెంకటేశ్వర్లు

**నవతెలంగాణ- నాగోల్**



త్వరలో జరిగే గణేష్ పండగ ఉత్సవాలను ప్రశాంతంగా శాంతియుతంగా జరుపుకోవాలని నాగోల్ సిఐ సి. వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం నాగోల్ డివిజన్‌లోని అనంతుల రామ్ రెడ్డి గార్డెన్‌లో నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా శాంతియుతంగా ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.



## సామాజిక రుగ్మతలపై సమర భేరి

- నందిని సిధారెడ్డి

**నవతెలంగాణ - కల్చరల్**

సామాజిక రుగ్మతల పై కవి మోగించిన సమర భేరి కష్టాలు కన్నీళ్లు లేని సమాజాన్ని కోరుకున్నారని తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడెమీ తొలి చైర్మెన్ నందిని సిధారెడ్డి అన్నారు. రవీంద్ర భారతి లోని సమావేశ మందిరం భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ రచయితల సంఘం నిర్వహణలో పెరంబూరు నారాయణ రావు రచించిన సమర భేరి కవిత సంపుటి ఆవిష్కరణ జరిగింది. ముఖ్య అతిథిగా నందిని సిధారెడ్డి పాల్గొని సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు. ఎనభై పై బడిన వయస్సు లోనూ నారాయణ రావు సామాజిక చింతనతో రచనలు చేయటం అపురూపం అన్నారు. ఓటమిని ఒప్పుకోని కవి ఆయన అని అభినందించారు.ప్రొఫెసర్ మసన చెన్నప్ప మాట్లాడుతూ అందరూ మెచ్చినదే సిద్ధాంతమని కవి కలం పట్టుకుంటే కులం మరచి పోవాలని నారాయణ రావు నమ్మా రని వివ రించారు.కందుకూరి శ్రీరాములు అధ్యక్షత వహించిన సభలో అమ్మంగి వేణు గోపాల్, దాస్యం సెనాధిపతి తదితరులు పాల్గొన్నారు



## సామాజిక శ్రేయస్సుకు ఉత్తమ సాహిత్యం అవసరం

**నవతెలంగాణ - కల్చరల్**

సామాజిక.శ్రేయస్సుకు ఉత్తమ సాహిత్యం అవసరమని దూర్ దర్శన్ విశ్రాంత సంచాలకుడు డాక్టర్ పాలకుర్తి.మధుసూదన రావు అన్నారు. జయ లక్ష్మీ అట్టి ఉత్తమ సాహితీవేత్త అని అభినందించారు. రవీంద్ర భారతి లోని సమావేశ మందిరంలో కళా పోషకుడు సారిపల్లి కొండలరావు సారథ్యంలో యువ కళా వాహిని నిర్వహణలో ఇటీవల సాహితీ శ్రీ అవార్డ్ అందుకున్న పిరాట్ల జయ లక్ష్మికి అభినందన సత్కారం జరిగింది.ముఖ్య అతిథిగా డాక్టర్ మధుసూదన రావు పాల్గొని జయలక్ష్మిని ప్రముఖ రచయిత్రి డాక్టర్ కె.వీ.కృష్ణ కుమారితో కలసి సత్కరించి మాట్లాడారు. జయ లక్ష్మి రామాయణం పై విశ్లేషణతో కూడిన పద్యాలను సామాన్యులను సైతం అర్థం చేసుకునేలా రాశారని వివరించారు. డాక్టర్ కృష్ణ కుమారి మాట్లాడుతూ సాహిత్య వ్యాసంగం తో పాటు ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత మిస్తూ మానవ సేవే మాధవ సేవ గా భావించి పలు సామజిక సేవాకార్యక్రమాలు చేస్తున్న జయలక్ష్మి ఆదర్శనీయురాలని కొని యడారు. యువ కళా వాహిని అధ్యక్షుడు లంక లక్ష్మి నారాయణ అధ్యక్షత వహించున వేదిక పై చిల్ల రాజశేఖర రెడ్డి, యస్.వీ రామా రావు భాగి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. పద్మశ్రీ గానం,వైష్ణవి నృత్యం ఆకట్టుకున్నాయి



## ఆలోచనలనలు రేకెత్తించే రెండు నాటికలు

**నవతెలంగాణ - కల్చరల్**

అభినయ నేషనల్ ఫెస్టివల్స్ లో బాగంగా రెండోరోజు ఆలోచనలు రేకెత్తించే రెండు నాటికలు ప్రదర్శించారు.ముందుగా సంబల్ పూర్ కళా కేంద్ర, శంబల్ పూర్ , ఒడిశా వారిచే బిపిన్ బిహారీ దాస్ రచించి దర్శకత్వం వహించిన శర్మంగ్ల హిందీ నాటకం ప్రదర్శిత మైంది.గ్రామీణ ప్రాంతాలలో దేవత ఒక వ్యక్తి పై అవహించటం నమ్మకంగా ఉంది. అలాంటి నమ్మకమే ఒక గ్రామంలో శర్మంగ్ల గ్రామ దేవత యువతి పై అవహించి దేశం లో వున్న అనైతిక వ్యవహారాలు, ప్రతీకారాలు, వరకట్న మరణాలు ఇటువంటి సామజిక రుగ్మతల పరిష్కారానికి అమ్మవారిగా ప్రజలకు బోధించు మార్పునకు మార్గం వేయటం ఇందులోని కధాంశం.కాగా రెండవ నాటిక ఆడారి సోమశేఖర్ రచించిన హక్కు తెలుగు నాటిక మంజునాథ దర్శ కత్వంలో అభినయ థియేటర్ ట్రస్ట్ రంగా రెడ్డి జిల్లా వారు ప్రదర్శించారు. డబ్బు కన్నా రక్త సంబంధము మిన్న ఆస్తుల కోసం విలువైన సోదరుల సోదరినిలు బంధం తెంచుకోవటం మంచిది కాదని సందేశం ఇచ్చే కధాంశం తో ఈ నాటిక సాగింది

**PUBLIC NOTICE**

GENERAL PUBLIC is hereby informed that M.SRI SHILPA D/o. Sri.M.GOPI KRISHNA, Resident of Plot No.161, House No. 8-2-293/82, Road No.72, Prashasan Nagar, Jubilee Hills, Hyderabad, Telangana-33, has represented that she has lost her Original Sale Deed document of below mentioned scheduled property i.e., registered Sale Deed No.1661/1999 dated 31.05.1999 registered at Shamirpet SRO, the same was purchase from (1) M.Jyothi Lakshmi, (2) M.Pushpa (3) M.B.Sudharshan., rep by their General Power Of Attorney Holder T.Sanjeev Reddy, If any person/s, institution etc. have any objection, claim, title over the below mentioned schedule property, they are hereby called upon to approach the undersigned with all documentary proof within 10 days from the date of this publication, in case no objections are received within the aforesaid time, it shall be presumed that there are no claimants and she is entitled to Sale, Gift, Transfer and assigned the said Property. Thereafter will not be entertained and will deemed void.

**SCHEDULE OF PROPERTY**

All that the piece and Parcel of the Agricultural Land admeasuring Ac.0-37 gts or 0.37 hectors, in Survey No.260, Situated at Village and Grampanchayat Adraspally Mandal, Ranga Reddy District Under SRO Shameerpet (Now Medchal Malkajgiri Dist. Mudachintalpally Mandal) and bounded by:
North : 20' Wide Road, East : Vendors Land,
South : land in Sy.No., West : Road.

**Chintham Kiran Kumar**
Advocate,
SRT-340,Satyanivas Apaetment,
Sanathnagar, Hyd-18
Cell.No. 96188 29249

**IN THE COURT OF THE 5 th JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD**
**O.S.No. 3367 of 2023**

Between:
Prakash Chand Parak& Another ...Plaintiffs
AND
All Concerned & Another ... Defendants

To,
All Concerned

Whereas the above named plaintiffs has instituted the above case to declare the plaintiffs herein as the legal heirs of late Sri.Mohan Lal Jain (Parak) and late.Smt.Parsi Devi Parak. Any person having any right, claim, title or interest of any nature whatsoever may appear in this court in person or by a pleader duly instructed on 15-09-2023 at 10.30 a.m. to answer the claim. Take notice that in default of the appearance on that day, the case will be heard and determined in absence.

**// By Order of the Court //**
**SURESH KUMAR BANG**
**SANCHIT KUMAR BANG**
**SHOBIT KUMAR BANG**
**ABHISHEK BALDWA**
**Advocates**
Unit No.C-405 & 406, 4 th Floor, UPASANA, Ahuja Estate, 4-1-970, Abids, Hyderabad
Ph.9246224332

**IN THE COURT OF THE 3 RD JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD**
**O.S.No. 3681 of 2023**

Between:
Smt.Sushila Chandak & Others .....Plaintiff
AND
All Concerned & Another .....Defendant

To,
All Concerned

Whereas the above named plaintiffs has instituted the above case to declare the plaintiffs herein as the legal heirs of Late Narsing Das Chandak. Any person having any right, claim, title or interest of any nature whatsoever may appear in this court in person or by a pleader duly instructed on 29-09-2023 at 10:30 a.m. to answer the claim. Take notice that in default of the appearance on that day, the case will be heard and determined in absence.

**//By Order of the Court//**
**SURESH KUMAR BANG**
**SANCHIT KUMAR BANG**
**SHOBIT KUMAR BANG**
**ABHISHEK BALDWA**
**Advocates**
Unit No.C-405 &406, 4 th Floor , Upasana, Ahuja Estate, 4-1-970, Abids, Hyderabad.
Ph.9246224332

**IN THE COURT OF THE III ADDL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY**
OS.No. 1562 Of 2022

Between:
Nayakwadi.Swarupa& Others ....Plaintiffs
And
Nayakwadi.Sattaiah& Others .....Defendants

To,
3. Smt. A. Swaroopa W/O Anjaiah D/O late Rangaiah, aged 50 years, Occ: Household, R/O H.No.499, Borampet village. Qutubullapur Mandal, Medchal District. ...Defendant No.3

Where as the above named Petitioners/Plaintiffs has filed an suit before the Hon'bleIN THE COURT OF THE III ADDL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY Vide O.S No. 1562 of 2022., you are here by directed to appear in the court in person or through advocate on 22th day of September 2023 at 10:30 A.M. to show cause against the suit. Take notice that in default of appearance on the above date the matter will be heard and determined Ex-parte.

**(By order the Court)**
M/S C. VINOD REDDY
G.BALAKRISHNA
P.CHANDU
Advocates,
Off:
D.No.101,
C.G.R. Manjeera Hotel,
P.R.Pally X Road,

**CHANGE OF NAME**

**I, REVALLY NAGESH Alias REVELLI NAGESH, S/o. Sri. R.RAMULU,** Aged about 48 Years, Occ: Business, Residing at H.No.11-3-46, Beside Ramalayam, Saroornagar, Ranga Reddy District-500035, T.S. **kindly consider my both names REVALLY NAGESH Alias REVELLI NAGESH,**

**IN THE COURT OF THE HON' BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT:HYDERABAD**
**O.S.NO.709 OF 2022**

**Between:**
Canara Bank, Somajiguda Branch, Hyderabad .....Plaintiff
AND
Sri.P.Arla Reedy and another ....Defendants

To,
1.Sri.P.Arla Reddy S/o.P.Show Reddy, aged about 39 years, Occ:senior Consultant,R/o.201, AMR Residency, Swaunadhama Nagar, old Bowenpally, Hyderabad-500011, Cell:9493990702
2.Sri.G.Jaya Krishna S/o. G.Srinivasulu,aged about 36 years, Occ:Digital Head, R/o.G-2, AMR Residency, Swarnadhama Nagar, Old Bowenpally,Hyderabad-50001 1, Cell:9346399099

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.66,723/- together with costs and future interest.you are hereby summoned to appear before the Hon'ble Court in person on the 27th September, 2023, at 10:30 A.M. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

**//BY ORDER OF THE COURT//**
**N.VENUGOPALA RAO**
**ADVOCATE**
1-2-234/2/1,Plot No.2/P Road No.4,S.R.C Colony Kothapet Hyd

**PUBLIC NOTICE**

The general public hereby informed thar to **BANDAMEEDI VIJARA LAKSHMI W/O.BANDAMEEDI RAGHUPATHI** Aged about 34 years,Occ:Housewife,R/o House No.1-198, Miyapur,Serilinga mpally, Ranga Reddy District, has approched the Shriram Finance Ltd.,Kukatpally Branch by put his documents by way of mortgage in respect of Shedule of Property to secure the future Liability towards Loan amount If any person or prson's having any objections. Right, claim,title,intrest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **BNDAMEEDI VIJAYA LAKSHMI W/O.BANDAMEEDI RAGHUPATHI,** and no claim or no objection of any kind thereafter will be entertained

**SCHEDULE OF THE PROPERTY**

All that the House bearing Municipal No.1-198 (PTIN No.1129 932659),admesuring 64.00 Sq.Yds with buil up area of 430.56Sft.of A CC., Situated at Miyapur Village, Serilingampally mandal, under GHMC serilingampally Circle, Ranga reddy District., and bounded by: **NORTH:**House No.1-198/A, **SOUTH:**House No.1-196, **EAST:**Neighbours House, **WEST:**10 Ft wide Road,

**R.VENKATESHWAR RAO**
**ADVOCATE**
Panel Advocate of Shriram Finance Ltd, 5-3-29, Near Ramlayam Temple, Kukatpally,Hyd-72
Cell:9391093566,8519985749
Email:Venkateshwarroadv@gmail

**LOST OF DOCUMENT**

**I, am B.Sudeer S/o B Chandan Rao,** was traveling from Balanagar to JNTU in TSRTC bus and I found Sale deed I lost my document No: 11798/2015 after getting down ad bus stop. JNTU please contact met No 10-65, Sowbhagay a hager, Opp IDPL Colony, pin-500037, **Cell. No: 8096281025**

**IN THE COURT OF THE HON'BLE XII Addl.CHIEF JUDGE, CITY CIVIL COURTS, SECUNDERABAD, AT: SECUNDERABAD**
**O.S. NO. 97 of 2023**

Between:
1. PRATAPSANKRITH ...PLAINTIFF
And
1. S.VLIYA LAKSHMI
2. B.RENUKA
3. PRATAP RAMESH
4. K.VIJAYA
5. A.SRINIVAS
6. ALL CONCERNED ....DEFENDANTS

**COURT NOTICE**

It is informed and notice that the above suit has been filed by the plaintiff for seeking the relief for declaring the plaintiff as the owner and possessor of the said scheduled property bearing house No. 12-1-1329, consisting of ground, First, Second Floor, and Pent House admeasuring 246 Sq.yards or 205.65 Sq.meteres, situated at Shanthi Nagar, North lallaguda, Secunderabad and bounded by NORTH: ROAD, SOUTH: NEIGHBOURSHOUSE, EAST: H.NO.12-1-1329/1, WEST:H.NO. 12-1-1332.which coming for by way of this paper publication made against all concerned. If you have any objection the all of you appear before the Hon'ble Court on 22-09-2023 at 10.30 A.M.to answers the claim in the above suit either personal or through an Advocate, otherwise the matter will decide on merits and passed the appropriate orders.

**BY ORDER OF THE HON'BLE COURT**
**SAROJA,**
**ADVOCATE**
**Counsel for the plaintiff**

**PUBLIC NOTICE**

The general public are hereby informed that **MUNNEE BEE, W/O MOHAMMED KAREEM**R/O H-No: 19-5-32/17/A/31/D, MAHMOOD NAGAR, KISHAN BAGH, HYDERABAD, TELANGANA STATE. has approached **M/s.Shriram Finance Ltd** Attapur Branch Hyderabad for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title,interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to **MUNNEE BEE, W/O .MO HAMMED KAREEM,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Portion of HOUSE BEARING MUNICIPAL NO. 19-5-32/17/A/3/D, admeasuring 162.00 Sq.Yards equivalent to 135.45 Sq.Meters, Situated at Asad Baba Nagar, Kishan Bagh, Hyderaba d T.S and bounded by as follows: Boundaries of property: **NORTH** : Neighbour's Property **SOUTH :** Road&Portion of house no.19-5-32/17 /A/3/D;**EAST:**Neighbour's Property;**WEST:** Portion of House No.19-5-32/17/A/3/D

For NomosVistas, The
**GOVARDHAN VENU**
**ADVOCATE** CEO
C-701Skyline Sterling Residency,Basheerbagh Hyderabad 29.
Mob:-9849091266

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: CHEVELLA RANGA REDDY DISTRICT AT: CHEVELLA**
**O.S.NO. 30 OF 2023**

BETWEEN:-
Smt. Jakkani Laxmamma ...Plaintiff
And
Smt. B. padmamma and others ... Defendants

**NOTICE**

To,
Mr. Mohammed Shareef S/o Late Mohammed Taufeeq, Age: 50 years,Occ: Business, R/o H.No. 10-5-391/26/A, 1st Lancer, Syed Nagar, Asif Nagar, Hyderabad-500028. ... Defendant No. 11.

Please take notice that the plaintiff filed the above suit against you for partition and separate possession in respect of the suit schedule property and the said suit stands posted to 27-09-2023 for your appearance before the above Hon'ble Court.

Hence please make it convenient to appear before the above Hon'ble Court on 27-09-2023 at 10-30 A. M, failing which the matter will be decided in your absence as per law.

**/By order of the Hon'ble court/**
**B.VENKATESHAM**
**Advocates**
Office At # 1-13 venkataiah Chandramma Nilayam Main Road, Chevella Village and Mandal, R.R. District-501503

**IN THE COURT OF CHIF JUDGE CITY CIVIL COURT AT:HYDERABAD**
**I.A.NO.3558 OF 2023**
**IN**
**A.S.S.R.NO.13973 OF 2023**

**Between:**
P.Rajender Prasad ...Petitioner/Appellant/Plaintiff
AND
P.Balakdass & others ...Respondents/Defendants

To,
1.P.Balakdass S/o.late P.Lingamaiah, aged about 50 years, Occ:Service,R/o.18-7-614/48/B,Uppuguda, Hyderabad.
2.P.Venugopal S/o.late P.Lingamaiah aged about 46 years Occ:Business, R/o.18-7-179/5/1, outside Gowlipura, Hyderabad.
(Died per L.R.'s 3 to 6)
3.Smt.P.Laitha W/o.late P.Venugopal aged about 45 years Occ:House wife
4.P.Tulja Anand S/o.late. P.Venugopal aged about 20 years Occ:Nil
5.P.Tanuja D/o.late.P.Venugopal aged about 25 years,Occ:House Wife
6.P.Yamini D/o.late.P.Venugopal aged about 23 years, Occ: House wife
Defendant, No.3 to 6 are Impleaded, as per Orders in I.A.No.360 of 2015 dt.20.08.2015
All R/o.18-7-179/5/1,outside Gowlipura,Hyderabad.
....Respondents/Defendants

Take notice that the petitioner/Appellant herein has filed the above I.A.No.3558 of 2023 in the above Appealfor condination of delay. You are hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the 25th of September, 2023, at 10:30 O' clock in the forenoon to show cause of against the application, failing which the said application will be heard and determined expart

**//BY ORDER OF THE HON'BLE COURT//**
**AAKULA MANIK PRABHU**
**ADVOCATE**
18-5-761 & 762, A.N.Rao Nilayam, OPP:Municipal Play Ground Meekalbanda, Laldarwaza, Hyd-65
Email:manikprabhu.adv@gmail.com, Cell:9391031694

**IN THE COURT OF HON'BLE X ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT:L.B.NAGAR**
**O.S.NO.181 OF 2013**

**Between:**
K.Lavanya Rekha ....Plaintiff
Smt.V.J.Kusuma and others .....Defendants

To,
3.Kumbam Padma Reddy, S/o.K.Ram Reddy, aged 55 years,Occ:Business, R/o.H.No.13-92/2, Surya Nagar,Mallapur, Uppal Hyderabad-39 ....Defendant No.3

**NOTICE**

Please take notice that the plaintiff has filed the above suit for partition and separate possession against you and others, and the same is posted on 27-9-2023, for your appearance before the above court at 10:30 A.M. If you fail to attend the court on the said date the matter will be heard and decided in your absence.

**//BY ORDER OF THE COURT//**
**T.DAYAKAR REDDY**
**K.SIVA REDDY**
**ADVOCATES**
18-107, Chaitanyapuri, Hyd-60

**IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT SESSIONS JUDGE MEDCHEL MALKAJGIRI DISTRICT AT:MALKAJGIRI**
**C.M.A.SR.NO.3246.OF 2023**

**Between:**
1) Lakampally santosh kumar, S/o. Late .L.Balkrishan Sayanna @ Balkishan Aged about 43 years, Occ:Pvt Employee
2)Lakampally Lava kumar, S/o. Late.L.Balkrishan Sayanna@ Balakishan Aged about 41 years, Occ:Business
3)Lakampally Pradeep kumar, S/o. Latel.L.Balkrishan Sayanna @ Balakishan Aged about 39 years, Occ:Business
(All are R/o.H.No.14-169/1 Raja Srinivas Nagar Colony Opp Andhra Bank New Mirjalguda, Malkajgiri,Medchel-Malkajgiri Dist.47
.....Appellants/Petitioners
AND
1)H.S.B.C.BANK, Represented by its Manager, Somajiguda Branch, Somajiguda, Hyd-82
2)ANDHRA BANK Now Called As Union Bank,Represented by its Manager, Metpally Branch,Jagital, Karim Nagar,District-505325
3)TATA MUTUAL FUND, Represented by its Manager ,Nerella House,1st Floor,Nagarjuna Hill, Panjagutta, Hyd-500082
4)ALL CONCERN
....Respondents/Respondents

**NOTICE**

Please take notice that the Appellants herein has filed the above appeal to declare the appellants are legal successors/legal heirs of late.L.Balkrishan Sayanna @ Balakishan is the father of the appellants No.1,2 & 3. The above appeal is posted to 25.9.2023. Any person/persons having any objection or claim in respect of declaration of the appellants are legal successors/legal heirs of Late L.Balkrishan Sayanna@ Balakishan, may approach the Hon'ble Court in person or through Advocate, on the said date at 10:30 A.M. filing which the appeal will be decided treating no objection by any person /persons

**(BY ORDER OF THE COURT)**
**T.SHAM KUMAR**
**ADVOCATE**
H.No.10-235 Vasantha puri,Colony Malkajgiri, Medchel-Malkajgiri dist-500047, Ph:9441000006

**IN THE COURT OF THE XIV ADDL CHIF JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD**
**A.S.NO.133 OF 2023**

**Between:**
V.Sundhamshu Kumar ....Appellant
AND
All Concerned and others ......Respodents

To,
All Concern

Please take notice that the appellant has preferred an appeal against All Concern and Others challenging the order passed in I.A.No.602 of 2012 in O.S.No. 2541 of 2009 .III Junior Civil Judge,Hyderabad and the above appeal stands posted to 29-09-2023 If any person/s has got any objections of any nature, they may appear in person or through their advocate on 29-09-2023 at 10:30 A.M. failing which the matter will be heard and disposed off as per law

**//BY THE ORDER OR THE COURT//**
**S.PRASHANTH KUMAR**
**P.VINAY SHANKAR**
**ADVOCATES**
Room No.24to 26,Ist Floor, Shri Rama Towers, Tilak Road, Abids,Hyderabad-50001

**IN THE COURT OF THE HON' BLE JUNIOR CIVIL JUDGE AT: ALER, BHUVANA GIRI DISTRICT**
**O.S.NO. 274 OF 2020**

**Between:**
1) Gongidi @ Pingali Geetha Rani ...Plaintiff
**AND**
1) Gongidi Narender Reddy, R/o.Amberpet, Hyderabad ..Defendant no.1
2.Gottam Shobha R/o.Komuravelly Mandal Siddipet District .....Defendant no.2
3.Kandagatla Aparna R/o.Peerzadiguda Village Medipally Mandal, Medchal-Malkajgiri Dist ....Defendant no.3
4. Penthala Anjali R/o.Akunoor village, Mandal Warangal District Defendant no.4

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that the above petitioner has filed Partition Suit against the Defendants in respect of the suit schedule of property, which is pending before the **HON'BLE JUNIOR CIVIL JUDGE AT: ALER, BHUVANA GIRI DISTRICT,** which stands posted on 03-10-2023.If any person, persons, Institutions have any objection, they are called upon to appear personally or with their Advocates or with any representatives etc before the **HON'BLE JUNIOR CIVIL JUDGE AT: ALER, BHUVANA GIRI DISTRICT** on 03-10-2023. If any one fails to appear then the Hon'ble Court shall proceed with the above case and thereafter no objections shall be entertained.

**SCHEDULE OF A PROPERTY**

All that the land bearing Sy No 97/AA admg Ac 6-05 Gts Situated at Kacharam Village Yadagirigutta Mandal, Yadadri Bhuvanagiri District and bounded as under: **North**: Land of Narsaiah,**SOUTH**: Land of L.Laxmi **EAST** : SC corporation Land **West**: Land of Kanuganti Venkat Reddy

**By order -/-**
**HON'BLE JUNIOR CIVIL JUDGE AT: ALER, BHUVANA GIRI DISTRICT**
**T.THAKUR G.KARAN SINGH**
**ADVOCATE,**
Office:18-3-463/1/A/4&5/1 Shivajinagar, out side Laldarwza, Hyderabad. Cell:9392423768

## మహిళ ఆరోగ్యమే కుటుంబానికి రక్ష

### కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డీఎంహెచ్ ఓ.డాక్టర్ పద్మజ



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

మహిళా సంక్షేమం, ఆరోగ్య రక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ అన్నారు. మంగళవారం ఇసామియ బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య మహిళా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి మంగళవారం మహిళలకు ఉచితంగా 8 రకాల వైద్య పరీక్షలు, మందులు వైద్యం ఉచితంగా అందిస్తామన్నారు. మహిళ ఆరోగ్యమే కుటుంబానికి రక్ష అన్నారు.ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నేహిక. పి హెచ్ ఎన్ విజయమ్మ. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుధీర్‌రెడ్డికి ఓయూ డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-ఓయు

ఉస్మానియా విశ్వవిద్యాలయం, సైన్సు కళాశాల కెమిస్ట్రీ విభాగంలో ప్రస్తు త తెలంగాణ మహిళ యూనివర్సిటీ వీసీ ప్రొ.యం.విజ్జులత పర్య వేక్షణలో (గ్రిడ్), ఇన్ సిలికో డిజైన్, సింథసీస్ అండ్ బయో లజికాల్ ఈ వ్యాల్యూయేషన్ ఆఫ్ న్యూయాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ టార్గెటింగ్ పిమ్స్ క్రైనేసస్ " అనే అం శంపై పెద్ది సుధీర్ రెడ్డి తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించడంతో ఆయనకు ఓయూ పరీక్షల విభాగం ఓయూ డాక్టరేట్ ను ప్రదానం చేస్తున్నట్లు ఓ ప్రకటన విడుదల చేశారు. సుధీర్ రెడ్డి ఓయూ కెమిస్ట్రీ విభాగంలో 2018 సంవ త్సరంలో పీహెచ్డీ అడ్మిషన్ పొంది. నేడు పీహెచ్డీని పూర్తి చేశారు. పలు జాతీ య, అంతర్జాతీయ స్థాయి జర్నల్స్‌లలో తన వ్యాసాలు ప్రచురించబడ్డాయని తెలిపారు. జాతీయ స్థాయిలో " ఇన్‌స్పయిర్ ఫెలోషిప్" గేట్ సెట్‌లలో ప్రతిభ కనబరుస్తూ,అర్హత పొందారు. సుధీర్‌రెడ్డిని విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు అభినందించారు. పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హాస్టల్ ఉద్యోగులకు టైమింగ్స్ స్కేల్ ఇవ్వాలి

### గిరిజన ఆశ్రమపాఠశాలలు, హాస్టళ్ళదినసరి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాపారావు



నవతెలంగాణ-ముషీరాబాద్

గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టల్ ఉద్యోగులకు టైమింగ్స్ స్కేల్ ఇవ్వాలని గిరిజన ఆశ్రమపాఠశాలలు, హాస్టళ్ళ దినసరి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాపారావు డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టళ్ళ దినసరి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో అధ్యక్షులు పాపారావు హాజరై మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో నుంచి కొత్తగా వచ్చిన విఆర్వోలను తొలగించాలని, ఉద్యోగులందరికీ టైం స్కేల్ పే స్కేల్ ఇచ్చి వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 30శాతం పీఆర్సి కలుపుతూ ప్రతినెల 5వ తేదీ లోగా జీతాలు చెల్లించాలన్నారు. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. డైలీ వెజ్ ఉద్యోగా లలో ఎవరైనా చనిపోయిన యెడల వారి కుటుంబంలో ఒకరికి అదే ఉద్యోగం ఇప్పించాలని, రాష్ట్ర వ్యాప్తంగా 86 రోజులు సమ్మె చేశామని సమ్మె రోజులను పని దినాలుగా పరిగణించి జీతాలు చెల్లించాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్క రించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాలో ఉపాధ్యక్షులు మంగీలాల్, అడ్వైజర్ నాగేశ్వరరావు, బాబురావు, గోపాల్, నరసింహ, వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

## నర్సుల పోస్టులు వెంటనే భర్తీ చేయాలి



### తెలంగాణ రాష్ట్ర నర్సింగ్ జేఏసీ డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

గతంలో రాష్ట్ర ప్రభుత్వం 5,204 నర్సుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిందని, దీనికి తోడుగా మరో 1,827 పోస్టులు కలిపి మొత్తంగా 7,031 వేల నర్సుల పోస్టులు వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర నర్సింగ్ జేఏసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ నేతలు గోవర్ధన్, నక్క సూర్య కుమార్, రామానుజమ్మ తదితరులు కలిసి మాట్లాడుతూ 1,827 పోస్టులకు రాష్ట్ర ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చిందని, అంతేగాక ఈ పోస్టులను కలపడం ద్వారా అభ్యర్థులు ప్రిపరేషన్ అయ్యే బాధ తప్పుతుందని, కాలం కలిసి వస్తుందని, అభ్యర్థులు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగే శ్రమ తప్పుతుందన్నారు. అలాగే అభ్యర్థులకు సర్వీస్ ను బట్టి వేయిటేజీ మార్కులు, అకాడమిక్ 10 మార్కులు కలపాలని కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్‌రావు, మంత్రి కేటీఆర్ జో క్యం చేసుకుని అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. లేక పోతే తమ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చ రించారు.ఈ సమావేశంలో జేఏసీ నేతలు, నర్సింగ్ అభ్యర్థులు జ్యోతి, కవిత, మంగ, ప్రశాంతి, ప్రసన్న, సోనా, సమత, వెంకటేష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎండోమెట్రియోసిస్ రోగులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

### డాక్టర్ మిమి బింద్ర




నవతెలంగాణ-హిమాయత్ నగర్

మహిళల్లో విరివిగా కనిపిస్తున్న ఎండోమెట్రియోసిస్ వ్యాధి చికిత్సకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఎండోమెట్రియోసిస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సంస్థ ఫౌండర్ డాక్టర్ మిమి బింద్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు బీమా నియంత్రణ సంస్థలను మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ విషయంపై ప్రభుత్వాలకు తమ సంస్థ ద్వారా ప్రతిపాదనలు సమర్పించామని తెలిపారు. దేశంలో 4.2 కోట్ల మంది మహిళలు ఎండోమెట్రియోసిస్ బారినపడ్డారన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణకు ముందస్తు రోగ నిర్ధారణ చికిత్స కీలకమన్నారు.ఆరోగ్య బీమా పాలసీలలో ఎండోమెట్రియోసిస్‌ను ఒక కీలక అంశంగా కవర్ చేయాల్సిన అవసరం ఉంద న్నా రు. ఎండోమెట్రియోసిస్‌ను ఒక క్లిష్టమైన ఆరోగ్య సమస్యగా గుర్తించి, తద్వారా వ్యాధి నిర్ధారణ, చికిత్స కొనసాగించి సంరక్షణ కోసం తగిన కవరేజీని అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.బాధిత మహిళల శ్రేయస్సు జీవన నాణ్యతను మెరుగుపరచడంలో బీమా కంపెనీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆడబిడ్డలకు వరం



### ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్ పేట

పెండ్లికి ఆడపిల్లలు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రారంభించారని, ఆ పథకాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గోల్నాకలోని ఏకే ప్లాజా ఫంక్షన్ హాల్లో అంబర్‌పేట నియోజకవర్గంలోని 206 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116/-చొప్పున మొత్తం రూ.2,06,23,896 /- రూపాయల కల్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయ కత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తు న్నాయని పేర్కొన్నారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో సీఎం శ్రీ కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకమే కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ అని తెలియజేశారు. ఈరోజు ఎంతోమంది నిరుపేదలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని, పేదింటి పెండ్లికి బీఆర్ఎస్ ప్రభుత్వం భరోసాగా నిలు స్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి, రెవెన్యూ అధికా రులు, రెవెన్యూ సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరలకు చట్టసభలో ప్రాతినిధ్యం కల్పించాలి






### ఎమ్మెల్యే ఈటల రాజేందర్, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

వడ్డెరులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడంలో గత అధిపత్య పాలకులు పూర్తిగా విఫలమయ్యారని వెంటనే ప్రాతినిధ్యం కల్పించాలని ఎమ్మెల్యే ఈటల రాజేం దర్, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం వడ్డెరుల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ హాజ రయ్యారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ వడ్డెర్ల సంక్షేమం కోసం బిజెపి మేనిఫెస్టోలో పెడతామని, అధికారంలో రాగానే ఆ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. హుజురాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, రూ.600 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన, ఆ బంధు ఈ బంధు ఇవ్వమని ప్రజలను బెదిరించిన చివరకు అక్కడ ప్రజలు నన్ను గెలిపిం చారన్నారు. ఓటు అనేది అడుక్కునేది కాదని, అరిగిపోయేది అంతకన్నా కాదన్నారు. వడ్డెరలను షెడ్యూల్ తరగతుల్లో చేర్చాలని, వడ్డెర ఫెడరేషన్ నిధులు కేటాయించి రాజకీయ ప్రాధాన్యత కల్పిం చాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా వడ్డెర్లు గుట్టలపై పని చేస్తూ జీవనం గడుపు చున్నందున అట్టి క్వారీలపై ఎలాంటి రాయల్టీ లేకుండా 20 శాతం రిజర్వేషన్ కల్పి ంచాలన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వడ్డె రులు విద్య, ఉపాధి,ఆర్థిక,రాజకీయ రంగాల్లో వెనుకబ డ్డారని వడ్డెర కుల అభ్యున్నతికి ఏకైక పరిష్కారం రాజ్యా ధికారం ఒక్కటేనన్నారు. చట్టసభల్లో అవకాశాలు కల్పించకుండా వడ్డెరలను సామాజిక ఆర్థిక రాజకీయంగా అధిపతి పాలకులు అణిచివేస్తున్నారని ఆరో పించారు.ఈ సంవత్సర బడ్జెట్‌లో వడ్డెర ఫెడరేషన్ కు 2000 కోట్లు కేటా యించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నగేష్, వ్యవస్థాపక అధ్యక్షులు వల్లపు సమ్మయ్య ప్రధాన కార్యదర్శి గండికోట కృష్ణ, కార్య నిర్వాహక అధ్యక్షులు శివరాత్రి దుర్గయ్య, ఉపాధ్యక్షులు వల్లపు రవీందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంత ఐలయ్య, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు సతీష్, జనగాం జిల్లా అధ్యక్షులు, రాపోలు సమ్మయ్య, రమేష్ ,గోవింద్ చౌహాన్ ,తిరుపతి ,కిట్ల లక్ష్మి లతా, తదితరులు పాల్గొన్నారు

# నగరంలో అగ్రగామి నియోజకవర్గంగా 'అంబర్‌పేట'

- గత నాలుగున్నర సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి
- ప్రతి ఇంటికి అందుతున్న సంక్షేమ పథకాలు
- అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో నియోజకవర్గంగా 'అంబర్‌పేట' రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ క్యాడర్, లీడర్ లేనోళ్ల మాటలు నమ్మి ఆగం కావొద్దని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరుతున్నాయని, ఆ పథకాలే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు గెలుపు బాటలు వేస్తాయని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ జిల్లా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సహకారంతో అంబర్‌పేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభి వృద్ధి చేశామని, క్యాడర్, లీడర్ లేనోళ్ల మాటలు నమ్మొద్దని 'నవ తెలంగాణ ' ఇంట ర్వ్యూలో బీఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

పలు విషయాలు తెలియజేశారు. కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం సంక్షేమ పథకాలే గెలుపు బాటలు..నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు.ఎంతోమంది నిరు ద్యోగులకు యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించి అండగా ఉన్నా, గతంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు డివిజన్లో ఏ డివిజన్ కి వెళ్లిన డ్రయినేజీ సమస్య, కలుషిత నీటి సమస్య అసంతృప్తిగా పార్కులు రోడ్లన్నీ గుంతల మయం గతంలో ఎలా ఉన్నాయి నేడు అభివృద్ధి పనులను చూడాలన్నారు రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో జిల్లా ప్రగతి పథంలో పయనిస్తోంది. పేద బ్రాహ్మణులకు సొంతంగా గత నాలుగున్నర సంవత్సరాల నుంచి జీతాలు ఇవ్వడం కరోనా సమయంలో పేదలకి దహన సంస్కారాలకి ఇబ్బందులు చూసి నా సొంతంగా ప్రతి నెల లక్ష రూపాయల నుండి రెండు లక్షల రూపాయలు వారి దహన సంస్కారాలకి ఇస్తున్నట్లు తెలిపారు. మరోసారి ఆదరిస్తే అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆయన నవ తెలంగాణ దినపత్రికకు ప్రత్యేక ఇంటర్వ్యూ తెలిపారు.

:అంబర్ పేట నియోజకవర్గం గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ఎంతో అభివృద్ధి జరిగింది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయి. ఒకప్పుడు ఈ ప్రాంతం నేడు మహానగరాల సరసన చేరేలా అభివృద్ధి చెం దింది. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు పల్లె, పట్నం అనే తేడా లేకుండా ఎంతో అభివృద్ధి చెందాయని నవతెలంగాణకు ఆయన మాట్లాడారు.

150 కోట్లతో హెచ్ఎండిఏ జీహెచ్ఎంసీ సహకారంతో పార్కులకు పునరుద్ధీకరణ రూ.150కోట్లతో రోడ్లు, రూ.100 కోట్లతో తాగునీటి డ్రయినేజీ సమస్యను పరిష్కరించానని చెప్పారు. నిరుద్యోగ యువతకు పలు పోటీ పరీక్షల కోసం ఉచితంగా బుక్స్ ఇవ్వడం ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు పొందారని తెలిపారు. ప్రజల కు అంతా తెలుసని, ఎవరిని గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందో వారికి స్పష్టత ఉం దన్నారు. పేదల పక్షపాతి సీఎం కేసీఆర్‌ను మరోసారి దీవించేందుకు వారు ఎదురు చూస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.

**నవతెలంగాణ : గత నాలుగున్నర సంవత్సరాల లో నియోజకవర్గంలో చేసిన పనులు?**

ఎమ్మెల్యే: సీఎం కేసీఆర్, మంత్రికేటీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాను. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాయి. సుమారు 150 కోట్లతో పార్కులు సుందరీ కరణ సుమారు రూ.150కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేయించా. రూ.100కోట్లతో తాగునీటి డ్రయినేజీ సమస్య పరిష్కరించి ప్రతి ఇంటికి తాగునీటిని అందించామని, పేదలకు 3వేలు డబుల్ బెడ్‌రూం అందులో మొదటి విడత 500 ఇండ్లు అం దించామని, మిగతాది విడతలా వారిగా ఫీవర్ ఆస్పత్రిలో అదనంగా నూతన బ్లాకులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి బస్తీలలో బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయడం ప్రజలకు సేవలు అందించడానికి వార్డు ఆఫీసులు ఏర్పాటు చేయడం శ్రీరామ థియేటర్ నుండి దిలుషుఖ్‌నగర్ ప్రధాన రహదారిపై అలీ కేప్ చౌరస్తా వరకి హెచ్ఎండిఏ సహకారంతో 100 కోట్లతో సుందరీకరణ ఐమా క్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేట్ స్కూల్లకి దీటుగా తీర్చిదిద్దడం ప్రతి బస్తీలలోనూ గత 20 సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేయడం జరిగింది . అంబర్ పేట నియోజకవర్గ పరిధిలోని నూతనంగా కాచిగూడ లాండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ నిర్మించడం. అంబర్ పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నూతన బిల్డింగు ఏర్పాటు చేయడం నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్య సమస్య లేకుండా బస్తీ దావకానలు ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు వార్డు కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

**నవ తెలంగాణ: ప్రచారం ఎలా ప్రారంభించబోతున్నారు?**

ఎమ్మెల్యే : ప్రత్యేకంగా ప్రచారం అంటూ ఏమీ లేదు. రోజూ ప్రజల మధ్యనే ఉంటున్న. ఏదో సందర్భంలో సంక్షేమ పథకాలు అందిస్తున్న. సీఎంఆర్ఎఫ్, కల్యా ణలక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాల్లో లబ్దిదారులను చెక్కులు అందించేందుకు వారిని కలుస్తూనే ఉన్న నిత్యం వృద్ధులకు వికలాంగులకు పేదవారికి సొంతం ఖర్చుతో వారికి కావలసిన సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యకర్తలకు ఎప్పుడు ఏ అవసరం ఉన్నా అందుబాటులో ఉంటూ రోజూ క్యాంపు కార్యాలయంలో అందు బా టులో ఉండి అందరిని కలుస్తూ, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్య పరి ష్కరి స్తూ వారి సమస్యలు పరిష్కరించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని తెలిపారు.

**నవ తెలంగాణ : ప్రతిపక్షాల పరిస్థితి ఏంటి?**

ఎమ్మెల్యే : ప్రతిపక్షాలు అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. సమీపంలో కూడా వారికి రాజకీయ భవిష్యత్తు లేదు. హిట్లర్ మాదిరిగా గోబెల్ ప్రచారాలకు పాల్పడుతున్నారు. నాడు హిట్లర్‌కు పట్టిన గతే వారికి పడుతుంది. కాంగ్రెస్, బీజేపీ దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. డబుల్ ఇంజిన్ సర్కారు అని చెప్పుకోవడానికి బీజేపీకి ఏమీ లేదు. సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యుడిగా కేంద్ర మంత్రిగా రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న కిషన్ రెడ్డి నియోజకవర్గానికి ఒక్క రూపాయి నిధులు తెచ్చిన దాఖలు లేవు కేవలం మతాల మధ్య కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం కడుతున్నారని అన్నారు. వారు పాలించే రాష్ట్రాల్లో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఒక్కటి కూడా లేదు. కరెంటు కోతలు, నిత్యం ఆందోళనలతో ఉన్నాయి. ఒక పార్టీకైతే క్యాడరే లేదు.. మరో పార్టీకి లీడర్ లేడు.. అలాంటి వాళ్లను ప్రజలు నమ్మ రు. ఒకే జెండాతో అభివృద్ధి చేసి చూపించాం. నగరంలో విద్యుత్ సమస్య లేకుండా చేశాం. యువత కోసం ఉపాధి కల్పించడం కోసం సీఎం కేసీఆర్ రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్ నగరంలో వేలకోట్ల పెట్టుబడులు వచ్చాయి. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలి చిందన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేసే విమర్శలు, సీఎం, శాసనసభ్యులను విమర్శించే తీరును ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, వారికి సరైన సమయంలో వాళ్లే బుద్ధి చెబు తారన్నారు.

**నవతెలంగాణ: మీ గెలుపునకు దోహదపడే అంశాలు ఏమిటి?**

ఎమ్మెల్యే : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండడం. ఎక్కడ ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుండడం. వరదలు వస్తే ప్రజలకు దగ్గరుండి సహాయ సహకారాలు అందించాను.

**నవ తెలంగాణ: ప్రజలకు ఎలాంటి హామీలు ఇవ్వబోతున్నారు?**

ఎమ్మెల్యే: కరోనాతో ప్రజలకు కొన్ని పనులు చేయలేకపోయా. త్వరలో సుమారు 80కోట్లతో ముసారం బాగ్ బ్రిడ్జ్, చాదర్ ఘాట్

**నవ తెలంగాణ: ప్రజలకు మీరిచ్చే సందేశం?**

ఎమ్మెల్యే : ప్రజలను నేను ఒక్కటే కోరుతున్న. పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టండి. మాటలతో, అసత్యపు ఆరోపణలతో కాలం వెళ్లదీసే వ్యక్తులకు బుద్ధి చెప్పండి. తొమ్మిదేళ్లలో తెలంగాణలో ఎంతో అభివృద్ధి జరిగిందని, గత నాలుగేళ్లుగా నియోజకవర్గం రూపురేఖలు మారిపోయాయని, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతు న్నాయన్నారు. పార్టీ చేస్తున్న పనులు చూసి ఆదరించాలని, గోబెల్ ప్రచారాలు నమ్మి వారికి ఓటేస్తే అభివృద్ధి ఆటంకం కలిగి ఆగిపోతుందని ఆయన తెలిపారు..

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రమాదవశాత్తు మరణించిన జీహెచ్ఎంసీ కార్మికురాలి కుటుంబానికి అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరువెంకటేశ్ రూ.50,000/-ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సామాజిక కార్యకర్త కవితారావు బాగ్‌అం బర్‌పేట, రఘునాథ్‌నగర్‌కు చెందిన ప్రమాదవశాత్తు మరణించింది. మంగళవారం కార్మికురాలు కవిత నివాసానికి వెళ్ళి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆమె కుటుంబానికి విష్ణు, శిల్పాల తక్షణ సాయం కింద ఆర్థిక సహాయం అందించి, తాను వారికి అండగా ఉంటానని ప్రభుత్వపరంగా వ్యక్తిగతంగా కుటుంబానికి అండగా ఉండాలని తెలిపారు.

## గ్రేట్ హైదరాబాద్ మహిళా కమిటీ కార్యదర్శిగా మిరియాల శ్రీలత నియామకం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

బిసి ఫెడరేషన్ కులాల సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా కమిటీ కార్యదర్శిగా మిరియాల శ్రీలత రజకను నియమిస్తూ మంగళవారం నియామక పత్రాన్ని అంద జేశారు. గ్రేట్ హైదరా బాద్ మహిళా అధ్యక్షురాలు బొగ్గుల సునీత, రాష్ట్ర అధ్య క్షుడు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్, గ్రేటర్ హైదరాబాద్ మహిళా కమిటీ ట్రేసరర్ కావేటి లక్ష్మి, ఖైరతబాద్ కన్వీనర్ ఏపురు శివరాం, తదితరులు పాల్గొన్నారు.

## యువత మద్దతుతో కేసీఆర్ సర్కార్‌ను కూలుస్తాం : బీజేపీ నేత గౌతమ్‌రావు



నవతెలంగాణ-అంబర్‌పేట

రాష్ట్రంలో యువతకు ఉద్యో గ, ఉపాధి అవకా శాలకు తూట్లు పొడుస్తున్న కెసిఆర్ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈ నెల 13, 14 తేదీలలో నిర్వహించే ఉపవాస దీక్షను విజయవంతం చేయాలని బీజేపీ హైదరాబాద్ సెం ట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్‌రావు అన్నారు. సెప్టెంబర్ 17 న పరేడ్ గ్రౌండ్‌లో జరిగే అమిత్ షా బహి రంగ సభను జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలోని యువత మద్దతుతో కేసీఆర్ ప్రభుత్వాన్ని కూలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## రాజకీయ పార్టీలు బీసీ ఫెడరేషన్ కులాలకు టికెట్లు ఇవ్వాలి



### -బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు దుర్గారావు డిమాండ్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు అధ్యక్షతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ ఆధ్వర్యంలో హనుమాన్ తెగిడి బీసీ సాధికారత భవన్‌లో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దుర్గారావు మాట్లాడుతూ త్వరలో రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల మెనిఫెస్టోలో ఫెడరేషన్ కులాల డిమాండ్ పెట్టాలన్నారు. ఫెడరేషన్ కులాలకు సీట్లు కేటాయించాలని అన్ని పార్టీలకు మెమొరాండం ఇవ్వాలని నిర్ణయించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ కి వెళ్లి మె మొరాండం ఇవ్వాలని, మంగళ వారం ఇందిరాపార్క్ వద్ద బీసి రాజకీయ దీక్ష చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పూస సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగం ధర్మీ.డియా కన్వీనర్ భాస్కరుడు, రాష్ట్ర మీడియా కార్యదర్శి శ్రీధర్ మురహరి. గ్రేట్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు సునీత, ముషీరాబాద్ కన్వీనర్ బండారు పద్మ వైద్యనాద్, మల్కాజ్ గిరి కన్వీనర్ బంగారు మల్లేష్ చారి, రాష్ట్ర కమిటీ సభ్యులు నిర్మల్ కుమార్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు దుర్గేష్, గ్రేటర్ హైదరాబాద్ మహిళా కమిటీ ట్రేసరర్ కావేటి లక్ష్మి, ఖైరతబాద్ కన్వీనర్ ఏపురు శివరాం, తదితరులు పాల్గొనడం జరిగినది.

## కార్మికుల దీక్షకు ప్రజా ఏక్తా పార్టీ, సీపీఐ(ఎం)ల మద్దతు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజన్, ఆన్ మ్యాన్డ్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బేగంబజార్ డీఈ ఆఫీస్ ఎదుట నిరాహారదీక్షలు మంగళవారం ప్రారంభించినట్లు తెలిపారు. దీక్షలకు ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల.శ్రీనివాస్, సీపీఐ(ఎం) గోషామహల్ నియో జక వర్గ కన్వీనర్ పి.నాగేశ్వర్‌లు సంపూర్ణ మద్దతు తెలిపారు. ప్రకటించారు. గోషామహల్‌లోని టీఎస్‌పీఎస్, డీసీఎల్. బేగం బజార్ డీఈ కార్యాలయం ఎదుట సీఐటీయూ అనుబంధ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వ ర్యంలో జరుగుతున్న దీక్షా శిబిరానికి హాజరై మద్దతు ప్రకటించి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. కరెంట్ స్తంబాలెక్కి చనిపోతున్న వీరికి చట్టపరంగా నష్టపరిహారం ఇవ్వకుండా నిరాకరించడం తీవ్ర అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు.ఈ దీక్షలో పాల్గొన్న కార్మికులు మున్నాలాల్, రాజయ్య, లక్ష్మినారాయణ, శ్రీనివాస్, హరి, మోహన్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు


## ఇంజనీరింగ్ కళాశాలల యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

### ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్




నవతెలంగాణ-హిమాయత్ నగర్

విద్యార్థులను ఫీజుల పేరిట వేధిస్తున్న ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థుల నుంచి ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులను బలవంతంగా వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ప్రభుత్వం నుండి విడుదల కాకపోయిన, ఫీజులు చెల్లిస్తేనే అభ్యాసన స్టడీ సర్టిఫికెట్లు జారీ చేస్తామని రెండు, మూడు, నాల్గో సంవత్సరానికి ప్రమోట్ చేస్తామని లేదంటే విద్యార్థులను పూర్వ తరగతిలోనే కొనసాగిస్తామని, కళాశాలలకు హాజరు కావద్దని ఆదేశాలు ఇస్తున్నారని, ఈ చర్యలను ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. విద్యార్థులను ఫీజుల పేరిట మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న కళా శాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఫోన్లు చేసి రీయింబర్స్‌మెంట్ నిధులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. మరికొన్ని కళాశాలలు బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే ధ్రువపత్రాలు ఇస్తామంటూ ఆదేశాలు ఇస్తున్నాయన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ఫీజుల పేరిట వేధిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, ప్రదీప్ పాల్గొన్నారు.



## సమస్య దరిచేరకుండా...

**థైరాయిడ్... ఎక్కువగా వినిపిస్తున్న మాట. ఈ మధ్య కాలంలో పది మందిలో కనీసం ఇద్దరైనా ఈ సమస్యతో బాధ పడుతున్నారు. అంతగా ఈ సమస్య పెరిగిపోయింది. వయసు తో సంబంధం లేకుండా దీని బారిన పడుతున్నారు. ఇక మహిళలకైతే చెప్పాల్సిన పని లేదు. ముఖ్యంగా యుక్త వయసు అమ్మాయిల్లోనే థైరాయిడ్ సమస్యలు ఎక్కువగా ఏర్పడుతున్నాయని ఓ సర్వేలో తేలింది. అందుకే మహిళలంతా థైరాయిడ్ గురించి వీలైనంత స్పష్టంగా తెలుసుకోవడం చాలా మంచిది.**

రక్తంలో థైరాక్సిన్ హార్మోన్ శాతం తక్కువగా ఉండటం వల్లే థైరాయిడ్ సమస్య ఏర్పడుతుంది. ఈ సమస్య వచ్చిందనడానికి కొన్ని సూచనలు ఉన్నాయి. కాస్త పనికే అలసిపోతుంటారు. ఎంతసేపు పడుకున్నా ఇంకా పడుకోవాలనిపిస్తుంది. ఏ పనీ చేయాలనిపించదు. ఉన్నట్టుండి బరువు పెరగడమో లేక తగ్గిపోవడమో మొదలవుతుంది. విసుగు, కోపం ఎక్కువవుతుంటాయి. గుండె దడ, టెన్షన్ పెరుగుతాయి. కొందరిలో రుతుస్రావంలో కూడా మార్పులు కనిపిస్తాయి. రుతుస్రావం అధికంగా అవ్వడం, నెలలో ఒకసారి కంటే ఎక్కువసార్లు రావడం వంటివి ఏర్పడుతుంటాయి. లేదంటే రావాల్సిన సమయానికి రాకపోవడం, వచ్చినా సరిగ్గా అవ్వకపోవడం వంటివి కూడా ఇందులో భాగమే. జుట్టు రాలిపోవడం, చర్మం పొడిబారిపోవడం వంటి సమస్యలు కూడా కొందరిలో కనిపిస్తాయి. కండరాల నొప్పులు కూడా రావొచ్చు. కొందరిలో గొంతు కూడా మారుతుంది. వీటిలో ఏ లక్షణాలు కనిపించినా వెంటనే డాక్టర్‌ని సంప్రదించడం మంచిది.

థైరాయిడ్ సమస్య ఏర్పడిందనగానే కంగారు పడిపోకూడదు. మొదట వచ్చినది ఏ రకమైన సమస్య అనేది తెలుసుకోవాలి. హైపో థైరాయిడిజమ్ అయితే థైరాయిడ్ గ్రంథి పనితీరు తగ్గిపోవడం వల్ల ఏర్పడుతుంది. హైపర్ థైరాయిడ్ గ్రంథి అయితే చేయాల్సిన దాని కన్నా ఎక్కువగా చేయడం వల్ల వస్తుంది. మీకు ఏర్పడింది ఏ రకమైన సమస్యో తెలుసుకుంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుస్తుంది. అందుకే తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాలి.

- థైరాయిడ్‌కి డాక్టర్ సూచించిన మందులతో పాటు పోషకాహారం తీసుకోవడం మంచి పరిష్కారం.
- మాంసకృత్తులు, విటమిన్లు పుష్కలంగా లభించే ఆహారాన్ని తీసుకోవాలి.
- బి విటమిన్ ఎక్కువగా ఉండే పాలు, పాల ఉత్పత్తులు, రాగి జావ లాంటివి మేలు చేస్తాయి.
- ఇనుము ఎక్కువగా ఉండే గుడ్లు, ఆకు కూరలు, ఖర్జూరం వంటివి తీసుకోవడం వల్ల నీరసం, అలసట తగ్గుతాయి.
- సోయా గింజలు, పాలకూర, వెల్లుల్లి, తృణధాన్యాలు, మొలకెత్తిన విత్తనాలు ఆహారంలో ఉండేలా చూసుకోవాలి.
- జంక్ ఫుడ్‌కి పూర్తి దూరంగా ఉండండి. ఉప్పు విషయంలో అన్నిటికంటే ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి.
- వ్యాయామం కూడా తప్పనిసరి. మందులు వాడుతూ, పోషకాహారం తీసుకుంటూ, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఉంటే థైరాయిడ్ సమస్యను అధిగమించవచ్చు.

కోడిగుడ్లు తాజావో కాదో తెలుసుకోవాలంటే... గుడ్డును బాగా పరిశీలించాలి. పై పెంకు షైనింగ్‌గా ఉంటే తాజావి. రంగు మారితే నిల్వ ఉన్నవి.



# ఈ అవ్వకు ఫాలోయింగ్ ఎక్కువ

**89 ఏండ్ల వీరమ్మాళ్ పాటి... తమిళనాడులోని మొట్టమొదటి జీవవైవిధ్య వారసత్వ ప్రదేశమైన అరిట్టపట్టి పంచాయతీ ప్రెసిడెంట్. ఈ వయసులోనూ జనం సమస్యలు చూస్తే ఆమె రక్తం ఉడికిపోతున్నది. ఆ సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తూనే ఉంది. తన గ్రామాన్ని మార్చాలనే లక్ష్యంతో 300 ఇండ్లకు అవసరమైన పాఠశాలలు, వంతెనలు, తాగునీటి కుళాయిలను నిర్మించిన ఆమెను ఇటీవలె ఐఏఎస్ అధికారి సుప్రియా సాహు సోషల్ మీడియా వేదికగా ప్రశంసలతో ముంచెత్తారు.**



89 ఏండ్ల వీరమ్మాళ్ పాటి (తమిళంలో అమ్మమ్మ) తమిళనాడులో అత్యంత పురాతనమైన పంచాయతీకి ప్రస్తుతం అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గత ఏడాది ఆమె నేతృత్వంలోని మదురైలోని అరిట్టపట్టి గ్రామాన్ని తమిళనాడు ప్రభుత్వం రాష్ట్ర మొదటి జీవవైవిధ్య వారసత్వ ప్రదేశంగా ఎంపిక చేసింది. పర్యావరణం, వాతావరణ మార్పులు, అటవీ శాఖలో ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అయిన ఐఎఎస్ అధికారి సుప్రియా సాహుకు ఇటీవల అరిట్టపాటి ఆతిథ్యం ఇచ్చారు. 'వీరమ్మాళ్ తన జీవితమంతా ఈ గ్రామ అభివృద్ధికి ధారపోస్తూనే ఉన్నారు. గ్రామంలో పుట్టి, పెరిగి, పెండ్లి చేసుకున్న ఆమె తన యవ్వనంలో యువతులకు వ్యవసాయం కోసం రుణాలు పొందేందుకు, కుటుంబ వివాదాలను పరిష్కరించడంలో వారికి సహాయపడే స్వయం సహాయక బృందాలకు నాయకత్వం వహించారు' అంటూ సోషల్ మీడియా వేదికగా ఆమెను హృదయపూర్వకంగా అభినందిస్తూ ప్రశంసల వర్షం కురిపించారు ప్రియాంక. దాంతో యువతలో ఆమెకు ఫాలోయింగ్ పెరిగిపోతున్నది.

### ప్రజల కోసం తపిస్తూ...

'గ్రామానికి తిరిగి ఇవ్వాలనే తపన మా కుటుంబంలో ఎప్పుడూ ఉంటుంది. మా అన్నయ్య గ్రామ అభివృద్ధికి కృషి చేసాడు. నా భర్త ఒక ఏడాది మొత్తం పంచాయతీ వైస్ ప్రెసిడెంట్‌గా సేవలు అందించాడు' అంటుంది ఆమె. వీరమ్మాళ్ స్వయంగా పంచాయతీ ఎన్నికలకు 2006, 2011లో పోటీ చేసింది. చివరికి 2020లో తన 86 ఏండ్ల వయసులో మూడోసారి పోటీ చేసి గెలుపొందింది. 'గ్రామ ప్రజలు, ప్రత్యేకించి మహిళలు, వారి ఆశయాల పట్ల ఆమెకున్న అంకితభావాన్ని ప్రజలు గుర్తించారు. అందుకే ఆమెను పంచాయతీ అధ్యక్ష పదవికి ఎంపిక చేశారు. ప్రజల పట్ల తనకున్న శ్రద్ధను నిరూపించుకుంటూ వారి కోసం ఏండ్ల తరబడి శ్రమిస్తూ, గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ మంచి పేరును సంపాదించుకున్న' అని అరిట్టపట్టి గ్రామ అటవీ కమిటీ హెడ్ ఆర్ ఒడయన్ అంటున్నారు.

### ఎన్నో అడ్డంకులు ఉన్నప్పటికీ...

'నేను చివరకు నా ప్రజల జీవితాలను మార్చగల స్థితిలో ఉన్నాననే నమ్మకం వచ్చింది' అని ఆమె చెప్పారు. గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. తన మూడేండ్ల పదవీ కాలంలో వీరమ్మాళ్ నాలుగు నీటి ట్యాంకులు, నీటి వంతెనల నిర్మాణం చేసారు. కేంద్ర ప్రభుత్వ 'జల్ జీవన్ మిషన్' కింద 300 ఇళ్లకు తాగునీరు అందించడంలో సహాయం చేసింది. చాలా చోట్ల వీధి దీపాలు వెలిగించారు. పనికి రాకుండా ఉన్న ఎన్నో వీధి స్తంభాలను బాగుచేయించారు. గ్రామంలో తక్షణ అవసరాలైన విద్య, రహదారుల కోసం పనిచేయడం వీరమ్మాళ్‌కు పెద్ద సవాల్‌గా మారింది. ఎన్నో అడ్డంకులు ఉన్నప్పటికీ గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేసింది. అయితే గ్రామంలో బలంగా ఉన్న అధికార రాజకీయాలు, పితృస్వామ్యం నుండి తప్పించుకోలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. 'ప్రత్యర్థి నాయకులు, వారి మనుషులు గ్రామ అభివృద్ధి కోసం వీరమ్మాళ్ చేస్తున్న ప్రయత్నాలకు అడ్డంకులు సృష్టించారు. వారి నాయకులు చాలా మంది గతంలో గ్రామ పదవుల్లో ఉన్నారు. దాంతో ఆమె అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న ప్రాజెక్టులను నిలిపివేయడానికి, ఆలస్యం చేయడానికి వారు వారి బలాన్ని ఉపయోగించుకుంటున్నారు' అని ఒడయన్ చెప్పారు.

### పనులను అడ్డుకుంటున్నారు

60 ఏండ్ల నాటి శిథిలావస్థలో ఉన్న గ్రామ ప్రాథమిక పాఠశాలల స్థలంలో షెడ్యూల్డ్ కులాల మహిళలకు మరుగుదొడ్లు, రోడ్లు, కొత్త క్యాంపస్‌లు నిర్మించాలని ఎన్నో ఏండ్ల నుండి ప్రయత్నిస్తున్నానని వీరమ్మాళ్ చెప్పారు. 'గ్రామంలో చాలా పోరంబోకే భూమి ఉంది. రెవెన్యూ రికార్డుల పరిధిలోకి రాని భూమి ఉంది. మేము దాన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించాలని ప్రయత్నిస్తున్నాం. కానీ ప్రతిపక్ష అభ్యర్థులు, వారి వ్యక్తులు తమ బలంతో ఈ ప్రాజెక్టులను చేపట్టకుండా అడ్డుకుంటున్నారు. ఈ భూముల విషయంలో వారు గ్రామంలోని ప్రజలను కూడా ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తారు' అని ఒడయన్ చెప్పారు.

### పట్టువదలకుండా...

'అన్ని చోట్లా రాజకీయాలు ఉంటాయన్నది నిజమే. అయితే ఈ వయసులో నేను కోర్టుల చుట్టూ పరిగెత్తలేనని వారికి తెలుసు. అందుకే ఇక్కడ పరిస్థితి చాలా దారుణంగా ఉంది' అని వీరమ్మాళ్ అంటున్నారు. కానీ ఇంత వయసు వచ్చినా ఆమె తన పట్టుదలను మాత్రం విడిచిపెట్టలేదు. ప్రతిరోజూ ఆమె ఉదయం 5 గంటలకు నిద్రలేచి, తనే స్వయంగా వంట చేసుకుంటుంది. ఆఫీసులో తన అవసరం పెద్దగా లేనపుడు పొలంలో పని చేస్తుంది. ఈ భూమిపై నా కాలం ముగిసేలోపు నా గ్రామానికి నేను చేయగలిగినదంతా చేయాలనుకుంటున్నాను' అంటూ ఆమె తన మాటలు ముగించారు.





---

## మంత్రులకూ తెలవదట!

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తే చట్టసభలలో మహిళలకు మూడో వంతు సీట్లు రిజర్వు అవుతాయి. కానీ అందుకోసమే ఈ సమావేశాలా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

**ముందస్తు ఎన్నికల కోసమా?**

మరో ఊహాగానం ఏమంటే.. ప్రభుత్వం లోక్‌సభకు ముందుగానే ఎన్నికలు జరపబోతోందని మీడియాలో వచ్చిన కథనాలు. షెడ్యూల్ ప్రకారం అయితే లోక్‌సభకు వచ్చే ఏడాది ఏప్రిల్-మేలో ఎన్నికలు జరగాల్సి ఉంది. అంటే మరో ఏడెనిమిది నెలల సమయం ఉంది. 2004లో వాజ్‌పేయి ప్రభుత్వం చేసినట్లుగానే ఈ ఎన్నికలను కొంచెం ముందుకు జరపాలని ప్రభుత్వం భావిస్తోందని వార్తలు వస్తున్నాయి. అయితే వీటిని చాలా మంది నమ్మడం లేదు. ఎందుకంటే ముందస్తు ఎన్నికలకు వెళ్లిన వాజ్‌పేయి సర్కారుకు భంగపాటే ఎదురైంది.

**జమిలికి ఎన్నికలకా?**

ఇక మరో ఊహాగానం....ఒకే దేశం ఒకే ఎన్నిక. అంటే జమిలి ఎన్నికలు. దీని ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు లోక్‌సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి. వీటిలో స్థానిక ఎన్నికలను కూడా కలుపుతారా అనేది ఇంకా తేలడం లేదు. పైగా ఉప ఎన్నికల సంగతి ఏమిటి? అన్ని ఎన్నికలకూ కలిపి అవసరమైన ఈవీఎంలను ఎలా సమకూరుస్తారు? ఈ ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానాలు లేవు. వీటిని అధ్యయనం చేసేందుకే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. కానీ ఈ కమిటీ ప్రత్యేక సమావేశాల లోగా ఎలా నివేదిక ఇస్తుందన్నది ఇంకా తెలియదు.

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై వస్తున్నవన్నీ ఊహాగానాలే. ప్రత్యేక సమావేశాల గురించి మరో ఊహాగానం కూడా వినిపిస్తోంది. ఓబీసీ రిజర్వేషన్లలో ఉప కులాల వర్గీకరణను పరిశీలించేందుకు 2017లో ఓ కమిషన్ ఏర్పడింది. దానిని గురించి చర్చించేందుకే ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారని చెబుతున్నారు.

## రాజద్రోహం పిటిషన్లు రాజ్యాంగ ధర్మాసనానికి..

(మొదటిపేజీ తరువాయి)

శిక్షాస్మృతి నిబంధనల్లో మార్పులు చేర్పులు చేపడుతున్న నేపథ్యంలో విస్తృత ధర్మాసనానికి సిఫారసు చేయటాన్ని వాయిదా వేయాలన్న కేంద్ర ప్రభుత్వ అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. సంబంధిత పత్రాలను సీజేఐ ఎదుట ఉంచాలని, తద్వారా రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుపై తదుపరి చర్యలు తీసుకుంటారని రిజిస్ట్రీని ఆదేశించింది. భారత శిక్షాస్మృతిని పున్ణపరిశీలించడంపై సంప్రదింపులు కీలక దశలో ఉన్నాయని కేంద్రం చెప్పడంతో మే 1న ఈ పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ క్రమంలోనే ఆగస్టు 11న ఐపీసీ, సీఆర్ పీసీ, ఎవిడెన్స్ చట్టాలను వేరే కొత్త చట్టాలతో భర్తీ చేసేందుకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా లోక్‌సభలో మూడు బిల్లులను ప్రవేశపెట్టారు. కాగా, రాజద్రోహం సెక్షన్‌ను సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్. వి. రమణ 16 నెలల క్రితమే నిలుపుదల చేసిన విషయం తెలిసిందే. ఐపీసీలోని సెక్షన్ 124ఏ కింద ఎలాంటి కేసులూ నమోదు చేయొద్దని, వలస పాలకులు తెచ్చిన ఆ చట్టాన్ని సమీక్షించాలని ఆయన గతేడాది మే 11న కేంద్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేశారు.

## మళ్లీ మాదే అధికారం

(మొదటిపేజీ తరువాయి)

అంటే ఎంత దరిద్రంగా ఉంటుందో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందంటే కూడా అంతే దరిద్రంగా ఉంటుందని ఆయన కామెంట్ చేశారు. ప్రగతిభవన్ లో మంగళవారం ఆయన ప్రింట్ మీడియా రిపోర్టర్లతో చిట్ చాట్ చేశారు. తమ పార్టీ తొలి జాబితాను మూడు నెలల ముందే ప్రకటించే సరికి ప్రతిపక్షాలు అయోమయంలో పడ్డాయని తెలిపారు. వారికి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో తెలియదనీ, అవి ఢిల్లీ బానిస పార్టీలంటూ విమర్శించారు. తెలంగాణకు మోడీ ఒక్క పైసా ఇవ్వకున్నా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అడగవని విమర్శించారు. బీజేపీ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే జమిలీ ఎన్నికలంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ అవగాహనలో ఉన్నాయనీ, అందుకే ఒకరినొకరు విమర్శించుకోరని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిణామాలు వారి తలనొప్పి అంటూ తమకెలాంటి సంబంధం లేదని వ్యాఖ్యానించారు.

## కౌలు రైతులను గుర్తించాల్సిందే...

(మొదటిపేజీ తరువాయి)

న్యాయసమ్మతమైనవి అన్నారు. వారి పోరాటానికి సీపీఐ(ఎం) మద్దతు ఇస్తోందన్నారు. కౌలు రైతుల సమస్యలను సర్కారు విస్మరిస్తున్నదని చెప్పారు. కౌలు రైతు చట్టాన్ని అమలు చేయడంతోపాటు వారిని గుర్తించాలని కోరారు. ఆనాడుచంద్రబాబు కూడా పేదల భూములను కార్పొరేట్‌కు అప్పగించేందుకు ప్రయత్నించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో కౌలు రైతులు లేరంటూ సీఎం కేసీఆర్ చెబుతున్నారనీ, ఇంకా కనువిప్పు కలగలేదన్నారు. సీపీఐ(ఎం) అధికారంలో ఉన్న సమయంలో కౌలు రైతుల కోసం 'ఆపరేషన్ బర్గా' పేరుతో హక్కులు కల్పించామన్నారు. ప్రస్తుతం కేరళలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం కూడా 'కుటుంబ శ్రీ' పేరుతో కౌలు రైతులకు అండగా ఉంటున్నదని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాటం ఫలితంగానే కౌలుదార్లకు చట్టాలు వచ్చాయని గుర్తు చేశారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కౌలు రైతుల సమస్యలకు పరిష్కారం చూపడం లేదన్నారు. అనేక పోరాటాల ఫలితంగానే కౌలు రైతు చట్టాన్ని సాధించామని తెలిపారు. ఆ చట్టంతో కౌలు రైతుకు బ్యాంక్ రుణాలు, పంట అమ్ముకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. వారిని గుర్తించాలంటూ లోకాయుక్తలో కేసు వేశామనీ, అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. ఆ తీర్పును అమలు చేయాలని ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో కమ్యూనిస్టులు పోరాటం చేశారని తెలిపారు. ఈ అంశాన్ని తమ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చుతామన్నారు. సీపీఐ (ఎం-ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్ మాట్లాడుతూ కౌలు రైతుల కౌలు తగ్గించేందుకు కృషి చేయాల్సిన అవసరముందని చెప్పారు. వారిని ఉద్యమంలో భాగస్వాములను చేయాలన్నారు. సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన సీఎం కేసీఆర్ కౌలు రైతుల లెక్కలు ఎందుకు తీయడం లేదని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

రైతు బంధు పేరుతో భూస్వాములకు వేల కోట్లు కట్టబెట్టిన సీఎం కౌలు రైతులకు మాత్రం అన్యాయం చేశారని తెలిపారు. కౌలు రైతులు మరణిస్తే ప్రభుత్వం పరిహారం కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్యవేదిక నాయకులు కన్నెగంటి రవి, విస్కా కిరణ్, కొండల్ సమన్వయపరిచారు. ఎస్‌డీఎఫ్ నేత వెంకటరెడ్డి, టీజేఎస్ నేత లక్ష్మి అంబటి నారాయణ, సత్యవతి, జక్కుల వెంకటయ్య, సోమిడి శ్రీనివాస్, కోండల్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.

## కేటీఆర్‌కు రాజకీయ నాలెడ్జ్ లేదు

(మొదటిపేజీ తరువాయి)

తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి తెలంగాణ ద్రోహులను తీసేయాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర ఒక శాతం మాత్రమేనన్నారు. రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కేసీఆర్ 115 మంది అభ్యర్థులను ప్రకటించి ఒక్కొక్కరికీ రూ.10 కోట్లు ఇచ్చి పంపించారని ఆయన ఆరోపించారు. మేము తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమం చేస్తున్న సమయంలో కేటీఆర్ అమెరికాలో ఉన్నారని తెలిపారు. చంద్రబాబు మంత్రి పదవి ఇవ్వకపోవడంతోనే కేసీఆర్ బయటకు వచ్చి పార్టీ పెట్టారని గుర్తు చేశారు. మేమూ తెలంగాణ కోసం కొట్లాడామని తెలిపారు.సోనియాను ఒప్పించి సాధించామన్నారు. 'కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక అసెంబ్లీలో మాట్లాడిన మాటల రికార్డులను కేటీఆర్ వినాలి. సోనియాగాంధీ వల్లే తెలంగాణ వచ్చిందంటూ కేసీఆరే అన్నారు. సోనియా పాత్ర లేదంటూ కేటీఆర్ అంటున్నాడు. తెలంగాణ ఉద్యమం కోసం చలించి సోనియా తెలంగాణ ఇచ్చింది. సోనియాపై, కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం కేటీఆర్‌కి తగదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిందో చెప్పాలి. ఎన్నికలు వస్తున్నాయనే పూర్తికాకుండానే పాలమూరు ప్రాజెక్టు ప్రారంభిస్తున్నారు.' అని విమర్శించారు. దానం నాగేందర్ కట్టె పట్టుకుని తెలంగాణ ఉద్యమకారులను కొట్టారని గుర్తు చేశారు. ఆరేయ్ కేసీఆర్...ఫుట్‌బాల్ లాగా తంతాను అన్న తలసాని మంత్రి ఎలా అయ్యాడు?అని నిలదీశారు. పార్లమెంట్‌లో తెలంగాణ కోసం ఒక్కసారైనా కేసీఆర్ మాట్లాడాడా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటులో సోనియా పాత్ర లేకపోతే కేసీఆర్ కుటుంబం సోనియాను ఎందుకు కలిశారు? ఎందుకు గ్రూప్ ఫోటో దిగారని ప్రశ్నించారు. మహమూద్ అలీ, పద్మ దేవేందర్‌రెడ్డిని బానిసలాగ చూసింది నిజం కాదా? మంత్రులకు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం బానిసత్వం కాదా? దట్టీలు కట్టడానికి తప్ప మహమూద్ అలీ దేనికి పనికిరాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా ముఖ్యమంత్రులవుతారనీ, బీఆర్ఎస్ పార్టీలో ఇప్పుడు కేసీఆర్, తర్వాత కేటీఆర్, ఆ తర్వాత హిమాన్ష్ ముఖ్యమంత్రి అవుతారని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు.

## కస్తూర్బాలో ఫుడ్ పాయిజన్

(మొదటిపేజీ తరువాయి)

ఆస్పత్రిలో చేర్పించారు. కేజీబీవీ పాఠశాలలో 272 మంది విద్యార్థినులు ఉండగా, ఎప్పటిలాగే సోమవారం రాత్రి 7 గంటలకు భోజనం చేసి పడుకున్నారు. రాత్రి 11 గంటల సమయంలో 103 మంది విద్యార్థులు వాంతులు, విరోచనాలతో తీవ్ర అస్వస్థతకు గురికాగా పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి సమాచారం అందించగా.. వారు హాస్టల్‌కి వచ్చి విద్యార్థులకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం విద్యార్థులను అంబులెన్స్‌లలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆస్పత్రికి వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌లకు సూచించారు. ఈ ఘటనపై మంగళవారం ఉదయం డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ రమేష్, డీఈవో దుర్గాప్రసాద్, ఎంపీడీవో రాజేశ్వర్, తహసీల్దార్ వెంకటరమణ, ఎంఈఓ స్వామి, డిప్యూటీ తహసీల్దార్, రాజశేఖర్, ఎస్ఐ హరిబాబు.. కస్తూర్బా పాఠశాలకు చేరుకొని పాఠశాల పరిసరాలతో పాటు వంట గదిని పరిశీలించారు. భోజన నిర్వాహకులను విచారించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు భయాందోళనతో పాఠశాలకు చేరుకోగా.. కోలుకున్న విద్యార్థులను వారితో ఇండ్లకు పంపించారు. కాగా, ఇదే పాఠశాలలో విద్యార్థులను ఎలుకలు కొరికిన ఘటన మరువక ముందే మరో ఘటన చోటుచేసుకోవడంతో తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. పట్టణ కేంద్రానికి సుదూరాన ఉన్న ఈ పాఠశాలకు పాఠశాలకు రెగ్యులర్ ప్రత్యేక అధికారి లేకపోగా, ఇన్‌చార్జి అధికారి పట్టించుకోకపోవడంతో పాటు పై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. 15 రోజుల క్రితం రెగ్యులర్ ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పజెప్పినా ఇప్పటికి చార్జ్ తీసుకోకపోవడం వీరి అలసత్వానికి నిదర్శనం.

**మెనూలో మార్పే కారణమా..?**

విద్యార్థులకు ప్రతిరోజూ అందించే మెనూలో మార్పు వల్లే ఘటన జరిగినట్టు అధికారులు తెలిపినట్టు సమాచారం. సోమవారం ఉదయం అల్పాహారంలో చింతపండు రసం, మధ్యాహ్నం బీరకాయ, కోడిగుడ్డు పెట్టారు. మెనూలో సోమవారం గుడ్డు లేకున్నా గుడ్డు పెట్టడంతో ఉదయం పెట్టిన అల్పాహారంతో ఫుడ్ పాయిజన్ అయినట్టు నిర్ధారణకు వచ్చారు.

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : మంత్రి**

భీంగల్ కస్తూర్బా పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనపై మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుకు ఆదేశించారు. నిజామాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంటెండ్ ప్రతిమారాజ్‌తో మాట్లాడి విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## రెండ్రోజుల్లో ఆర్టీసీ బిల్లుకు ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

ప్రచారం చేసిన ప్రభుత్వం, ఇప్పుడు 25 రోజులకు పైగా తనవద్దే ఎందుకు పెండింగ్‌లో పెట్టుకుందని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశాక, కార్మికులకు అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయనీ, వాటన్నింటినీ క్రోడీకరించి 33 సూచనలతో ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చామన్నారు. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, పరిష్కారాలు సూచిస్తూ బిల్లులో పొందుపర్చాలని కోరారు. గతంలో రాజ్‌భవన్ ముట్టడికి పిలుపు ఇచ్చిన నేతలు ఇప్పుడు ప్రగతిభవన్ ముట్టడికి ఎందుకు పిలుపు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. ఆర్టీసీలోని ఇతర కార్మిక సంఘాలు కూడా జేఏసీలోకి రావాలనీ, విలీనం తర్వాత ఉత్పన్నమయ్యే పరిస్థితులపై ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గవర్నర్‌ను కలిసిన వారిలో జేఏసీ కన్వీనర్ కే హన్మంతు, కో కన్వీనర్లు ఎమ్ నరేందర్, పీ హరికిషన్, అబ్రహం, సురేష్, శర్మ, శంకర్ ఉన్నారు.

## యూసీసీకి వ్యతిరేకంగా తీర్మానించనున్న నాగాలాండ్

(మొదటిపేజీ తరువాయి)

సంప్రదాయాలు, సంస్కృతులకు నెలవైన భారతదేశంలో ఇలాంటి చట్టాన్ని తీసుకురావడం నిష్ప్రయోజనమని, పైగా అది ప్రతికూల ఫలితాన్ని ఇస్తుందని తెలిపారు. ఒకవేళ పార్లమెంటు యూసీసీని ఆమోదిస్తే రాజ్యాంగంలోని ఆర్టికల్ 371 (ఏ) కింద నాగాలాండ్‌కు మినహాయింపు లభిస్తుందని ఆయన గుర్తు చేశారు. నాగాల మత, సామాజిక పద్ధతులకు సంబంధించిన వ్యవహారాలకు పార్లమెంట్ చట్టాలు వర్తించబోవని స్పష్టం చేశారు. బెంగాల్ ఈస్ట్రన్ ఫ్రాంటియర్ రెగ్యులేషన్ చట్టం మేరకు యూసీసీ నుండి నాగాలాండ్‌ను మినహాయించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి నైఫియూ రియో చెప్పారు. ఈ చట్టం ప్రకారం నాగాలాండ్‌కు న్యాయ, కార్యనిర్వాహక, పరిపాలనా సంబంధమైన అధికారాలు సంక్రమించాయని, భూ సంబంధమైన విషయాలలో స్వయం నిర్ణయధికారం కూడా ఉన్నదని వివరించారు.

## అంగన్వాడీ కేంద్రాలుగా మినీ అంగన్వాడీలు

(మొదటిపేజీ తరువాయి)

లక్ష రూపాయలు, హెల్పర్లకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్టు ప్రకటించింది. 50 ఏండ్ల లోపు వారికి రూ.2 లక్షల ఇన్సూరెన్స్, 50 ఏండ్లకు పైబడిన వారికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియాను ఇవ్వనున్నట్టు తెలిపింది. దురదృష్టవశాత్తు విధుల్లో ఉన్న టీచర్లు మరణిస్తే తక్షణ సహాయం కింద రూ.20 వేలు, హెల్పర్లు మరణిస్తే రూ.10 వేలు ఇవ్వనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవోలు, ఉత్తర్వులు జారీ చేస్తూ అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు తీపికబురు అందించింది. అదే సమయంలో అంగన్వాడీ టీచర్లు, వర్కర్లకు రిటైర్మెంట్ వయసు 65 ఏండ్లకు పెంచింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 30 నాటికి 65 ఏండ్ల రిటైర్మెంట్ వయస్సును నిర్దేశించింది. అంగన్వాడీ టీచర్లు, వర్కర్లకు పదవీ విరమణ తర్వాత ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంగన్వాడీలపై పనిభారం తగ్గించేందుకుగా యాప్‌ను సరళతరం చేస్తామని హామీనిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న డిమాండ్లను నెరవేర్చామని ప్రకటించింది. ఈ జీవోల అమలుతో ప్రభుత్వంపై రూ.115 కోట్ల భారం పడనున్నట్టు తెలిపింది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకున్న సీఎం కేసీఆర్‌కు మంత్రి సత్యవతి రాథోడ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అంగన్వాడీలకు పెద్ద పీట వేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇప్పటికే అంగన్వాడీలకు మూడుసార్లు వేతనాలు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అంగన్వాడీల వేతనాల్లో కేంద్రం వాటా 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాల వాటా 10 శాతం ఉండేదన్నారు. మోడీ సర్కారు తన వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల వాటాలను 10 శాతం నుంచి 40 శాతానికి పెంచి కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పుకుంటున్నదని విమర్శించారు. రాష్ట్రంలో పెరిగిన వేతనాల ప్రకారం కేంద్ర వాటా 60 శాతం ఉండాల్సి ఉండగా.. అంగన్వాడీ టీచర్ల వేతనాల్లో 19 శాతం, హెల్పర్ల వేతనాల్లో 17 శాతం మాత్రమే ఇస్తున్నదని తెలిపారు. రాష్ట్రం వాటా కింద వేతనాల్లో 40 శాతం ఇవ్వాల్సి ఉండగా.. టీచర్ల వేతనాల్లో 80 శాతం, హెల్పర్ల వేతనాల్లో 82 శాతం ఉండటం సీఎం కేసీఆర్ ఔదార్యానికి, అంగన్‌వాడీలపై ఆయనకు ఉన్న ప్రేమకు నిదర్శనమని పేర్కొన్నారు.

# నవచిత్రం



## పొలిటికల్ ఎంటర్‌టైనర్

అభయ్ నవీన్ హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహించిన సినిమా 'రామన్న యూత్'. ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఫైర్ ఫ్లై ఆర్ట్స్ సంస్థ నిర్మించింది. ఈ సినిమా ఈ నెల 15న విడుదలకు సిద్ధమవుతోంది.

ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో హీరో విశ్వక్ సేన్, ప్రియదర్శి, తిరువీర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హీరో, దర్శకుడు అభయ్ నవీన్ మాట్లాడుతూ, సినిమా తీయాలనే నా కల నెరవేరింది. మంచి సినిమా చేశామనే ధైర్యాన్ని మాకు మొదట ఇచ్చింది సిల్లీ మాంక్స్ అనిల్. ప్రీ రిలీజ్ చేసి, రిలీజ్ డేట్ అనౌన్స్ చేసుకోవడమే పెద్ద సక్సెస్. ఈ నెల 15 నా లైఫ్‌లో స్పెషల్ డే. ఆ రోజును మా నాన్నకు అంకితమిస్తా' అని తెలిపారు.

'చరిత్ర సృష్టించే సినిమాలకు బడ్జెట్ ఇంత ఉండాలనే అవసరం లేదు అని పెళ్లి చూపులు, అర్జున్ రెడ్డి, బలగం, మసూద, ఫలక్ నుమా దాస్ వంటి ఎన్నో సినిమాలు ప్రూవ్ చేశాయి. రామన్న యూత్‌కు అలాంటి మ్యాజిక్ వర్కవుట్ అవ్వాలని కోరుకుంటున్నా. పొలిటికల్ నాలెడ్జ్ రూరల్ యూత్‌కు ఎక్కువగా ఉంటుంది. అలాంటి ఫ్లేవర్ ఈ సినిమాలో తీసుకొచ్చాడు అభయ్' అని హీరో విశ్వక్ సేన్ చెప్పారు.

## కుటుంబమంతా హాయిగా నవ్వుకుంటారు

కథానాయకుడు రవితేజ ప్రొడక్షన్ బ్యానర్ ఆర్‌టి టీమ్ వర్క్స్‌లో వస్తున్న మరో కాన్సెప్ట్ బేస్డ్ చిత్రం 'ఛాంగురే బంగారురాజా'. సతీష్ వర్మ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని ఫ్రేమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మించారు. కార్తీక్ రత్నం, గోల్డీ నిస్సీ జంటగా నటించారు. వినాయక చవితి సందర్భంగా ఈ చిత్రం ఈనెల 15న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరో కార్తీక్ రత్నం మీడియాతో మాట్లాడుతూ, 'ఇది హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. కామెడీ, థ్రిల్, యాక్షన్ అన్నీ ఉంటాయి. కుటుంబం అంతా ఎలాంటి ఇబ్బంది లేకుండా హాయిగా చూడదగ్గ చిత్రం. చాలా నవ్విస్తుంది. కొన్ని కొండ ప్రాంతాల్లో రంగురాళ్ళు దొరుకుతాయి. అయితే అవి నిషిద్ధ ప్రాంతాలు. కానీ కొంతమంది రిస్క్ చేసి అక్కడ రంగురాళ్ళ కోసం తవ్వకాలు చేస్తారు. కొనుక్కునే వాళ్ళు కూడా అక్కడికే వస్తారు.



కార్తీక్ రత్నం

ఈ కథ బ్యాక్‌డ్రాప్ కూడా ఆ నేపథ్యంలో ఉంటుంది. ఇందులో ఓ నాలుగు గ్యాంగ్‌లు ఉంటాయి. దాదాపు సినిమా అంతా గ్యాంగ్‌ల ఛేజింగ్, ఆ ఛేజింగ్‌లో కూడా కామెడీ ఉండటం ప్రత్యేకత. ఇందులో ఒక జర్మన్ షెఫర్డ్ డాగ్ ఉంటుంది. దానికి సునీల్ వాయిస్ ఇచ్చారు. అది ఈ పాత్రలపై ఎలాంటి ఇంపాక్ట్ చూపిస్తుంది అనేది కూడా బాగుంటుంది. దర్శకుడు సతీష్‌వర్మ ఈ కథ చెప్పినప్పుడు ఎంత థ్రిల్ అయ్యానో, ఈ సినిమాని రవితేజ నిర్మిస్తున్నారని చెప్పగానే చాలా ఎగ్జైట్ అయ్యాను. రవితేజ సినిమా చూశారు. ఆయనకు చాలా బాగా నచ్చింది. నేను చేసిన బంగారురాజు పాత్రతోపాటు నాది వెరైటీ టైమింగ్ అని రవితేజ మెచ్చుకున్నారు. ప్రస్తుతం నేను చేసిన 'శ్రీరంగనీతులు' విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రకాష్‌రాజ్, ఎఎల్ విజయ్ కలిసి ఒక సినిమా నిర్మిస్తున్నారు. ఇందులో తెలుగు వెర్షన్‌లో నటిస్తున్నాను.

## అద్భుతమైన యాక్షన్ సినిమా



సిల్వెస్టర్ స్టాలోన్

యాక్షన్ స్టార్ సిల్వెస్టర్ స్టాలోన్ ప్రధాన పాత్ర పోషించిన ఎక్స్‌పెండబుల్స్-4 విడుదలకు సిద్ధమైంది. ఈ ఎక్స్‌పెండబుల్ సిరీస్ డేవిడ్ కల్లాహం సృష్టించిన పాత్రల ఆధారంగా, అలాగే స్పెన్సర్ కోహెన్, విమ్మర్, డాగర్‌హార్ట్ కథ ఆధారంగా, కర్ట్ విమ్మర్, టాడ్ డాగర్‌హార్ట్, మాక్స్ ఆడమ్స్ స్క్రీన్ ప్లే నుండి స్కాట్ వా దర్శకత్వం వహించిన అమెరికన్ యాక్షన్ చిత్రమిది. ఇది 'ది ఎక్స్‌పెండబుల్స్ 3'కి సీక్వెల్. ఈ సినిమా ఇంగ్లీష్, తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఈనెల 22న విడుదల కానుందని పివిఆర్ పిక్చర్స్ తెలియజేసింది. ఈ చిత్రానికి మల్టీవిజన్ మల్టీమీడియా ఇండియా ప్రై. లిమిటెడ్ సమర్పణ.

'ది ఎక్స్‌పెండబుల్స్' మొదటి సిరీస్ (2010)లో జాసన్ స్టాథమ్, జెట్ లీ నటించగా, 'ఎక్స్‌పెండబుల్స్ 2' (2012)లో జెట్ లీ, బ్రూస్ విల్లిస్, లియామ్ హేమ్స్‌వర్త్ నటించారు. అలాగే 'ఎక్స్‌పెండబుల్స్ 3' (2014)లో ఆంటోనియో బాండెరాస్, మెల్ గిబ్సన్ ముఖ్య పాత్రలను పోషించగా, ఈ 4వ సిరీస్‌లో టోనీ జా, మేగాన్ ఫాక్స్, ఐకో ఉవైస్ ఉన్నారు. యుఎస్ఎ, రష్యా మధ్య యుద్ధాన్ని నివారించడానికి, డేర్-డెవిల్ ది ఎక్స్‌పెండబుల్స్ జట్టు- నిరోధించే అద్భుతమైన మిషన్‌తో ఈ చిత్రం సాగుతుంది. సుర్టో రహ్మత్ (ఇకో ఉవైస్) నేతృత్వంలోని ఉగ్రవాద సంస్థ లిబియాలోని రసాయనాల కర్మాగారం నుండి అణు క్షిపణి డిటోనేటర్లు ధనికులకు అమ్ముతారు. రెండు సూపర్ పవర్స్, ఎక్స్‌పెండబుల్స్ బృందం రంగంలోకి దిగి ముందుకు సాగుతుంది. సిల్వెస్టర్ స్టాలోన్, జాసన్ స్టాథమ్, డాల్ఫ్ లండ్‌గ్రెన్, మేగాన్ ఫాక్స్, జాక్సన్, టోనీ జా, ఐకో ఉవైస్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ-టిమ్ మారిస్-జోన్స్, సంగీతం-

## మహిళలకు స్పెషల్ షో



అనుష్క

నవీన్ పొలిశెట్టి. అనుష్క జంటగా నటించిన చిత్రం 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'. ఈ సినిమా రీసెంట్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది.

క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులు, స్టార్ హీరోలు, హీరోయిన్స్, డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్ నుంచి ప్రశంసల్ని, విమర్శకుల నుంచి అభినందనల్ని అందుకుందీ చిత్రం. రెండు తెలుగు రాష్ట్రాల్లో స్టడీ కలెక్షన్స్ సాధిస్తూ, యూఎస్‌లో వన్ మిలియన్ మార్క్ అందుకుందీ సినిమా.

తమ సినిమాను ఇంతగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు, సినీ ప్రియులకు, ఇండస్ట్రీ సెలబ్రిటీస్‌కు కథానాయిక అనుష్క కృతజ్ఞతలు తెలిపారు. ఈ గురువారం ఏపీ, తెలంగాణలోని మహిళల కోసం 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' స్పెషల్ షో ప్రదర్శించబోతున్నారు. ఈ నేపథ్యంలో అనుష్క మాట్లాడుతూ, 'మా సినిమాను ఇంతగా ఆదరిస్తున్నందుకు థ్యాంక్స్. మీ మెసేజెస్, ట్వీట్స్, ప్రేమ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఈ గురువారం ఏపీ, తెలంగాణలోని థియేటర్స్‌లో లేడీస్ కోసం మా మూవీ స్పెషల్ షో ప్రదర్శిస్తున్నాం. మీ ఇంట్లో చిన్నవాళ్లను, పెద్ద వాళ్లను ఈ స్పెషల్ షోకు తీసుకువెళ్లండి. మీ రెస్పాన్స్ కోసం వేచి చూస్తుంటాను' అని చెప్పారు.

రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కథతో ఈ చిత్రాన్ని యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ నిర్మాణంలో దర్శకుడు మహేష్ బాబు.పి తెరకెక్కించారు.

## అక్టోబర్ 6న రిలీజ్

నిర్మాత ఏ.ఎం.రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి నిర్మిస్తున్న చిత్రం 'రూల్స్ రంజన్'. కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి రత్నం కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. రింకు కుక్రెజ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పాటలకు, ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా విడుదలైన చిత్ర ట్రైలర్ ప్రేక్షకులను వినోదంలో ముంచెత్తింది. 'రూల్స్ రంజన్' నుంచి విడుదల అవుతున్న ప్రతీ ప్రచార చిత్రం సినిమా చూడాలనే ఆసక్తిని రెట్టింపు చేస్తోంది. పూర్తి స్థాయి వినోద భరితంగా రూపొందుతోన్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 6న థియేటర్లలో భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు దర్శక, నిర్మాతలు తెలిపారు. చిత్ర కథ, దానికి అనుగుణంగా సాగే సన్నివేశాలు, వాటికి తగ్గట్లుగా సంభాషణలు, వీటన్నింటినీ స్థాయిని పెంచే రీతిలో నేపథ్య సంగీతం, సందర్భానుసారంగా సాగే పాటలు ప్రేక్షకుడిని అమితంగా ఆకట్టుకుంటాయని నిర్మాతలు చెప్పారు.


ఈ చిత్రానికి డీఓపీ: దులీప్ కుమార్, ఆర్ట్ డైరెక్టర్ : ఎం.సుధీర్, ఎడిటర్ :వరప్రసాద్.



నేహా శెట్టి, కిరణ్ అబ్బవరం




# శస్త్రచికిత్స లేకుండా మోకాలి నొప్పికి చికిత్స




నవతెలంగాణ-సంతోష్‌నగర్

మోకాలి నొప్పి అనేది ఈ రోజుల్లో అన్ని వయసుల వ్యక్తులను ప్రభావితం చేసే బలహీనపరిచే పరిస్థితి. జీవిత నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నది. దాని కోసం కొన్ని సందర్భాల్లో శస్త్రచికిత్స అవసరం కావచ్చు. మోకాలి నొప్పిని నిర్వహించడానికి అనేక శస్త్రచికిత్స పద్ధతులు ఉన్నాయి. ఇవి ఉపశమనాన్ని అందించడంలో మరియు చలనాన్ని మెరుగుపరచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

సంకేతాలు, లక్షణాలు ప్లేట్‌లెట్ రిచ్ ప్లాస్మా (పీఆర్‌పీ) స్నాయువులు, మదులాస్థి, ఎముకలతో కూడిన వివిధ కండరాల కణజాల గాయాలకు జీవ చికిత్సను సూచిస్తుంది. ఇది మొత్తం రక్తం కంటే ఎక్కువ ప్లేట్‌లెట్ సాంద్రత కలిగిన ఆటోలోగస్ రక్తం యొక్క శుద్ధి చేయబడిన ఉత్పత్తి.

**పీఆర్‌పీ ఏ పరిస్థితులకు చికిత్స చేయవచ్చు?**

ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మా ఇంజెక్షన్లను ఉపయోగించడం ద్వారా వైద్యం ప్రక్రియను గణనీయంగా మెరుగుపరచవచ్చు. పీఆర్‌పీ ఇంజెక్షన్‌ను ఉపయోగించి కింది పరిస్థితులను నిర్వహించవచ్చు . కీళ్ల గాయాలు.. ముఖ్యంగా మోకాలి కీళ్ళు, భుజం కీళ్ళు రొటేటర్ కఫ్ కన్నీళ్ల వల్ల భుజం నొప్పి వస్తుంది.

**అకిలెస్ స్నాయువు చీలికలు**

టెండినిటిస్ లేదా టెన్నిస్ ఎల్బో లేదా గోల్ఫర్స్ ఎల్బో వంటి మదు కణజాల గాయాలను, చిరిగిన స్నాయువులు.

**దీర్ఘకాలిక టెండీనోసిస్**

కండరాల గాయాలు, ఆర్థరైటిస్ సంబంధిత నొప్పి. మోకాలిని వంగడం లేదా పూర్తిగా నిర్ధారుగా చేయడంలో అసమర్థత బలహీనత లేదా అస్థిరత షాపింగ్ లేదా క్రంచింగ్ శబ్దాలు, వాపు, దఢత్వం అసౌకర్యం కారణంగా కుంటుట స్పర్శకు, ఎరుపు, వెచ్చదనం ఉమ్మడి లైన్ చుట్టూ సున్నితత్వం, అనుబంధ హిప్, చీలమండ నొప్పి

**మోకాలి నొప్పికి చికిత్స పద్ధతులు**

**ఫిజికల్ థెరపీ :** మోకాలి నొప్పి నిర్వహణలో ఫిజికల్ థెరపీ ఒక ముఖ్యమైన సాధనం. ఫిజికల్ థెరపిస్ట్ చలన పరిధిని మెరుగుపరచడానికి, మోకాలి కీలు చుట్టూ కండరాలను బలోపేతం చేయడానికి, మంటను తగ్గించడానికి వ్యాయామాలను అందించవచ్చు. ఈ వ్యాయామాలు లైసెన్స్ పొందిన ఫిజికల్ థెరపిస్ట్ మార్గదర్శకత్వంలో ఇంట్లో లేదా క్లినిక్‌లో చేయవచ్చు. బరువు తగ్గడం, అధిక



బరువు మోకాలి కీలుపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది నొప్పి, వాపుశ్రీకు దారితీస్తుంది. ఆహారం, వ్యాయామం ద్వారా బరువు కోల్పోవడం మోకాలి కీలుపై భారాన్ని తగ్గిస్తుంది, అలాగే నొప్పి లక్షణాలను మెరుగుపరుస్తుంది.

**జీవనశైలి మార్పులు:** మోకాలి నొప్పిని తీవ్రతరం చేసే చర్యలను నివారించడం లేదా వ్యక్తి కూర్చునే లేదా నిలబడే విధానాన్ని మార్చడం. వంటి సాధారణ జీవనశైలి మార్పులు నొప్పి లక్షణాలను, తగ్గించగలవు.


**ఆహారం:** మొలకలు, ఓట్స్, జావర్ రోటీ, సలాడ్లు, పండ్లు, ఫైబర్ అధికంగా ఉండే ఆహారంతో పాటు సలాబ్, నూనె పరిమితం చేయబడిన ఆహారం వాపును తగ్గిస్తుంది. పరాయపడిన కీళ్ళు, స్నాయువులు లేదా మదు కణజాలాన్ని నయం చేయడానికి పీఆర్‌పీ థెరపీ మీ రక్తం నుండి ప్లాస్మాను ఉపయోగిస్తుంది. ప్లేట్లెట్-రిచ్ ప్లాస్మా (పీఆర్‌పీ) ఇంజెక్షన్లు మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్ (సీఏ)కి సంబంధించిన నొప్పిని నిర్వహించడానికి ఒక కొత్త చికిత్స,

**హైలురోనిక్ యాక్ష :** హైలురోనిక్ యాసిడ్ అనేది కీళ్లలో సహజం పదార్థాన్ని పోలి ఉంటుంది. ఇది కీళ్లలో లూబ్రికెంట్ మరి పనిచేస్తుంది. కీళ్ళు సరిగ్గా పనిచేయడం జరుగుతుంది. ఈ ఔషధం వైద్యుని తక్షణ పర్యవేక్షణలో "నిర్వహిస్తారు.

**క్యాన్సర్ లాగా రిజినిక్స్ విధానాలు :** రిజిని (క్ష్మవస్త్రవఅవ) విధానాలు అనేది శస్త్ర చికిత్సలు కాని చికిత్సలు, ఇవి మోకాలి కీళ్లనొప్పులు, గాయాలకు చికిత్స చేయ డానికి వ్యక్తి శరీరం యొక్క సొంత వైద్యం చేసే ఏజెంట్లను ఉపయోగిస్తాయి. వీటిలో నెలవంక కన్నీరు, చెరిగిన ఏసీఎల్ ఉన్నాయి. రోగులు తగ్గిన నొప్పి మరియు "మెరుగైన పనితీరు నుంచి ప్రయోజనం పొందుతారు. శస్త్రచికిత్స, మో కాలి మార్పిడిని నివారిం చడంలో వారికి సహాయపడతారు.

**- డా. బాలరాజు నాయుడు**

**మొబైల్ నెం : 9502792322**















Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

**నవతెలంగాణపై స్పందన**
**ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016**

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

**అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.**

## హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్లు | - 59,830 | | --- |
| క్యారెట్లు | - 54,840 | | --- |
| కిలో వెండి | - 78,000 | ▲ | 500 |



## చికెన్ ధరలు
## హైదరాబాద్
### బ్రాయిలర్ చికెన్

| | |
|---|---|
| ఫారం రేటు | రూ. 141 |
| రిటైల్ (లైవ్) | రూ. 163 |
| స్కిన్‌తో | రూ. 236 |
| స్కిన్‌లెస్ | రూ. 269 |

# పాదచారుల భద్రతకు పెద్దపీట

## హైదరాబాద్ నగరంలో మరిన్ని పెలికాన్ సిగ్నల్స్

- ప్రస్తుతం 78 చోట్ల పెలికాన్ సిగ్నల్స్
- ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

హైదరాబాద్ మహానగరంలో జనాభా పెరుగుదలతోపాటు వాహనాల సంఖ్య అధికమై.. ట్రాఫిక్ ఇబ్బందులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి.. బయటికెళ్లితే.. ట్రాఫిక్‌లో ఇరుక్కుని గమ్యస్థానం చేరేసరికి గంటల సమయం పడుతోంది. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాలూ పెరుగుతున్నాయి. కొందరు వాహనదారులు అడ్డదిడ్డంగా వాహనాలు నడిపించడం, మరికొందరు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, ఇంకొందరు రెడ్‌సిగ్నల్స్ వద్ద వాహనాలను ఆపకుండా దూసుకెళ్తుండటంతో ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయి. అందులో మరణాల్లో పాదచారులవి అధిక సంఖ్యలో ఉంటున్నాయి.

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో రద్దీగా ఉండే రోడ్లపై పాదచారులు రోడ్డు దాటాలంటే గగనంగా ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఉదయం 6గంటల నుంచి రాత్రి 12గంటల వరకు కూడా ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదాల మరణాలలో దాదాపు 60కిపైగా పాదచారుల మరణాలే ఉన్నాయి. ఫుట్‌పాత్‌లను అక్రమించే వారిపై చర్యలు తీసుకుంటూ.. ఫుట్‌పాత్‌లను విస్తరిస్తున్నా రోడ్డు ప్రమాదా లు మాత్రం ఆగడం లేదు. ముఖ్యంగా పాదచారులకు సురక్షితమైన ప్రయాణం, వారి భద్రతలో భాగంగా పోలీస్‌శాఖ, జీహెచ్‌ఎంసీ సంయుక్తంగా కార్యాచరణ అమలు చేస్తున్నాయి. సేఫ్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా రూ.8.5 కోట్లతో ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 78 చోట్ల పెలికాన్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. గత మేలో నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ట్యాంక్‌బండ్‌పై సిగ్నల్స్ ప్రారంభించారు.

**కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం**

ఏ.టీ.ఎస్.సీ, పెలికాన్ సిగ్నల్స్ మొత్తం 404 ఏర్పాటు చేశారు. అందులో 169 పాత సిగ్నల్స్ కాగా 113 కొత్త ఏ టీ.ఎస్.సీ సిస్టమ్ ద్వారా మొత్తం 282 సిగ్నల్స్‌తోపాటు పాదచారుల భద్రత కోసం 78 పెలికాన్ సిగ్నళ్లు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి మరిన్ని పెలికాన్ సిగ్నళ్లు ఏర్పాటు చేయనున్నారు. నగరంలో 404 సిగ్నల్స్‌ను 57 కారిడార్లులో ఏర్పాటు చేశారు. నాన్ కారిడార్‌లో గల 44 సిగ్నల్స్‌ను ఆధునీకరించి కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయనున్నారు. రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరిన్ని పెలికాన్ సిగ్నల్స్ అందుబాటులోకి రానున్నాయి.

**రోడ్డు ప్రమాదాల నివారణ..**

పాదచారుల కోసం నగర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జి లను పాదచారులు ఎక్కువ సంఖ్యలో ఉపయో గించడంలేదు. ఈ నేపథ్యంలోనే పెలికాన్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తున్నారు. రద్దీగా ఉండే ప్రాంతాలైన ట్యాంక్‌బండ్, మెహిదీపట్నం, జుబ్లీహిల్స్, సికింద్రాబాద్, పంజాగుట్ట, అబిడ్స్, ట్యాంక్‌బండ్, హిమాయత్‌నగర్, బేగంపేట్ ప్రాంతాల్లో ఈ సిగ్నల్స్ ఏర్పాటయ్యాయి.

**గ్రూపులుగా..**

పెలికాన్ సిగ్నల్ అనేది మానవీయంగా నిర్వహించబడే సిగ్నల్ వ్యవస్థ. వాహన సిగ్నల్‌ను రెండు వైపులా ఎరుపు రంగులోకి మార్చడం ద్వారా పాదచారులు సురక్షితంగా రోడ్డును దాటొచ్చు. విదేశాల్లో పెలికాన్ క్రాసింగ్‌లు సర్వసాధారణం అయినప్పటికీ, ఇక్కడ మన నగరంలో సేఫ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా అమల్లోకి తీసుకొచ్చారు. ఒక్కో సిగ్నల్ వద్ద కనీసం 10 మంది పాదచారులు చేరగానే 15 సెకండ్లపాటు సిగ్నల్‌ను ఆన్ చేస్తారు. ఒకసారి ఈ సిగ్నల్ వేసిన తరువాత మళ్లీ సిగ్నల్ వేయాలంటే కనీసం మూడు నిమషాల వరకు ఆగాలి. పాదచారులకు, రోడ్డుపై ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకున్నారు. సిగ్నల్ ఆపరేటింగ్ కోసం ట్రాఫిక్ సిబ్బందిని ఉపయోగించడం వల్ల సిబ్బంది కొరత ఏర్పడుతుందనే ఉద్దేశంతో వాలంటీర్లను పెట్టారు. వాలంటీర్లను నియమించడంతోపాటు వారికి ఎలా ఉపయోగించాలనే దానిపై శిక్షణ ఇచ్చారు. ఈ వాలంటీర్లు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12, సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు సిగ్నల్స్ వద్ద విధుల్లో ఉంటారు.

**సిగ్నల్ వ్యవస్థను మరింత మెరుగు పర్చాలి**

పాదచారుల భద్రత కోసం నగరంలో మరిన్ని పెలికాన్ సిగ్నల్స్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. సిగ్నల్ వ్యవస్థను మరింత మెరుగు పరిచేందుకు మంగళవారం ఈ.ఎన్.సి, పోలీస్, ఎలక్ట్రిసిటీ అధికారులతో కలిసి సమీక్షించారు. మరిన్ని పెలికాన్ సిగ్నల్స్ అందుబాటులోకి వస్తే ద్వారా 20 నుంచి 30 శాతం ప్రయాణ సమయం ఆదా అవుతుందని పోలీస్ అడిషనల్ కమిషనర్ ట్రాఫిక్ సుధీర్‌బాబు అభిప్రాయపడ్డారు.




## మానవ అక్రమ రవాణా నిర్మూలిద్దాం

- మూలాల్లోకి వెళ్దాం :రాష్ట్ర గవర్నర్ తమిళిసై

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మానవ అక్రమ రవాణా నిరోధానికి ఆ నేరానికి మూలాల్లోకి వెళ్లి ప్రయత్నించాలని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ సూచించారు. జాతీయ మహిళా కమిషన్, సీఐఎస్ఎఫ్ సంయుక్తాధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో మానవ అక్రమ రవాణా నిరోధంపై నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడి నుంచి అక్రమ రవాణా జరుగుతున్నది? రవాణా మార్గాలేంటి? ఎక్కడికి చేరుస్తున్నారు? అనే విషయాలపై దృష్టి సారించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అణగారిన వర్గాల చిన్నారులు, మహిళలు, కార్మికులు, వలసజీవులు భద్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని కోరారు. ఈ సదస్సులో జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖా శర్మ, సభ్య కార్యదర్శి మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## 26న డాక్ అదాలత్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పోస్టల్ సేవలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26వ తేదీ వర్చువల్ పద్ధతిలో రాష్ట్ర స్థాయి డాక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు పోస్టల్ సర్వీసెస్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ రంగారావు తెలిపారు. ఈ మేరకు మంగళవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగుల సర్వీసు అంశాలు, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు ఈ అదాలత్‌లో స్వీకరించబడవని స్పష్టం చేశారు. పోస్టల్ సేవలకు సంబంధించిన ఫిర్యాదుల్ని రాతపూర్వకంగా చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్, తెలంగాణ సర్కిల్, హైదరాబాద్-500001 చిరునామాకు పంపాలని తెలిపారు. ఫిర్యాదుదారులు తప్పనిసరిగా ఫోన్ నెంబర్ లేదా ఈ-మెయిల్ ఐడీని రాయాలనీ, డాక్ అదాలత్ వర్చువల్ లింక్‌ను దానికి పంపుతామని వివరించారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని, మరింత మెరుగైన పోస్టల్ సేవలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**నేడు పోస్టల్ సేవలపై అవగాహన సదస్సు**

తపాలాశాఖ పొదుపు పథకాలు, బీమా, ఇండియా పోస్ట్ పేమెంట్స్‌బ్యాంక్ అందించే సేవలపై బుధవారం సనత్‌నగర్‌లోని హిందూ మహిళా కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు హైదరాబాద్ సిటీ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఏ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ జనరల్ హెడ్ క్వార్టర్స్ పోస్టమాస్టర్ టీఎమ్ శ్రీలత, హిందూ మహిళా కళాశాల కార్యదర్శి డాక్టర్ హెచ్ఎమ్ త్రిపాఠి పాల్గొంటారని వివరించారు. ఆసక్తి ఉన్న ప్రజలు ఈ సదస్సులో పాల్గొని, పోస్టల్ సేవల్ని తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర నిర్ణయంతో కాశ్మీర్ యాపిల్ రైతులపై పిడుగు

- పంట చేతికొచ్చే సమయంలోనే అమెరికా యాపిల్స్‌పై సుంకం తగ్గింపు
- ఇప్పటికే అనేక కష్టాలతో కాశ్మీర్ రైతుల ఇక్కట్లు
- పెట్టుబడులు కూడా దక్కించుకోని దైన్య స్థితి
- మోడీ ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు



కేంద్ర నిర్ణయం ప్రతికూల ప్రభావం చూపనుంది.

**శ్రీనగర్ :** జమ్ముకాశ్మీర్‌లో యాపిల్ పంట దిగుమతి కాలం సమీపిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అక్కడి రైతులపై పిడుగులా పడింది. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే యాపిల్స్‌పై టారీఫ్‌ను 20 శాతాన్ని కేంద్రం తగ్గించడం జమ్ముకాశ్మీర్ రైతులకు ఆశనిపాతంగా మారనుంది. ఇప్పటికే పంట సాగు వ్యయం పెరగడం, ప్రభుత్వం నుంచి ఎలాంటి సబ్సీడీలు లేకపోవడం, సరైన మద్దతు ధర లేకపోవడం, దళారుల దోపిడి, అననకూల వాతావరణ పరిస్థితులు, తెగుళ్ల వంటి కష్టాలు పడుతున్న జమ్ముకాశ్మీర్ యాపిల్ రైతులు కేంద్రంలో బిజెపి ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఉక్కిరిబిక్కిరి కానున్నారు. ప్రీమియమ్ వాషింగ్టన్ యాపిల్స్‌పై 2019 నుంచి అమల్లో ఉన్న 70 శాతం సుంకాన్ని 20 శాతం తగ్గిస్తున్నట్లు ఈ ఏడాది జూన్‌లో అమెరికా పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. తాజాగా న్యూఢిల్లీలో జరిగిన జి-20 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా మోడీ-బైడెన్ ద్వైపాక్షిక సమావేశానికి ముందు దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఈ నిర్ణయం ఈ నెల 5 నుంచి అమల్లోకి వచ్చింది. యాపిల్స్, వాల్‌నట్స్, లెంటిల్స్, చిక్‌పీస్ వంటి అనేక అమెరికా ఉత్పత్తులపై ఈ నోటిఫికేషన్ పన్ను మినహాయింపులను ప్రకటించింది. జమ్ముకాశ్మీర్‌కు చెందిన యాపిల్ పెంపకం దార్లు, వ్యాపారస్తుల సమాచారం ప్రకారం రాష్ట్రంలో యాపిల్ పంట చేతికొచ్చే సమయంలోనే వాషింగ్టన్ యాపిల్స్ కూడా మార్కెట్లోకి వస్తాయి. ఇది స్థానిక పరిశ్రమను తీవ్రంగా దెబ్బతీస్తుంది. జమ్ముకాశ్మీర్ యాపిల్ పరిశ్రమపై ఆధారపడి సుమారు 30 లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. వీరిపై కష్టాలను మోపుతుంది. విదేశాల నుంచి ప్రశంసలు అందుకోవడం కోసమే కాశ్మీరీలు వేదనకు గురవుతున్నారు' అని అబ్దుల్లా విమర్శించారు.

**విదేశీ ప్రశంసల కోసం కాశ్మీరీలను ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్రం**

విదేశాల ప్రశంసల కోసమే జమ్ముకాశ్మీర్ ప్రజలను కేంద్రం ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శలు వెళువెత్తుతున్నాయి. 'అధిక ద్రవ్యోల్బణం కారణంగా ఇప్పటికే యాపిల్ ఉత్పత్తి వ్యయం భారీగా పెరిగింది. కొన్ని ఏళ్ల నుంచి దిగుబడి కూడా పడిపోయింది. అమెరికా నుంచి దిగుమతి యాపిల్స్‌పై పన్ను మాఫీ జమ్ముకాశ్మీర్ రైతులనే కాకుండా హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రైతులను కూడా దెబ్బతీస్తుంది. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునరాలోచించాలి' అని కాశ్మీర్‌లోని యాపిల్ రైతులు, వ్యాపారుల సంఘం ఆల్ వ్యాలీ ఫ్రూట్ గ్రోవర్స్ అండ్ డీలర్స్ అసోసియేషన్ (ఎవిఎఫ్‌జిడిఎ) అధ్యక్షులు బషీర్ అహ్మద్ బషీర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా విలేకరులతో మాట్లాడుతూ ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ప్రస్తుత జమ్ముకాశ్మీర్ పరిపాలనయంత్రాంగానికి, జమ్ముకాశ్మీర్ ప్రజలకు మధ్య సత్సంబంధాలు లేవనే విషయాన్ని ఈ నిర్ణయం ప్రతిబింబిస్తుందని అన్నారు. 'మాకు దిగుమతి చేసుకునే యాపిల్స్, వాల్‌నట్‌లు లేదా బాదం పప్పులు అక్కర్లేదు' అని అబ్దుల్లా తెలిపారు. 'అమెరికా, ఇతర దేశాలను సంతోషపెట్టడానికే కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ ప్రజలపై

**భారత దేశపు యాపిల్ బుట్టగా జమ్ముకాశ్మీర్**

భారత దేశపు యాపిల్ బుట్టగా జమ్ముకాశ్మీర్‌గా పేరుగాంచింది. గత ఏడాది సీజన్‌లో సుమారు 21 లక్షల మెట్రిక్ టన్నుల యాపిల్ పళ్లను జమ్ముకాశ్మీర్ ఉత్పత్తి చేసింది. ఇది మొత్తం భారత దేశంలో ఉత్పత్తి చేయబడిన యాపిల్స్‌లో 70 శాతానికి కంటే ఎక్కువ. ఈ ఉత్పత్తితో జమ్ముకాశ్మీర్ సుమారు 14 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.

2019లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో ఉక్కు, అల్యూమినియం వంటి వస్తువులపై దిగుమతి సుంకాలను అమెరికా సుమారు 25 శాతం పెంచింది. దీనికి ప్రతిగా భారత్ అమెరికా నుంచి దిగుమతి అయ్యే యాపిల్స్ వంటి వాటిపై సుంకాలను పెంచింది. దీంతో అమెరికా నుంచి యాపిల్స్ దిగుమతులు భారీగా తగ్గాయి. 2018-19లో అమెరికా నుంచి సుమారు 145.2 మిలియన్ డాలర్ల విలువైన యాపిల్స్ దిగుమతి కాగా, 2022-23కు ఇది కేవలం 5.27 మిలియన్ డాలర్లకు తగ్గింది. ప్రసుత్తం భారత్‌కు అతిపెద్ద యాపిల్ ఎగుమతిదారుగా టర్కీ అవతరించింది. దేశానికి దిగుమతయ్యే యాపిల్స్‌లో 84 శాతం టర్కీ నుంచే వస్తున్నాయి. తరువాత స్థానాల్లో ఇటలీ, చిలీ, ఇరాన్ దేశాలు ఉన్నాయి.ప్రస్తుత సీజన్‌లో జమ్ముకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లో అకాల భారీ వర్షాలు, వరదల కారణంగా సుమారు 50 శాతం యాపిల్స్ సాగు తగ్గింది. అకాల వర్షాల కారణంగా యాపిల్ చెట్లకు బూజు, తెగుళ్ల వంటి వ్యాధులు వ్యాపించాయి. దీంతో పంట దిగుబడి తగ్గింది. దిగుబడి తగ్గి ఇప్పటికే నష్టపోయిన రైతుకు అమెరికా నుంచి యాపిల్స్ రాక మరింత నష్టాన్ని కలుగచేయనుంది. స్థానిక యాపిల్స్‌కు కిలోకు కనీసం రూ.100 తగ్గుందని రైతులు, వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాపిల్ సాగులో అధునాతన సాంకేతిక వినియోగం, అక్కడి ప్రభుత్వాలు అందించే రాయితీలతో అమెరికా రైతులు అభివృద్ధి చెందుతున్నారని జమ్ముకాశ్మీర్ రైతులు తెలిపారు. అమెరికా యాపిల్‌తో దేశీయ రకాల యాపిల్స్ పోటీ పడలేవని చెప్పారు. ధరలు తగ్గడంతో తమకు పెట్టుబడి సొమ్ము కూడా తిరిగి రాలేదని తెలిపారు. జపాన్ నుంచి వచ్చే బియ్యం దిగుమతులపై 100 శాతం సెస్ విధిస్తున్న కేంద్రం, అమెరికా యాపిల్స్‌పై దిగుమతి సుంకాన్ని తగ్గించడాన్ని రైతులు తప్పుపడుతున్నారు.

**పిఎంఒ జోక్యం చేసుకోవాలి : ముఫ్తీ**

అమెరికా యాపిల్స్ దిగుమతి సుంకం తగ్గింపు విషయంలో ప్రధానమంత్రి కార్యాలయం (పిఎంఒ) జోక్యం చేసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ డిమాండ్ చేశారు. 'యాపిల్స్, వాల్‌నట్‌లు, బాదంపప్పులపై అదనపు సుంకాలను తొలగించాలని భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం జమ్ముకాశ్మీర్‌లోని స్థానిక సాగుదారులపై విధ్వంసకర ప్రభావాన్ని చూపుతుంది. వీరు ఇప్పటికే 2019 నుండి భారీ నష్టాలను చవిచూస్తున్నారు. ఈ నిర్ణయాన్ని పిఎంఒ పున్ణపరిశీలించాలని నేను కోరుకుంటున్నాను' అని ముఫ్తీ ట్వీట్ చేశారు.3

**తగ్గింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి : తరిగామి**

అమెరికా యాపిల్స్‌పై దిగుమతి సుంకాలను తగ్గించడం దిగ్భ్రాంతికి గురి చేసిందని, కేంద్రం ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని సిపిఎం నాయకులు మహ్మద్ యూసుఫ్ తరిగామి డిమాండ్ చేశారు. ఇప్పటికే జమ్ముకాశ్మీర్ రైతులు కొన్ని ఏళ్ల నుంచి భారీ నష్టాలతో సతమతమవుతున్నారని, ఈ నిర్ణయంతో వారి కష్టాలు మరింతగా పెరుగుతాయని అన్నారు. భారీగా పెరిగిన ద్రవ్యోల్బణంతో అప్పుల ఊబిలో కూరుకుపోయి, పెట్టుబడి ఖర్చులు కూడా రాబట్టుకోలేని స్థితిలో రైతులు ఉన్నారని తరిగామి ఆవేదన వ్యక్తం చేశారు.

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

- పరేడ్ గ్రౌండ్‌లో ఉత్సవాలను అడ్డుకునే కుట్ర
- 17న అమిత్ షా రాక, మూడు రాష్ట్రాల సీఎంలకు ఆహ్వానం : జి.కిషన్‌రెడ్డి




నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాలను నిర్వహించాలని నిర్ణయిస్తే దాన్ని అడ్డుకునేలా కాంగ్రెస్ కుట్ర పన్నుతున్నదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పరేడ్ గ్రౌండ్ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా హాజరవుతారనీ, తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర సీఎంలకు కూడా ఆహ్వానం పంపామని తెలిపారు. ఓవైసీ అనుమతి ఉంటేనే సీఎం కేసీఆర్ సెప్టెంబర్ 17 కార్యక్రమానికి హాజరవుతారని విమర్శించారు. హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయానికీ, విమోచన దినోత్సవానికి అవినాభావ సంబంధం ఉందన్నారు. మన పూర్వీకుల త్యాగాలను స్మరించుకునేలా జాతీయ జెండాను ఎగురవేసి విమోచన ఉత్సవాలు నిర్వహించాలని రాష్ట్రంలోని సర్పంచులందరికీ లేఖలు రాస్తున్నానని చెప్పారు. విమోచన దినోత్సవం ముస్లింలకు వ్యతిరేకమంటూ కొందరు అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. నిజాం పాలనలో ముస్లింలపై కూడా అనేక అరాచకాలు జరిగాయనీ, షోయబుల్లా ఖాన్, తుర్రేబాజ్ ఖాన్, అల్లావుద్దీన్, లాంటి వారిని కిరాతకంగా చంపారని గుర్తు చేశారు. హైదరాబాద్ స్వతంత్ర్య పోరాటాన్ని, చరిత్రను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తొక్కిపెట్టిందని విమర్శించారు.

# మనోళ్ల నేరచరిత్ర

ADR
Association for Democratic Reforms

## క్రిమినల్ కేసులు, అత్యధిక ఆస్తులు కలిగిన జాబితాలో తెలుగు రాష్ట్రాల ఎంపీలు : ఏడీఆర్ రిపోర్ట్



**న్యూఢిల్లీ.** పార్లమెంట్ ఉభయ సభల్లోని 40 శాతం మంది సిట్టింగ్ ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నట్టు ఏడీఆర్ సంస్థ వెల్లడించింది. ఇందులో 25 శాతం మందిపై (194 మంది ఎంపీలు) హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపై అఘాయిత్యా లకు పాల్పడిన కేసులు ఉన్నాయని పేర్కొంది. నేషనల్ ఎలక్షన్ వాచ్ సంస్థతో కలిపిసిట్టింగ్ ఎంపీల అఫిడవిట్‌లను పరిశీలించి, వివరాలను వెల్ల డించింది. ఉభయ సభల్లో 776 మంది ఎంపీలు ఉండగా, 763 మంది ఎంపీల ఎన్నికల అఫిడవి ట్లను విశ్లేషించింది. మిగతా స్థానాలు ఖాళీగా ఉండ టం లేదా అందుబాటులో లేకపోవడం జరిగింది. 763 మంది ఎంపీల్లో 306 శాతం మందిపై క్రిమి నల్ కేసులు ఉన్నాయని తెలిపింది. అలాగే ఇరు సభల్లోని ఎంపీల సగటు ఆదాయం రూ.38.33 కోట్లుగా ఉంది. ఇందులో 53 మంది అంటే 7 శాతం మంది బిలియనీర్లు.

ఉభయ సభల్లో క్రిమినల్ కేసులు నమోదైన వారిలో రాష్ట్రాలవారీగా చూస్తే కేరళ నుంచి 29 మంది ఎంపీలకు గాను 23 మందిపై (79 శాతం), బీహార్ నుంచి 56 మందికి గాను 41 (73 శాతం), మహారాష్ట్ర నుంచి 65 మందికి 37 (57 శాతం), తెలంగాణ నుంచి 24 మందికి గాను 13 (54 శాతం), ఢిల్లీ నుంచి 10 మందికి గాను 5గురిపై (50 శాతం) క్రిమినల్ కేసులు ఉన్నాయి.

తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న వారి లో బీహార్ నుంచి 28 మంది, తెలంగాణ నుంచి 9 మంది, కేరళ నుంచి 10 మంది, మహారాష్ట్ర నుంచి 22 మంది, ఉత్తర ప్రదేశ్ నుంచి 37 మంది ఉన్నా రు. బీజేపీ నుంచి 139 మంది, కాంగ్రెస్ నుంచి 43 మంది, టీఎంసీ నుంచి 14 మంది, ఆర్జేడీ నుంచి 5గురు, సీపీఐ(ఎం) నుంచి ఆరుగురు, వైసీపీ నుంచి 13 మంది క్రిమినల్ కేసులు కలిగి ఉన్నారు.పార్టీల వారీగా చూస్తే బీజేపీ నుంచి 98 మంది (25 శాతం), కాంగ్రెస్ నుంచి 26 మంది (32 శాతం), టీఎంసీ నుంచి 7గురు (19 శాతం), ఆర్జేడీ నుంచి ముగ్గురు (50 శాతం), సీపీఐ(ఎం) నుంచి ఇద్దరు (25 శాతం), ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి ఒకరు (9 శాతం), వైసీపీ నుంచి 11 మంది (35 శాతం), ఎన్సీపీ నుంచి 2 (25 శాతం) తీవ్రమైన క్రిమినల్ కేసులు కలిగి ఉన్నారు.

ఇక ఎంపీల ఆస్తుల విషయానికి వస్తే తెలం గాణ 24 మందితో మొదటి స్థానంలో ఉంది. సగ టు ఆస్తి రూ.262.26 కోట్లుగా ఉంది. ఆ తర్వాత మధ్యప్రదేశ్ నుంచి 36 మంది (సగటున రూ. 150.76 కోట్లు), పంజాబ్ 20 మంది (సగటున 88.94 కోట్లు) ఉన్నారు. అందరి కంటే తక్కువగా లక్షద్వీప్ ఎంపీ రూ.9.38 లక్షలతో చివరి స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత త్రిపుర ముగ్గురు ఎంపీల సగటు ఆస్తి రూ.1.09 కోట్లు, మణిపూర్ నుంచి ముగ్గురి సగటు ఆస్తి రూ.1.12 కోట్లుగా ఉంది.బీజేపీ ఎంపీల సగటు ఆస్తి రూ.18.31 కోట్లు, కాంగ్రెస్ ఎంపీల సగటు ఆస్తి రూ.39.12 కోట్లు, టీఎంసీ ఎంపీల సగటు ఆస్తి రూ.8.72 కోట్లు, వైసీపీ ఎంపీల సగటు ఆస్తి రూ.153.76 కోట్లు, టీఆర్ఎస్ ఎంపీల సగటు ఆస్తి రూ.383.51 కోట్లు, ఎన్సీపీ ఎంపీల సగటు ఆస్తి రూ.30.11 కోట్లు, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీల సగటు ఆస్తి రూ.119.84 కోట్లుగా ఉంది. 53 మంది బిలియనీర్ ఎంపీలలో తెలంగాణ నుంచి 7గురు, ఆంధ్రప్రదేశ్ నుంచి 9 మంది, ఢిల్లీ నుంచి ఇద్దరు, పంజాబ్ నుంచి నలు గురు, ఉత్తరా ఖండ్ నుంచి ఒకరు, మహారాష్ట్ర నుం చి ఆరుగురు, కర్ణాటక నుంచి ముగ్గురు ఉన్నారు. వీరంతా రూ.100 కోట్లకుపైగా ఆస్తి కలిగి ఉన్నారు. రూ.100 కోట్ల ఆస్తిని కలిగి ఉన్న ఎంపీలలో బీజేపీ నుంచి 14 మంది, కాంగ్రెస్ నుంచి ఆరుగురు, బీఆర్ఎస్ నుంచి 7గురు, వైసీపీ నుంచి 7గురు ఉన్నారు.

## జనగణనలో కులగణనతో సామాజిక న్యాయం

- అందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి : ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్



నవతెలంగాణ-ఓయూ

భారతీయ సమాజంలో కొన్ని దశాబ్దాలుగా జనగణన లెక్కింపులో కులాలను లెక్కించడంపై విస్తృతం చర్చ జరుగుతోంది.. దానికిగల కారణం కులాలను లెక్కిస్తే సామాజిక న్యాయం అనే భావనను సమర్థవంతంగా అమలు చేయొచ్చునని మెజారిటీ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్ అన్నారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో వామపక్ష, దళిత, బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో "ఏటాక్ ఆన్ వై డు వీనీడ్ ఏ కాస్ట్‌సెన్సెస్" అంశంపై మంగళవారం పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ యోగేంద్రయాదవ్ మాట్లాడుతూ.. భారతదేశంలో సామాజికంగా, రాజకీయంగా ఆర్థికంగా, సాంస్కృతికపరంగా వెనుకబడిన కులాల అభివృద్ధి కోసమే జనగణనలో కులగణన డిమాండ్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేయాలని కోరారు. దశాబ్దాలుగా వెనుకబడుతున్న కులాల అభ్యున్నతికి కులగణన ఒక సాధనగా ఉంటుందన్నారు. కులాల గణన కేవలం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకే పరిమితం కాకుండా అగ్రకులాలను కూడా లెక్కించాలని, అప్పుడే రాజ్యాంగం అందించిన ఫలాలు ఎవరు అనుభవిస్తున్నారో తెలుస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి జనగణలో కులాల గణన జరిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ.చంద్రునాయక్, ప్రొ.చలమల్ల వెంకటేశ్వర్లు, ప్రొ.ప్రభంజన్ యాదవ్, ప్రొ.పరందాములు, ప్రొ.కిరణ్ గౌడ్, ఓయు విద్యార్థి సంఘాల నేతలు పాల్గొని మాట్లాడారు.